




www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM సిటీ


కూకట్‌పల్లి హౌసింగ్‌బోర్డులో
**గజం**
**రూ.2.70 లక్షలు**
వేలంలో రికార్డు ధర పలికిన ప్లాట్లు

10


సంపుటి 29, సంచిక: 75 | గురువారం | 03-09-2026 | హైదరాబాద్ Published from: **Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar** పేజీలు: 12 | వెల రూ. 5.00


## విమానాశ్రయాల పనులు
# వేగిరపరచండి





**విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి**

- వరంగల్‌లోని మామూనూరు ఎయిర్‌పోర్టుకు అవసరమైన భూసేకరణ పూర్తిచేశామని వెల్లడి
- రెండువారాల్లో టెండర్లు పిలిచి డిసెంబర్‌లో శంకుస్థాపన చేస్తామన్న కేంద్ర మంత్రి
- గ్లోబల్ సమ్మిట్ రక్షణ ఎక్స్‌పోలో భాగస్వాములు కావాలని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు ఆహ్వానం

ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణలో ఆదిలాబాద్, మామూనూరు (వరంగల్) విమానాశ్రయాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడుకు విజ్ఞప్తి చేశారు. మామూనురు విమానాశ్రయానికి అవసరమైన భూసేకరణను పూర్తి చేసి ఇచ్చామని తెలిపారు. ఢిల్లీలోని పౌర విమానయాన శాఖ కార్యాలయం రాజీవ్‌గాంధీ భవన్‌లో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఆదిలాబాద్ విమానాశ్రయంలో కార్గో, ప్యాసింజర్ టెర్మినల్, ఎంఆర్‌ఓ (మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్‌హాలింగ్) వసతులు ఏర్పాటు చేయాలని కోరారు. ఆదిలాబాద్‌లో రన్‌వే ఫైనలైజ్ చేయడానికి సంబంధించి రక్షణ, పౌర విమానయాన శాఖల సంయుక్త సమావేశం ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. మామునూరు (వరంగల్) విమానాశ్రయం టెండర్లను రెండు వారాల్లో పిలిచి డిసెంబర్ నాటికి ఖరారు చేసి తరువాయి 8లో

## బిజెపిని గెలిపించడమే
# 'సర్' లక్ష్యం

భారీ సంఖ్యలో ఓటర్ల పేర్ల తొలగింపు ప్రక్రియను నిలిపివేయాలని సుప్రీంకోర్టుకు కపిల్ సిబల్ విజ్ఞప్తి



**న్యూఢిల్లీ :** ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (సర్)పై రాజ్యసభ ఎంపి కపిల్ సిబల్ విరుచుకుపడ్డారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఈ ప్రక్రియ బిజెపికి ఎన్నికల్లో విజయం చేకూర్చేందుకేనని ఆరోపించారు. సర్ పేరుతో భారీ సంఖ్యలో ఓటర్ల పేర్ల తొలగింపు ప్రక్రియను నిలిపివేయాలని ఆయన సుప్రీంకోర్టును కోరారు. బుధవారం కపిల్ సిబల్ ఎక్స్‌లో పోస్టు చేస్తూ వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ ప్రక్రియ బిజెపికి ఎన్నికల్లో తరువాయి 12లో

## నా కుమార్తె వ్యాఖ్యలకు
# నన్ను బాధ్యులను చేయొద్దు

- అన్ని వివరాలూ అధిష్ఠానానికి వివరించా
- నా రాజీనామా కోరలేదు
- ఢిల్లీలో 'మీడియా'తో కొండా సురేఖ



**న్యూఢిల్లీ :** తన కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిని చేయొద్దని కాంగ్రెస్ పెద్దలను కోరినట్లు మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఢిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసి తన వివరణ ఇచ్చానన్నారు. బుధవారం ఆమె ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఇప్పటి వరకు తనను రాజీనామా చేయమని అధిష్ఠానం కోరలేదని, జరిగిన పరిణామాలన్నింటినీ రాతపూర్వకంగా హైకమాండ్‌కు నివేదించినట్లు తెలిపారు. పార్టీ పెద్దలు ఆలోచిస్తామని చెప్పారన్నారు. తన బిడ్డ స్వతంత్రంగా ఉందని వివరించారు. పెళ్లి చేసుకుని ఆ ఇంటి కోడలిగా మాట్లాడిందని అనుకుంటున్నానన్నారు. ఆమె జీవితం ఆమె ఇష్టమని సురేఖ పేర్కొన్నారు. తనతో పాటు తన భర్త రాజకీయ జీవితం మా ఇష్టం అని తెలిపారు. తాను మంత్రిగా మంచి పనితీరు కనబరుస్తున్నానని కొండా సురేఖ చెప్పారు. అవినీతి ఆరోపణలు లేకుండా పనిచేస్తున్నానని వివరించారు. ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో ఉన్నానని తెలిపారు. పదవిలో కొనసాగించాలని అధిష్ఠానాన్ని కోరానని ఆమె వివరించారు. తన కుమార్తె వ్యాఖ్యలపై తాను స్పందించనని కొండా సురేఖ తెలిపారు. సుస్మిత వ్యాఖ్యలతో తమకు సంబంధం లేదన్నారు. రోజూ ఎంతో మంది తరువాయి 12లో

## వైఎస్ ప్రారంభించిన ప్రాజెక్టులు పూర్తి చేస్తా

- ఆగిపోయిన ప్రాణహిత-చేవెళ్ల, ఎస్‌ఎల్‌బిసి, కల్వకుర్తి పూర్తి చేసి తెలంగాణ సమాజానికి అంకితం ఇస్తాం
- వైఎస్ రాజశేఖర్ రెడ్డి అవార్డ్స్ 2026 కార్యక్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి
- రానున్న రోజుల్లో రాహుల్‌ను ప్రధానిని చేయాలని పిలుపు

08



## అక్రమ దత్తత అవునో కాదో తేల్చండి

హైకోర్టు ఆదేశం

ప్రజాపక్షం/హైదరాబాద్

అక్రమ దత్తత కేసుల్లో అసలైన తల్లిదండ్రులను గుర్తించడంలో పోలీసులు ఎందుకు వెనుకబడుతున్నారని హైకోర్టు ప్రశ్నించింది. పిల్లలను స్వాధీనం చేసుకున్న తర్వాత దత్తత తీసుకున్నామని చెబుతున్న వారిని సమగ్రంగా విచారించాలని, అవసరమైతే డీఎన్‌ఏ పరీక్షలు నిర్వహించి తల్లిదండ్రులను గుర్తించాలని ఆదేశించింది. తల్లిదండ్రులను గుర్తించిన తర్వాతే దత్తత చట్టబద్ధమైనదా, పిల్లల కొనుగోలు, విక్రయాలు జరిగాయా అన్నది తేలుతుందని పేర్కొంది. దీనిపై వారంలోగా పూర్తి నివేదిక ఇవ్వాలని హోంశాఖను ఆదేశిస్తూ, చట్టబద్ధమైన దత్తత ప్రక్రియను తప్పని సరిగా పాటించాలని స్పష్టం చేసింది. నల్గొండ జిల్లా సూరారం మండలానికి చెందిన ఎం. వెంకన్న దంపతులు 2023లో దత్తత తీసుకున్న చిన్నారిని తరువాయి 12లో

## బావిలోకి దూసుకెళ్లిన బస్సు

- తప్పిన పెను ప్రమాదం
- హుస్నాబాద్ నుంచి కరీంనగర్ వెళ్తుండగా గుంతలమయమైన రోడ్డుపై స్టీరింగ్ రాడ్ ఊడిపోవడంతో ఘటన

ప్రజాపక్షం/చిగురుమామిడి

కరీంనగర్ జిల్లాలో ఆర్టీసీ బస్సుకు పెనుప్రమాదం తప్పింది. హుస్నాబాద్ నుంచి కరీంనగర్‌కు వెళ్తుండగా సుందరగిరి గ్రామ శివారులో ప్రమాదానికి గురైంది. ఆ సమయంలో బస్సులో 54 మంది ప్రయాణికులు ఉన్నారు. నాలుగు వరుసల రహదారి నిర్మాణం పనులు జరుగుతుండటంతో, తీవ్ర గుంతలమయమైన రోడ్డుపై బస్సు ఒక్కసారిగా ఎగిరిపడింది. ఈనేపథ్యంలో స్టీరింగ్ రాడ్ ఊడిపోయింది. దీంతో డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోగా, బస్సు రహదారి పక్కనే ఉన్న స్థానిక రైతు కావటి బక్కయ్యకు చెందిన వ్యవసాయ బావిలోకి దూసుకెళ్లింది. ఆ సమయంలో తక్కువ వేగంతో ప్రయాణిస్తుండడం, వ్యవసాయి భావికి చుట్టూ సిమెంట్ కట్టడం ఉండడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో పెనుప్రమాదం సంభవించకుండ స్వల్ప గాయాలతో బయటపడడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ఘటనను గమనించిన గ్రామస్థులు ప్రయాణికులను బస్సులో నుంచి బయటకు తీసుకువచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు, ఆర్టీసీ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.





## ఒకే జలభద్రతా ప్రణాళికలోకి
# జల సంరక్షణ పనులు

- కేంద్ర ప్రభుత్వానికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విజ్ఞప్తి
- ప్రతి జలసంరక్షణ ఆస్తికి ప్రత్యేక గుర్తింపు సంఖ్య
- నిర్వహణ బాధ్యత నిర్దిష్ట సంస్థకు అప్పగించాలని సూచన
- 'జల్‌సంచయ్ – జన్ భాగీదారీ' సదస్సులో పాల్గొన్న ఉత్తమ్

ప్రజాపక్షం/హైదరాబాద్

దేశవ్యాప్తంగా చేపట్టే జల సంరక్షణ పనులన్నింటినీ ఒకే జలభద్రతా ప్రణాళిక పరిధిలోకి తీసుకురావాలని తెలంగాణ నీటిపారుదల, శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. ప్రతి జల సంరక్షణ ఆస్తికి ప్రత్యేక గుర్తింపు సంఖ్య కేటాయించి, దాని నిర్వహణ బాధ్యతను ఒక నిర్దిష్ట సంస్థకు అప్పగించాలని సూచించారు. న్యూఢిల్లీలోని సుష్మా స్వరాజ్ భవన్‌లో కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తొలి శాఖాపరమైన 'జల్ సంచయ్–జన్ భాగీదారీ' సదస్సులో ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. జలభద్రతను కేవలం ప్రభుత్వ శాఖల బాధ్యతగా కాకుండా తాగునీరు, వ్యవసాయం, గ్రామీణ జీవనోపాధులు, పట్టణ భద్రత, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం ఉపాధి హామీ, ప్రధాన మంత్రి కృషి సించాయీయోజన, ఆర్థిక సంఘం నిధులు, కాంపా, వాటర్‌షెడ్ కార్యక్రమాలు, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, స్థానిక సంస్థలు, సిఎస్ఆర్ నిధుల ద్వారా జల సంరక్షణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. అయితే వీటి మధ్య సమన్వయం లేకపోతే పనుల పునరావృతం, అనువుకాని ప్రాంతాల ఎంపిక, నిర్వహణ లోపాలు తలెత్తే అవకాశం ఉందన్నారు. అందువల్ల అన్ని తరువాయి 8లో



## పదేళ్ల బిఆర్‌ఎస్ పాలనలో
# పూర్తి విధ్వంసం

- మా వెయ్యిరోజుల పాలనలో అప్పులకు వడ్డీలు, పెండింగ్ బిల్లులు చెల్లిస్తూ అభివృద్ధి, సంక్షేమంతో ముందుకు సాగుతున్నాం
- మేనిఫెస్టోలోని హామీలను ఒక్కొక్కటిగా చిత్తశుద్ధితో అమలు చేస్తున్నాం
- ప్రజాపాలనపై విమర్శలు చేస్తే బిఆర్‌ఎస్ అక్రమాలు మాసిపోవు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్

బిఆర్‌ఎస్ 3475 రోజుల పాలనలో విధ్వంసాన్ని సృష్టించిందని, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి, కనీసం నిరసన వ్యక్తం చేయకుండా ధర్నాచౌక్‌ను ఎత్తివేస్తే, తమ వెయ్యిరోజుల ప్రజా పాలనలో ఆ అప్పులకు వడ్డీలను, అసలును, పెండింగ్ బిల్లును చెల్లిస్తూ, అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ముందుకు సాగుతున్నామని, ధర్నాచౌక్‌ను పునరుద్ధరించామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఎన్నికల మ్యానిఫెస్టోలోని హామీలను ఒక్కొక్కటిగా చిత్తశుద్ధితో అమలు చేస్తామని స్పష్టం చేశారు. ప్రధానప్రతిపక్ష నేత (కెసిఆర్) ఆ పాత్రను పోషించడంలేదని, ఆయన ఆ పాత్రకు అర్హులు కాదని అభిప్రాయపడ్డారు. '22ఎ' అంశంపైన మాజీ మంత్రి హరీశ్ రావు అసెంబ్లీలో ఏం ఇరగదీస్తారో తాను చూస్తానన్నారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్‌లు వేముల వీరేశం, ఎంపి వేం నరేందర్ రెడ్డితో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బుధవారం తరువాయి 8లో

# సామాజిక సంక్షోభం.. సాంస్కృతిక విద్రోహం



- కాంగ్రెస్ అభయహస్తం మేనిఫెస్టో శతాబ్దపు అతిపెద్ద మోసం
- కాంగ్రెస్ వెయ్యిరోజుల పాలనపై బిఆర్‌ఎస్ విమర్శలు

ప్రజాపక్షం/హైదరాబాద్

కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనలో ఆర్థిక విధ్వంసం, సామాజిక సంక్షోభం, సాంస్కృతిక విద్రోహం జరిగిందని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామారావు ఆరోపించారు. కాంగ్రెస్ అభయహస్తం మ్యానిఫెస్టో శతాబ్దపు అతిపెద్ద మోసమన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో 'కాంగ్రెస్ పార్టీ అసమర్థ అరాచక వెయ్యి రోజుల పాలన ఛార్జ్ ట్' ను కెటిఆర్ బుధవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్‌ఎల్‌పి ఉప నాయకులు తన్నీరు హరీశ్ రావు, సబితాఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య,సత్యవతిరాథోడ్,మాజీ ఎంపి కె.ఆర్. సురేష్‌రెడ్డి, ఎమ్మెల్సీఎల్.రమణ, రావుల చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన అంటే ప్రజా ప్రజాపీడన అని అన్నారు. ఇది సర్వభ్రష్ట ప్రభుత్వమని, అన్ని రంగాల్లో అట్టర్ ఫ్లాప్ అయిందని ఆరోపించారు. 30 కమీషన్లు పర్సెంటేజీలు తీసుకుంటున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వం చేసిన కార్యక్రమాలకు సున్నాలు వేస్తూ, రిబ్బన్ కటింగ్ చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన ఒక అసమర్థత ప్రో మాక్స్, అవినీతి అల్ట్రా మాక్స్, అరాచకం ఐమాక్స్ అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాన్ని,ద్రోహాన్ని అవినీతిని, అరాచకంపైన తిరగబడాల్సిన అవసరం ఉందన్నారు. విద్యారంగాన్ని సంక్షోభంలోకి నెట్టిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ఒక్క బ్యారేజ్‌ను, ఒక్క ప్రాజెక్టును, ఒక్క చెరువును కూడా నిర్మించలేదని, తరువాయి 12లో





న్యూఢిల్లీ అజయ్‌భవన్‌లో బుధవారం ప్రారంభమైన రెండు రోజుల జాతీయ సమితి సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా, పక్క చిత్రంలో తెలంగాణ రాష్ట్ర నేతలు

## రామాలయ తొలి సిఐఒగా
# ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా



08

ప్రజాపక్షం
Telugu National Daily
హైదరాబాద్
గురువారం
03-09-2026
www.prajapaksham.in
ఎడిట్
PEOPLE'S VIEWS

ఓటర్ల జాబితాలు తాజా పరచటం పేరుతో భారత ఎన్నికల కమిషన్ నిర్వహిస్తున్న 'ప్రత్యేక ముమ్మర సవరణ' (ఎస్ఐఆర్ – సర్) మూడవ దశ ముసాయిదా జాబితాలు మరోసారి ఆశ్చర్యకర సంఖ్యలు వెల్లడించాయి. 16 రాష్ట్రాలు, 3కేంద్ర పాలిత ప్రాంతాల ముసాయిదా జాబితాలు అంతకు ముందు ఉన్న 29కోట్ల 93లక్షల ఓటర్లలో 6కోట్ల 15లక్షలు తొలగించాయి. అంటే 17.04 శాతం ఓట్లు తొలగింపుకు గురైనాయి. 24 సంవత్సరాల తదుపరి ముమ్మర సవరణ చేబట్టినందున ఈ కాలంలో మరణించినవారు, శాశ్వతంగా వలసవెళ్లిన వారు, ఇళ్లు మారిన వారు, డూప్లికేట్ ఓటర్లు కొంత ఎక్కువగానే ఉంటారనే వాదన అంగీకరించవచ్చు. అట్టను దొరకని వారు అనే కేటగిరి ఎన్నికల కమిషన్ యంత్రాంగం వైఫల్యాన్ని చాటుతోంది. పై కేటగిరీల్లో మరణించినవారిని మినహాయిస్తే మిగతా కేటగిరీల క్రింద ప్రస్తుత జాబితాల్లో తొలగించబడిన కోట్లమందిలో అత్యధికులు మరోచోటనైనా ఓటరుగా రిజిస్టర్ అయి వుండాలి కదా! ఎక్కడ? ఎన్యూమరేషన్ ఫార్మ్స్ పంపిణీ చేసామంటున్నారు. ఇది పాక్షిక సత్యం. ఇంటింటికీ వెళ్లి ఫార్మ్స్ పంపిణీ చేయలేదు, మళ్లీ ఓటర్లను కలిసి ఫార్మ్స్ నింపి వాటిని సేకరించాల్సిన బిఎల్ఓలు, ఇఆర్ఓలు, ఎఇఆర్ఓలు వారి విధులు సక్రమంగా నిర్వర్తించలేదన్నది యథార్థం.

చాలామంది కమ్యూనిటీ హాల్స్‌లో కూర్చుని తమ వద్దకు వచ్చిన వారికి ఫారాలు పంచారు. పంపిణీ కాని వాటిని ఏమి చేశారో వారికే తెలియాలి. ఈ కర్తవ్య నిర్వహణలో విఫలమైన యంత్రాంగం తప్పులు దిద్దుకోవలసిన (2022 నాటి జాబితాతో సరిపోల్చి), ముసాయిదాలో పేరులేకపోతే కొత్తగా చేరాల్సిన బాధ్యతను ఓటర్లపై పెట్టారు. అభ్యంతరాలు–ఫిర్యాదుల గడువులో ఆ పనిచేస్తే, అవి ఆధారాలతో సరిగ్గా ఉంటే తుది జాబితాలో చేర్చుతారట. లక్షలు, కోట్లతో తొలగింపులు ఉండగా, ఒక వేళ వారిలో అత్యధికులు కొత్త

# 'సర్' 'భళారే' విచిత్రం

పత్రాలు దాఖలు చేస్తే వాటిని పరిశీలించటం యంత్రాంగానికి సాధ్యమా? ఈ ప్రహసనానికి పశ్చిమబెంగాలే ఉదాహరణ. 90లక్షలకు పైగా ఓటర్ల పేర్లు తొలగిస్తే, టిఎంసి సుప్రీంకోర్టుకెళ్లి కొట్లాడితే వాటి పరిశీలనకు ట్రిబ్యునల్లు ఏర్పాటు చేశారు. ఎన్నికలలోపు వాటిలో నాల్గవవంతుకూడా పరిష్కారం కాలేదు. పరిష్కారం అయిన వాటిలో ఎక్కువశాతం చెల్లుబాటు ఓట్లే. ఈ జాబితాలు బిజెపి విజయానికి సహాయకారికాగా, ఎన్నికల అనంతరం పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం నత్తనడక నడుస్తోంది. ప్రస్తుత మూడవ దశ సర్ రాష్ట్రాల్లో త్వరలో ఎన్నికలు లేకపోయినా తొలగించబడిన ఓటర్లందరికీ న్యాయం జరుగుతుందని భావించలేము.

తాజా ముసాయిదా గణాంకాలు చూస్తే ఓటర్లను – ముఖ్యంగా పేదలు, ముస్లిం మహిళలు, వలస కార్మికులను తొలగించటమే ప్రధానంగా కనిపిస్తున్నది. ఢిల్లీలో 42.56 లక్షల ఓటర్లలో 32.78 శాతాన్ని – అంటే ప్రతి ముగ్గురిలో ఒక ఓటు తొలగించారు. మహారాష్ట్రలో మరీ ఆశ్చర్యకరంగా 2కోట్ల 6లక్షల ఓట్లు తొలగింపుకు గురైనాయి. సర్‌కు ముందు 9కోట్ల 78లక్షలుగా ఉన్న ఓటర్ల సంఖ్య సర్ ముసాయిదాలో 7.71 కోట్లకు పడిపోయింది. మహారాష్ట్రలో లోక్‌సభ – అసెంబ్లీ ఎన్నికల మధ్య ఆకస్మికంగా 39లక్షల ఓటర్లు పెరిగారు. అంటే బిజెపి వారు ఎంచుకున్న నియోజకవర్గాల్లో గుండుగుత్తగా చేర్చిన ఈ ఓట్లు వారి పరాజయాలను విజయాలుగా మార్చాయి. ఇప్పుడు 2.07 కోట్లు – అనగా ప్రతి ఐదుగురిలో ఒకరి పేరును ఓటర్ల జాబితానుంచి తొలగించారు. దీన్నే రాహుల్‌గాంధి ఓటు చోరీ అన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓటర్లు 9.29 కోట్లు, అదే సంవత్సరం అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు 9కోట్ల 70లక్షలు, 2026 సర్ ముసాయిదాలో ఓటర్లు 7.71 కోట్లు. ఏది సరైంది అని రాహుల్‌గాంధి ప్రశ్నించారు. ''బిజెపి, ఓటు చోరీ కమిషన్ ఎత్తుగడలు మారుస్తున్నాయి, కొనసాగిస్తాయి. కాని వారి లక్ష్యం ఒకటే – ఏది ఏమైనా బిజెపి గెలుపు, భారత ప్రజాస్వామ్యం నాశనం'' అని అన్నారాయన.

కర్నాటకలో 1కోటి 7లక్షలు ఓట్లు తొలగించారు. తెలంగాణలో 'సర్'కు ముందు 3.38 కోట్ల ఓటర్లు ఉండగా, సర్ ముసాయిదాలో 73,39,235 తగ్గిపోయారు. 90లక్షలకు పైగా నోటీసులు జారీ చేశామంటున్నారు. ఒక విశ్లేషణ ప్రకారం, హైదరాబాద్‌లో తొలగించిన 19,41,444 ఓట్లలో 47.8 శాతం మహిళలు. వారిలో అత్యధికులు హైదరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఉన్నారు. తొలగించబడిన మహిళా ఓటర్లలో బహదూర్‌పుర అసెంబ్లీ సెగ్మెంట్‌లో 62,885 మంది, చాంద్రాయణగుట్టలో 76,099 మంది, కార్వాన్‌లో 69,391మంది, యాకుత్‌పురలో 75,315 మంది, మలక్ పేటలో 71,644 మంది, నాంపల్లిలో 65,212 మంది ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో 44,89,512, చిన్న రాష్ట్రాలు జార్ఖండ్‌లో 43,61,987, పంజాబ్‌లో 20.66 లక్షలు, ఒడిసాలో 20.12 లక్షల పేర్లు ఓటర్ల జాబితాలనుంచి తొలగించారు. ఈ తొలగింపులు, చేర్పులు, ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపుతాయి. అభ్యంతరాల దాఖలును వ్యవధి పొడిగించాలని కర్నాటక, తెలంగాణ ముఖ్యమంత్రులు ఇప్పటికే ఎన్నికల కమిషన్‌కు లేఖలు రాశారు. వెంటనే ఎన్నికలు లేవు కాబట్టి ఎన్నికల కమిషన్ తగినంత సమయం తీసుకుని తప్పులను గరిష్టంగా నివారించేందుకు కృషి చేయాలి. అర్హులైన ఏ ఒక్కరూ ఓటు హక్కు కోల్పోకూడదన్న ప్రకటిత లక్ష్యానికి అది బద్ధురాలు కావాలి.



## నక్సల్స్ ముప్పు నుంచి బయటపడిన ఛత్తీస్‌గఢ్

**ఛత్తీస్‌గఢ్‌లోని కొన్ని ప్రాంతాలు దశాబ్దాలుగా వామపక్ష తీవ్రవాదం (ఎల్‌డబ్ల్యుఇ) విసిరిన తీవ్ర సవాల్‌ను ఎదుర్కొన్నాయి. అయితే, ఇప్పుడు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం ఆ ముప్పును అధిగమించి అభివృద్ధి, ప్రగతి, శ్రేయస్సులతో కూడిన ఒక నూతన శకానికి సాక్ష్యంగా నిలుస్తోంది. ఒకప్పుడు హింసతో దెబ్బతిన్న ప్రాంతాలు ఇప్పుడు రోడ్లు, పాఠశాలలు, అనుసంధానం, పెట్టుబడులు, అభివృద్ధి అవకాశాలతో ఎక్కువగా గుర్తింపు పొందుతున్నాయి. ఎయిమ్స్ రాయ్‌పూర్‌లో పురుషుల కంటే ఎక్కువమంది మహిళలు డిగ్రీలు పొందుతున్నారు. దశాబ్దాలుగా ఛత్తీస్‌గఢ్‌లోని కొన్ని ప్రాంతాలు ఇబ్బందులు, సరిపోనంతగాలేని కనెక్టివిటీ వామపక్ష తీవ్రవాదం నుంచి తీవ్ర సవాల్‌ను ఎదుర్కొన్నది, దాంతో అనేక గిరిజన ప్రాంతాలలో భయం, హింస అభివృద్ధికి ఆటంకాలుగా మారాయి.**

– ఉపరాష్ట్రపతి సిపి.రాధాకృష్ణన్

## తెలంగాణ సర్దార్.. జమలాపురం కేశవ రావు

నిజాం నిరంకుశ పాలనలో బానిసలుగా బతుకుతున్న వారి స్వేచ్ఛకోసం, తమ జీవితాన్ని త్యజించిన వారిలో 'సర్దార్ జమలాపురం కేశవరావు' ముందు వరుసలో నిలుస్తారు..

కళ్లెదుట జరుగుతున్న అన్యాయాలకు చూస్తూ, సహిస్తూ ఉండలేక ప్రజల్లో ధైర్య సాహసాలను నూరిపోయడమే ఏకైక లక్ష్యంగా జీవితాంతం మందుకు సాగారు. హైదరాబాద్ రాజ్యంలో కాంగ్రెస్ పార్టీకి జీవంపోసి, ప్రజా శ్రేయస్సు కోసం సర్వస్వం త్యాగం చేసిన నిబద్ధత కలిగిన నేత, త్యాగశీలి సర్దార్ జమలాపురం కేశవరావు. సత్యాగ్రహిగా, క్విట్ ఇండియా ఉద్యమ కార్యకర్తగా, ఆంధ్ర మహాసభ నిర్వాహకుడిగా, గ్రంథాలయోద్యమ నిర్మాతగా, ఆదివాసీ, దళిత జనోద్ధారకుడిగా, పత్రిక స్థాపకుడిగా ఇలా ఎన్నో కార్యకలాపాలు చేపట్టి హైదరాబాద్ రాజ్య ప్రజల్లో చైతన్యాన్ని, ధైర్యాన్ని నింపిన మహోన్నతుడు కేశవరావు. అందుకే ఆయన్ను అందరూ తెలంగాణ 'సర్దార్'గా పిలుచుకుంటారు. తెలంగాణ కేసరిగా, 'దక్కన్ సర్దార్'గా బిరుదులందుకున్న జమలాపురం కేశవరావు తనదైన శైలిలో ఉద్యమాలు నడిపి కాంగ్రెస్‌కు, తెలుగు వారి ముఖ్యంగా తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ఊపిరి పోశారు.

కేశవరావు నిజాం సంస్థానంలో తూర్పు భాగాన ఉన్న ఖమ్మం (నాటి వరంగల్ జిల్లా)లోని ఎర్రుపాలెంలో 1908, సెప్టెంబర్ 3న జమలాపురం వెంకట రామారావు, వెంకట నరసమ్మలకు తొలి సంతానంగా జన్మించారు. సంపన్న జమీందారీ వంశంలో పుట్టినా, నాటి దేశ రాజకీయాలు అతనిని తీవ్రంగా కలవరపరచాయి. ఎర్రుపాలెంలో ప్రాథమిక విద్య అనంతరం, హైదరాబాదులోని నిజాం కళాశాలలో ఉన్నత విద్యను అభ్యసించారు. 1923లో రాజమండ్రిలో మొదటిసారి మహాత్మా గాంధీ ఉపన్యాసాన్ని విన్న కేశవరావు, 1930లో విజయవాడలో జరిగిన సభలో గాంధీ పరిచయంతో మరింత ఉత్తేజితుడైనాడు. ఆంధ్రపితామహుడుగా మాడపాటి హనుమంతరావు ప్రారంభించిన గ్రంథాలయ ఉద్యమంను తెలంగాణలోని ప్రతి పల్లెలోనూ ప్రచారం గావించారు. వయోజన విద్యకై రాత్రి పాఠశాలలు నడపడంలో కేశవరావు కృషి చేశారు. 1938లో దీపావళి సందర్భంగా ఆవిర్భవించిన 'హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్' స్థాపనలో కేశవరావు కీలకపాత్ర వహించి, దానికి మొదటి అధ్యక్షుడయ్యారు.

1938 సెప్టెంబర్ 24 మధ్యాహ్నం మధిరలో గోవిందరావు నానక్, జనార్దనరావు దేశాయ్, రావి నారాయణరెడ్డిలతో కలిసి సత్యాగ్రహ దీక్షకు కేశవరావు సిద్ధమయ్యాడు. ఎట్టి పరిస్థితుల్లో సర్దార్‌ను దీక్ష చేయనివ్వొద్దని నిజాం ప్రభుత్వం అనుమతి నివ్వలేదు. మధిరలో అడుగడుగునా పోలీసులను మోహరించిం ది. ఎవరూ ఊహించని విధంగా రైతు వేషంలో దీక్ష వేదిక దగ్గరకు వచ్చాడు కేశవరావు. వెంటనే మహాత్మాగాంధీకి జై, హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ జై అని దిక్కులు పెక్కటిల్లేలా నినాదించారు. అరెస్టు చేసి నిషేధాన్ని ఉల్లఘించి సత్యాగ్రహ దీక్ష చేశారంటూ కేశవరావుకు 18 నెలలు జైలు శిక్ష విధించారు. వరంగల్ జైలులో ఎనిమిది నెలల శిక్షను అనుభవించిన తర్వాత కేశవరావుతో సహా రాజకీయ ఖైదీలందరినీ నిజామాబాద్ జైలుకు తరలించారు. జైలు నుంచి విడుదలయ్యాక కూడా అదే పోరాట పంథాను కేశవరావు కొనసాగించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఉంటూ సభలు, సమావేశాలు జరిగినపుడు ఒక సామాన్య కార్యకర్త మాదిరిగా పందిళ్ళు వేయడానికి, కర్రలు కూడా నాటి నిరాడంబరతకు, పార్టీ పట్ల అంకితభావంకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచి, అంతలా పార్టీకి సేవచేసిన ఆయనకు కాంగ్రెస్ అంతర్గత రాజకీయాల మూలంగా రావాల్సినంత పేరు, దొరకాల్సిన గౌరవం రాలేదు. జైలు జీవితం, ఉద్యమ సమయంలో భోజనం లేకపోవడం, పార్టీలో ఒత్తిళ్లు కలగలిసి తీవ్ర మానసిక ఒత్తిడికి గురి అయిన కేశవరావు1953, మార్చి 29న తన 46వ ఏట మరణించారు.

*(సెప్టెంబర్ 3 న జమలాపురం కేశవ రావు జయంతి సందర్భంగా)*

కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా
9848445134

# వర్షం కోసం సర్కారు భగీరథ ప్రయత్నం



ఎస్.బాబు
అధ్యక్షుడు, టిజిఎస్ఆర్టీసి ఎంప్లాయీస్ యూనియన్

మేఘాల నుండి భూమిపై నీటి బిందువుల రూపంలో కురిసే జలధారనే వర్షం అంటున్నాం. నైరుతి, ఈశాన్య ఋతుపవనాలు ఏర్పడినప్పుడు, సముద్రాలలో అల్పపీడనాలు ఏర్పడినపుడు సహజంగానే వర్షాలు కురుస్తాయి. జీవరాశి మనుగడకు నీరు అత్యంత అవసరం. మన దశావతారాలలోని మొదటి మత్స్యావతారం నీటిలో పుట్టిందేనని పురాణాలు చెప్తున్నాయి. ఇది మత పరమైన నమ్మకం. మతమనేది మనిషి నమ్మకం. రాజకీయ పార్టీలు మత విశ్వాసాలు కాకుండా శాస్త్రీయ పద్ధతుల్లో ప్రభుత్వాన్ని నడిపించాలి. కానీ వాస్తవంలో అలా జరగడంలేదు. 2014 నుండి 2023 వరకు కెసిఆర్ ముఖ్యమంత్రిగా సుమారు 10 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని నడిపించారు. 2 సంవత్సరాలు వర్షాలు రాకపోవడంతో అనావృష్టి ఏర్పడింది. ఫలితంగా నేలలు బీటలు వారాయి. పంటలు పండక రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. నీరు లేని గ్రామాలు, సేద్యం లేని పొలాలు దర్శనమిచ్చాయి. ఆయన 70 వేల పుస్తకాలు చదివిన దిమాగీ నక్సల్ కనుక తాన్ సేన్ తన రాగాలతో వర్షం కురిపించిన విషయం గుర్తుకొచ్చింది. సహజంగానే ఆయన కూడా కవి కనుక భావావేశం పొంగి ''జాలిగుండెల మేఘమాలా వానజల్లుగ కురిసిపోవా, నీలాల ఓ మేఘమాలా'' అంటూ పాట అందుకున్నారు. అయినా మేఘం వర్షించక పోవడంతో ఆయన ఇగో హర్టయి 2015 డిసెంబర్ మాసంలో ఆయుత చండీ మహాయాగాన్ని 5 రోజుల పాటు చాలా ఘనంగా నిర్వహించారు. దేశంలో నిర్వహించిన యాగాలలో ఇది అతి పెద్దదని ఆనాడు పత్రికలు పతాక శీర్షికలలో ప్రచారం చేశాయి. దాదాపు 7 నుంచి 8 కోట్ల రూపాయలు ఖర్చయింది. అయినా వర్షాలు అనుకున్నంతగా కురవలేదు. 20 నుండి 25 శాతం వర్షపాతం మాత్రమే రికార్డయింది. ఆనాడు కూడా ఎల్ నినో ఏర్పడటం, 231 మండలాలను కరువు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. ఆ సంవత్సరం సాధారణంగా 752 మిల్లీమీటర్ల వర్షపాతం ఉండాలి. కాని 661 మిల్లీమీటర్లు వర్షపాతం మాత్రమే రికార్డయింది. భూగర్భ జలాలు పడిపోయాయి. సాగు, తాగునీటికి ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఈ యాగం యొక్క కాన్సెప్ట్ వర్షాలు కురవాలని, పంటలు బాగా పండి రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని. ఆయన యాగం నిర్వహించినా వరుణ దేవుడు తమ ప్లాస్టిక్ డ్రమ్ములను నీటితో నింపలేదని, యాగం చేసినా చివరకు ట్యాంకర్ నీళ్ళతోనే దాహం తీర్చుకోవలసి వచ్చిందని మహిళలు ఆవేదన చెందారు.

ఆనాటి ముఖ్యమంత్రికి మత విశ్వాసాలపై పూర్తి నమ్మకం ఉండేది. సహజంగానే భక్తిభావం కూడా ఎక్కువగా ఉండటంతో ఆయన ఆలోచన యజ్ఞ యాగాదులు, క్రతువుల చుట్టూ తిరుగుతూ ఉండేది. 2019 లో కూడా వర్షాభావ పరిస్థితులు ఏర్పడతాయేమోనని ''కరుణించవా వరుణదేవా'' అంటూ సరాగాల పల్లకిలో ఊరేగుతూ జనవరి మాసంలో సహస్ర చండీయాగం నిర్వహించారు. ఈ యాగం కాన్సెప్ట్ ఏమిటంటే వానలు బాగా కురవాలని, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని, ప్రజలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆయురారోగ్యాలతో ఉండాలని కోరికతో తమ ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో మళ్ళీ 5 రోజులు యాగాన్ని నిర్వహించారు. ఆ యాగ ఫలమో లేక సహజంగానే ఏర్పడ్డ తుఫాను ప్రభావమో కానీ సముద్రం లేని హైదరాబాద్ లో పడవలు వేసుకుని డిజాస్టర్ మేనేజిమెంట్ టీమ్‌లు తిరగాల్సి వచ్చింది. ఎక్కడ చూసినా అతివృష్టి. గ్రామాల్లో పంట నష్టం. ఫలితంగా రైతులు ఆత్మహత్యలు. 2014 నుండి 2019 వరకు 29 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోవటం జరిగింది. అందులో ప్రకృతి ప్రకోపించిన కారణాలే ఎక్కువ. 54 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు. ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించకపోవడంతో మంచిర్యాల్, సూర్యాపేట, భూపాలపల్లి, జగిత్యాల లాంటి ప్రదేశాలలో నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారు. హైదరాబాద్‌లో వర్షం కురిస్తే రోడ్ల మీద చేరిన వరదనీరు మురికి కాలువల పాలవుతుం దే తప్ప ఆ నీటిని ఒడిసిపట్టి వినియోగించుకునే యంత్రాంగాన్ని ప్రభు త్వం చేయలేకపోతోంది. ఇది ప్రభుత్వ వైఫల్యమే. ఇలాంటి ప్రకృతి విపత్తుల నుండి ప్రభుత్వాలు పాఠాలు నేర్చుకోకపోవడం ఆత్మహత్యా సదృశం.

అయినా పట్టువదలని విక్రమార్కుడిలా యజ్ఞ యాగాదుల్లో ఎలాగైనా హాట్రిక్ కొట్టాలనే ఉద్దేశంతో ఆనాటి ముఖ్యమంత్రి 2023 నవంబర్ లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాజశ్యామల యాగం చేశారు. ఈ యాగం ముఖ్య ఉద్దేశం ప్రజా సంక్షేమం, అధిక వర్షపాతం, ప్రజల ఆయురారోగ్యాలు, తెలంగాణ ప్రాంతం పాడిపంటలతో విలసిల్లటం




కాదు. రాజశ్యామల యాగం ఉద్దేశం కేవలం మూడవసారి తను అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టటమే. కాబట్టి వర్షం గురించి వరుణ దేవుడిని గాని, మేఘాలను గాని రాగాలతో బాదాల్సిన అవసరం ఆయనకు రాలేదు. సహజంగా రాజరిక వ్యవస్థలో ఒక రాజు మరో రాజుపై యుద్ధానికి వెళ్ళే సమయంలో విజయం కోసం ఈ రాజశ్యామల యాగాన్ని పూర్తి చేసి పూర్ణాహుతితో ముగించేవారని పురాణ ఇతిహాసాలు చెప్తున్నాయి. కాని ఈ హాట్రిక్ కోసం చేసిన రాజశ్యామల యాగం తరువాత తెలంగాణ ప్రజలిచ్చిన తీర్పు పాఠకులకు బాగా తెలుసు. రాజశ్యామల యాగం కూడా ఆయన ఓటమిని ఆపలేకపోయింది. ''అనుకున్నది ఒకటి, అయినది ఒక్కటి, బోల్తా కొట్టిందిలే బుల్ బుల్ పిట్ట'' అంటూ తెలంగాణ ప్రజానీకం రాగాలందుకున్నారు.

మళ్ళీ 2026 లో తెలంగాణలో ఎల్ నినో ప్రభావం ఏర్పడిందని, ఆ ప్రభావం వల్ల రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితి ఎదుర్కోవలసి వస్తుందని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు ప్రభుత్వానికి తెలిపారు. ఇదే విషయాన్ని ఇండియన్ మెటీరియారోలాజికల్ డిపార్టుమెంట్ కూడా ప్రకటించింది. చినుకు కినుక వహించింది. వర్షం కురవనంటూ అలక బూనింది. వరుణుడు తన భార్యా బిడ్డలతో నవగ్రహ సంచారంలో ఉన్నాడు. ఆయన టూర్ ప్రోగ్రాం పూర్తి అయితే గానీ ఇక్కడకు రాడు. తెలంగాణ ముఖ్యమంత్రి అమెరికా టూర్ ప్రోగ్రాంని కేంద్రం అడ్డుకున్నట్లు వరుణుడి ప్రోగ్రాంని ఎవరూ అడ్డుకోలేరు కదా. ఆయన వచ్చేసరికి పరిస్థితులు చేజారిపోతాయేమోనని 10–08–2026న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్షాలు కురవటం కోసం నాగార్జున సాగర్ వద్ద అధికారికంగా వేద పండితులను, ఋత్విజులను పిలిపించి ''ఓం జల బింబాయ విద్మహే నీల పురుషాయ ధీమహీ, తన్నో వరుణః ప్రచోదయాత్'' అంటూ వర్షాన్ని ఆహ్వానిస్తూ ప్రధాన వరుణ మంత్రం జపించి వరుణ యాగాన్ని నిర్వహించారు. కానీ వరుణుడు మాత్రం కరుణించలేదు. ఎలా కరుణిస్తాడు? ఆయన భార్యా బిడ్డలతో టూర్ ప్రోగ్రాం చేస్తున్నాడు కదా? అందువల్ల ఏదో అక్కడక్కడా చిరుజల్లులు పడ్డాయే తప్ప, కుంభవృష్టి కురవలేదు. ముఖ్యమంత్రి చేసిన ఈ వరుణ యాగం కాన్సెప్ట్ ప్రాజెక్టులు, జలాశయాలు నీటితో నిండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, రైతాంగం శ్రేయస్సు కోసం కృష్ణా గోదావరి నదులు జల కళను సంతరించుకోవాలని సంకల్పించుకుంటూ ముఖ్యమంత్రి పూర్ణాహుతి ఇస్తూ యాగాన్ని సమాప్తం చేశారు. ఈ యాగంలో ఆయన స్వార్థం లేదు. అంతా ప్రజా బాహుళ్యమే. అయినా నాగార్జున సాగర్ లో ఉన్న 145.65 టిఎంసిల డెడ్ స్టోరేజి నుండి 312.045 టిఎంసిలకు పెరగలేదు. గత సంవత్సరం ఇదే నెలలో 300 టిఎంసిల నీరు డ్యామ్ లోకి చేరింది. ఏ వరుణ యాగం లేకుండానే, ఏ యజ్ఞ యాగాలు చేయకుండానే జలాశయం జలకళను సంతరించుకుంది.

నేపాల్‌లోని బొటెకోషి నది ఉప్పొంగి పరిసరాలను తుడిచి పెట్టటం చూశాం. ఇండోనేషియాలో తుఫాన్ల ప్రభావం చూశాం. అమెరికా హరికేన్స్‌తో అతలాకుతలం అవటం చూశాం. కాని అక్కడెక్కడా యజ్ఞ యాగాదులు జరిపిన దాఖలాలు లేవు. కాని ఈ పుణ్యభూమిలో నీటికి కరువు ఏర్పడటం అత్యంత విచారకరం. ప్రభుత్వ అధినేతలు ఎంతసేపు మతాచారాలతో ప్రభుత్వాలను నడిపించాలనే ఉద్దేశమే తప్ప శాస్త్రీయమైన దృక్పథం లోపించింది. ఇప్పటికిప్పుడు వర్షం పడితే ఆ నీటిని ఒడిసి పట్టడం కోసం ప్రభుత్వం వద్ద ఎటువంటి ప్రణాళికలు ఉన్నట్టు కనిపించడం లేదు. పాఠశాలలు, ప్రభుత్వ భవనాలు, అపార్టుమెంటులు లాంటి ప్రదేశాల నుండి పడే వాన నీటిని నిలవ చేసే మార్గాలు తయారు చేయాలి. గొలుసుకట్టు చెరువులను రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబళించకుండా అడ్డుకోవాలి. ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు తప్పనిసరి చేయాలి. చెరువులను పూడిక తీసి నీటితో నింపడం వల్ల భూగర్భ జలాలు ఎండిపోకుండా ఉంటాయి. హైదరాబాద్ పరిసరాల్లో ఉండే చెరువులైన ఇబ్రహీంపట్నం, మీర్ ఆలం ట్యాంక్, గండిపేట, హిమాయత్ సాగర్ లలో పూడిక తీసి వరదనీటితో నింపడం వలన నగర ప్రజల దాహార్తి తీరుతుంది. ఆ పరిసరాలలో ఉన్న వారికి తాగునీరు, సాగునీటి కష్టాలుండవు. బిఆర్ ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చెరువులు పూడికలు తీయించే ప్రయత్నం కొంతమేరకు జరిగింది. కాని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఈ 3 సంవత్సరాల కాలంలో ఏ ఒక్క చెరువు కూడా పూడిక తీసిన దాఖలా లు లేవు. అసలు ఆ ఆలోచన కూడా ఈ ప్రభుత్వానికి ఉన్నట్లు కనిపించలేదు. కాకతీయ రాజుల కాలంలో గొలుసుకట్టు చెరువులు తవ్వించి, ఒక చెరువు నిండిని తరువాత మరొక చెరువుకు నీటిని మళ్ళించే జాగ్రత్తలు తీసుకుని, రైతులు ఇబ్బంది పడకుండా, నేల బీటలు వారకుండా, భూగర్భజలాలు ఇంకిపోకుండా వారు చర్యలు తీసుకున్నారు. కాని నేటి మన ప్రభుత్వాలకు ఆ ఆలోచన లేకపోవడం విచారకరం.

# యుద్ధాల కంటే ప్రమాదం...కాలుష్యం



సుంకవల్లి సత్తిరాజు
9704903463

ఎల్‌నినో ప్రభావం వలన మన దేశంలోని పలు రాష్ట్రాల్లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇలాంటి పరిస్థితులు ఏర్పడడానికి గల కారణాలను అధ్యయనం చేసి విరుగు కనిపెట్టవలసిన బాధ్యత ప్రపంచ దేశాలపై ఉంది. వర్తమాన ప్రపంచంలో కాలు ష్యం ప్రధాన సమస్యగా మారిన నేపథ్యంలో కాలుష్యాన్ని కనీస స్థాయికి తగ్గించాలి. పర్యావరణాన్ని పరిరక్షించాలి. పర్యావర ణ పరిరక్షణ యొక్క ఆవశ్యకతను వివరిస్తూ ఎన్నో అవగాహనా సదస్సులు, ఎన్నో అంతర్జాతీయ సమావేశాలు జరుగుతున్నా పర్యావరణ విధ్వంసం యథేచ్ఛగా కొనసాగుతూనే ఉంది. పర్యావరణ విధ్వంసంతో మానవ ప్రపంచం విలపిస్తున్నది. ప్రపంచాన్ని పచ్చదనంతో నింపితేనే భూగ్రహాన్ని కాపాడగలం. స్వీడన్, ఫిన్లాండ్, న్యూజిలాండ్, ఐస్‌లాండ్, డెన్మార్క్, యు.కె, స్విట్జర్లాండ్, ఫ్రాన్స్ వంటి దేశాలు హరిత దేశాలుగా పేర్కొనబడుతున్నాయి. సహజ వనరులను పరిరక్షించి, కర్బన ఉద్గారాలను తగ్గించడం ద్వారా డెన్మార్క్ గ్రీనెస్ట్ కంట్రీ దిశగా పయనిస్తున్నది. ఖతార్, నైజర్, గ్రీన్‌లాండ్ వంటి దేశాల్లో పచ్చదనం తక్కువగా ఉంది. ధరిత్రిని కలుషిత వ్యర్థాల నుండి కాపాడడం, ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించడం, పునరుత్పాదక ఇంధన వనరుల వైపు ప్రపంచాన్ని మళ్ళించడం, జీవవైవిధ్యాన్ని కాపాడడం, అడవులను సంరక్షించడం,పచ్చదనాన్ని పెంపొందించడం వంటి చర్యలతో పర్యావరణాన్ని పరిరక్షించవచ్చు. కాలుష్యాన్ని అరికట్టవచ్చు.

పచ్చదనమే కాలుష్యానికి విరుగుడన్న అవగాహన ప్రజల్లో కలగాలి. పర్యావరణం శరవేగంగా విధ్వంసమౌతూనే ఉంది. మానవ ప్రపంచాన్ని కాలుష్యమనే భూతం వెంటాడుతూనే ఉంది. పెను ప్రమాదం మన ముంగిట్లోనే ఉంది. మన చుట్టూ పంచభూతాలతో ఆవరించి ఉన్న సహజసిద్ధమైన పర్యావరణాన్ని మానవ స్వార్థంతో, తప్పిదాలతో విధ్వంసం చేస్తున్నాం. కాలుష్యాన్ని కొని తెచ్చుకుంటున్నాం. అడవులను నరికి నివాసాలను ఏర్పాటు చేసుకోవడం, పంటభూములను మానవావసరాలకు వినియోగించడం, కాలుష్యం వెదజల్లే పరిశ్రమలను ఏర్పాటు చేయడం, శిలాజ ఇంధనాలను ఇబ్బడి ముబ్బడిగా వినియోగించడం వలన ధరిత్రిపై కాలుష్యపు క్రీనీడలు కమ్ముకుంటున్నాయి. శిలాజ ఇంధనాల వాడకం వలన, అడవులను ధ్వంసం చేయడం వలన,పారిశ్రామిక విప్లవం వలన వాతావరణంలో కార్బన్ డయాక్సైడ్ మిథేన్, నైట్రస్ ఆక్సైడ్ వంటి గ్రీన్ హౌస్ వాయువుల శాతం పెరిగి, భూ ఉపరితల ఉష్ణోగ్రత పెరుగుతున్నది. ఇదే పరిస్థితి కొనసాగితే 'గ్లోబల్ వార్మింగ్' సమస్య పెరిగి భూమిపై మనుగడ సాగిస్తున్న పలు జీవరాశుల భవిష్యత్తు ప్రశ్నార్థకమౌతుంది.

భూఉష్ణోగ్రతలు పెరగడానికి మానవ తప్పిదాలే కారణం. ప్రకృతిలో లభ్యమయ్యే వనరులను అవసరాలకు మించి వినియోగించడం, ధనాశతో, దురాశతో దూరదృష్టి కోల్పోయి, పర్యావరణానికి చేటుతేవడం మానవ మనుగడకు పెనుముప్పు. కాలుష్యం మధ్య జీవిస్తూ,కలుషితాలను ఆరగిస్తూ, సుఖసౌఖ్యాలను ఆస్వాదిస్తున్నామని భ్రమించడం దురదృష్టకరం. పంచభూతాలు కలుషితమైపోయాయి. పర్యావరణం కాలుష్యంతో నిండిపోయింది. వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు రాబోవు ప్రళయానికి సంకేతాలు. భూమండలంలో నివసిస్తున్న జీవరాశులు, ఇతర భౌతిక,రసాయనిక సంబంధిత పదార్థాలన్నీ మానవాళి చేత సృష్టించబడలేదు. ఇవన్నీ సహజసిద్ధంగా ఏర్పడి మన చుట్టూ ఆవరించబడి ఉన్నాయి. మానవాళి మనుగడకు మూలాధారమైన ధరిత్రి పదికాలాల పాటు పదిలంగా ఉండాలంటే కాలుష్యాన్ని పారద్రోలాలి. ఇప్పటికే కాలుష్యం వలన మానవాళి ఆరోగ్యం పడకేసింది. ప్రకృతి ప్రకోపించింది. పర్యావరణ విధ్వంసంతో మానవ జీవనం అల్లకల్లోలంగా మారిపోయింది. ప్రపంచంలోను, భారత్‌లోను ఆకస్మాత్తుగా ప్రకృతి ప్రళయాలు సంభవిస్తున్నాయి. రుతురాగాలు అపస్వరాలు వినిపిస్తున్నాయి.

అరణ్యాలు స్థానభ్రంశం చెంది కాంక్రీటు కట్టడాలతో ఆధునిక అరణ్యాలుగా రూపాంతరం చెందుతున్నాయి. సహజ సిద్ధమైన జీవన శైలి నశించింది. భూమిపై మనం వినియోగించే ప్రతీ వస్తువు కాలుష్యానికి కారణభూతం కావడం ఆందోళనకరం. ఇలాంటి పరిస్థితులనుండి మానవాళిని కాపాడడానికి పర్యావరణ పరిరక్షణ ఒక్కటే మార్గం.పర్యావరణ వ్యవస్థను పచ్చదనంతో పునః ప్రతిష్ఠించడానికి ప్రపంచ దేశాలన్నీ చిత్తశుద్ధితో ప్రణాళికలను రూపొందించి, అమలు చేయాలి. మన నిత్య జీవితంలో ఇంధనాల ప్రాముఖ్యత గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇంధనం లేనిదే జన జీవితం దుర్భరం దుర్లభం. అయితే మితిమీరిన ఇంధనాల వాడకం వలన వాతావరణంలో అనేక మార్పులు సంభవిస్తున్నాయి. ప్రపంచం ఎదుర్కొంటున్న కాలుష్య సంబంధిత సమస్యలకు మూలం శిలాజ ఇంధనాల వాడకం విపరీతంగా పెరగడమే. సౌరశక్తి వాడకంపై దృష్టి సారించకుండా శిలాజ ఇంధనాల వినియోగం అధికం చేయడం పర్యావరణానికి పెద్ద దెబ్బ. ఇప్పుడిప్పుడే 'క్లీన్ ఎనర్జీ' పై దృష్టి సారిస్తున్న దేశాలను ఇతర దేశాలు ఆదర్శంగా తీసుకోవాలి. బాధ్యతారాహిత్యంగా శిలాజ ఇంధనాలను వినియోగిస్తే ప్రపంచం అందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు.

పెరుగుతున్న భూ ఉష్ణోగ్రతలను రెండు డిగ్రీల సెల్సియస్ దిగువ స్థాయికి తగ్గించడం, సగటు ఉష్ణోగ్రతల్లో పెరుగుదలను 1.5 డిగ్రీల సెల్సియస్ కి పరిమితి చేయాలన్న ఆలోచనతో గతంలో పారిస్ ఒప్పందం కుదిరింది. ఐక్యరాజ్య సమితి లోని మెజారిటీ సభ్య దేశాలు వాతావరణ మార్పులపై ఆందోళన చెంది, గ్రీన్ హౌస్ వాయువులను తగ్గించి, ఉష్ణోగ్రతలను నియంత్రించడానికి ఫ్రాన్స్ రాజధాని పారిస్ లో ఆమోదించిన ఒప్పందం 2016 వ సంవత్సరం నుండి అమల్లోకి వచ్చింది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఈ ఒప్పందాన్ని వ్యతిరేకించడం బాధ్యతారాహిత్యం. బొగ్గు, పెట్రోలియం, సహజవాయువు మొదలైనవి శిలాజ ఇంధనాలు. భారతదేశంలో బొగ్గు తర్వాత ప్రధాన ఇంధన వనరు పెట్రోలియం. పెట్రోలియం అనే పదం పెట్రా, ఓలియం అనే లాటిన్ పదాల నుండి ఏర్పడింది. పెట్రోలియం అనగా రాతి నూనె అని అర్థం. శిలాజ ఇంధనాలు చెట్లు, జంతువుల అవశేషాల నుండి ఏర్పడతాయి. బొగ్గు, పెట్రోలియం, సహజవాయువు వంటి శిలాజ ఇంధనాలను వినియోగించిన తర్వాత తిరిగి భర్తీ కావడానికి వేలాది సంవత్సరాల కాలం పట్టవచ్చు. ఇవి తరిగే పోయే శక్తి వనరులు. శిలాజ ఇంధనాల వినియోగంలో చైనా ప్రపంచంలోనే అత్యధిక శాతం వాటా కలిగి ఉంది. అమెరికా కూడా చైనాతో సమానంగా శిలాజ ఇంధనాలు వినియోగిస్తున్నది. ఈ విషయంలో భారతదేశం ప్రపంచంలో మూడవ స్థానంలో ఉంది. ఈ మూడు దేశాలు ప్రపంచంలో శిలాజ ఇంధనాల వినియోగంలో సగభాగం కలిగి ఉన్నాయి. కాలుష్య కారకంగా భావిస్తున్న చమురు వినియోగంలో భారత్ చైనా స్థానాన్ని అధిగమించబోతుందనే అంచనాలున్నాయి. బొగ్గు వినియోగంలో భారత్ ఇప్పటికే యూరప్, ఉత్తర అమెరికా దేశాలను అధిగమించింది.

భారత దేశం గ్రీన్ ఎనర్జీ పై దృష్టి సారించాలని నిర్ణయించినా దీనికి తగ్గ కార్యాచరణ పూర్తి స్థాయిలో ఆచరణకు నోచుకోలేదు. ప్రపంచ ఇంధన వినియోగంలో 80 శాతం పైగా చమురు, బొగ్గు ప్రధాన పాత్ర వహిస్తున్నాయి. చైనా, అమెరికా, భారత్‌ల తర్వాత శిలాజ ఇంధనాల వినియోగంలో రష్యా, జపాన్, ఇరాన్, సౌదీ అరేబియా, దక్షిణ కొరియా, ఇండోనేషియా, కెనడా, యు. కె లు పోటాపోటీగా ముందుకు సాగుతున్నాయి. కర్బన ఉద్గారాలు గరిష్ఠ స్థాయిలో విడుదలవుతున్నాయి. సూర్య రశ్మి, గాలి, నీరు మొదలైన వనరులను పునరుత్పాదక శక్తి వనరులుగా పిలుస్తారు.

జంతువుల, మొక్కల వ్యర్థాల నుండి ఉత్పత్తి కాబడే ఇంధనాన్ని బయోమాస్ ఎనర్జీ అంటారు. ఇది కూడా పునరుత్పాదక ఎనర్జీ. పునరుత్పాదక శక్తి వనరులను వినియోగించే కొద్దీ తిరిగి భర్తీ చేయబడతాయి.

సౌరశక్తి, గాలి వంటి సహజసిద్ధమైన వనరులను వినియోగించుకుని కాలుష్యాన్ని తగ్గించవచ్చు. వీటి వలన పర్యావరణం కూడా పరిరక్షించబడుతుంది. సూర్యరశ్మి, గాలి వంటి ప్రకృతి సిద్ధమైన వనరుల నుండి లభ్యమ య్యే శక్తి కాలాను ఇబ్బడి ముబ్బడిగా వినియోగించినా తిరిగి పొందగలం. వీటిని వినియోగించడం వలన కాలుష్యాన్ని తగ్గించవచ్చు. పునరుత్పాదక శక్తి వనరులతో వాతావరణంలో గ్రీన్ హౌస్ వాయువులను తగ్గించి, కాలుష్యాన్ని అరికట్టవచ్చు.'క్లీన్ ఎనర్జీ' వలన కాలుష్యాన్ని తగ్గించి ఆరోగ్యవంతమైన ప్రపంచాన్ని నిర్మించవచ్చు

# కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

ఏజెన్సీలను రద్దు చేసి..

**లేనివారి పేర్లతో జీతాలు స్వాహా చేస్తున్న ఏజెన్సీలపై క్రిమినల్ కేసులు పెట్టాలి**

**కరీంనగర్ గడ్డ నుంచి సమర శంఖం పూరిద్దాం: చాడ వెంకటరెడ్డి**

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్రంలో లక్షలాది మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ప్రభుత్వానికి సేవలందిస్తున్నారని, వారిని పర్మినెంట్ చేయడం ద్వారానే సరైన న్యాయం జరుగుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. ఎఐటియుసి ఆధ్వర్యంలో కార్మిక హక్కుల కోసం ఐక్యంగా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. హిమాయత్‌నగర్‌లోని ఎఐటియుసి రాష్ట్ర కార్యాలయంలో బుధవారం 'కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వ్యవస్థను రద్దు చేసి కా ర్మికులను పర్మినెంట్ చేయాలి' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.చంద్రయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చాడ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు ఎండి. యూసుఫ్, ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్, ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ, నాయకులు వి.ఎస్. బోస్, పి.ప్రేం పావని, ఎన్.కరుణకుమారి తదితరులు పాల్గొని, ప్రసంగించారు.




### ఏజెన్సీలపై క్రిమినల్ కేసులు పెట్టాలి..

ప్రభుత్వానికి యంత్రాంగం, నిధులు, సామర్థ్యం ఉన్నప్పటికీ మధ్యవర్తి ఏజెన్సీలను కొనసాగించడం వల్ల కార్మికులకు నష్టం జరుగుతోందని వెంకట్‌రెడ్డి అన్నారు. ఔట్‌సోర్సింగ్ వ్యవస్థలో అక్రమాలు జరుగుతున్నాయని, విధుల్లో లేని వారి పేర్లతో కూడా వేతనాలు స్వాహా చేస్తున్న ఏజెన్సీలపై సమగ్ర విచారణ జరిపి, అక్రమాలు రుజువైతే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి..

కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని ఆయన విమర్శించారు. సుప్రీంకోర్టు తీర్పుల స్ఫూర్తికి అనుగుణంగా సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కోరారు. మధ్యాహ్న భోజన కార్మికులు, అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, ఆసుపత్రుల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బంది తక్కువ వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

### కరీంనగర్ నుంచి సమర శంఖం..

ప్రతి ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలను సేకరించి, రెగ్యులర్ ఉద్యోగులతో పోల్చి వేతనాలు, సదుపాయాలపై అధ్యయనం చేయాలని వెంకట్‌రెడ్డి సూచించారు. కరీంనగర్‌లో జరగనున్న ఎఐటియుసి రాష్ట్ర 4వ మహాసభల్లో వేలాది మంది కార్మికులను ఐక్యం చేసి సమర శంఖం పూరిద్దామని పిలుపునిచ్చారు. ఎండి.యూసుఫ్ మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఉండాలని డిమాండ్ చేసినప్పటికీ ప్రభుత్వం తక్కువ వేతనాలు ప్రకటించడం పట్ల కార్మికుల్లో తీవ్ర అసంతృప్తి ఉందన్నారు. ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్ మాట్లాడుతూ రాష్ట్ర 4వ మహాసభల్లో కాంట్రాక్ట్ కార్మికుల డిమాండ్లపై చర్చించి భవిష్యత్ పోరాట కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.

## తెలంగాణలో కొబ్బరి అభివృద్ధి బోర్డు, ఆయిల్‌పామ్ పరిశోధనా కేంద్రం ఏర్పాటు చేయాలి

- ప్రధానమంత్రి ఆవాస్ యోజన – గ్రామీణ్ కింద తెలంగాణకు అదనంగా ఇళ్లు కేటాయించాలి
- కేంద్ర మంత్రులు శివరాజ్‌సింగ్ చౌహాన్, డాక్టర్.పెమ్మసాని చంద్రశేఖర్‌లకు మంత్రి తుమ్మల విజ్ఞప్తి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణ రైతుల ప్రయోజనాలు లక్ష్యంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పలు కీలక డిమాండ్లను కేంద్ర మంత్రుల ముందుంచారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం వ్యవసాయ రంగం, రైతుల సమస్యలపై కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు , ప్రధానమంత్రి ఆవాస్ యోజన–గ్రామీణ్ కింద తెలంగాణకు అదనంగా ఇళ్లు కేటాయింపులకు సంబంధించి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్.పెమ్మసాని చంద్రశేఖర్‌ను కలిసి వినతిపత్రాలు సమర్పించారు.ఆయిల్‌పామ్ రైతులకు క్వింటాల్‌కు రూ.25 వేల కనీస హామీ ధర, పప్పుధాన్యాలు–నూనెగింజల 100 శాతం సేకరణ, జొన్న–మొక్కజొన్నల కేంద్ర సేకరణతో పాటు రాష్ట్రానికి అదనపు వ్యవసాయ నిధులు, పరిశోధనా సదుపాయాలు కల్పించాలని మంత్రి తుమ్మల కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కోరారు. తెలంగాణలో కొబ్బరి సాగు విస్తరిస్తున్న నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రాంతీయ కొబ్బరి అభివృద్ధి బోర్డు కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని దీంతో రైతులకు నాణ్యమైన నాటు సరకులు, సాంకేతిక మార్గదర్శకత్వం, విలువ ఆధారిత ఉత్పత్తులు, మార్కెటింగ్ సదుపాయాలు మెరుగుపడతాయని వివరించారు. అలాగే ఐసిఎఆర్–ఐఐఒపిఆర్‌కు అనుబంధంగా తెలంగాణలో ప్రాంతీయ ఆయిల్‌పామ్ పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణం పెరుగుతున్న నేపథ్యంలో రైతులకు ధరల భద్రత కల్పించేందుకు తాజా పండ్ల గెలలకు కనీస హామీ ధరను క్వింటాల్‌కు రూ.25 వేలుగా నిర్ణయించాలని కేంద్ర మంత్రిని కోరారు. తక్కువ నీటి వినియోగంతో సాగయ్యే పప్పుధాన్యాలు, నూనెగింజలు, మొక్కజొన్న, జొన్న వంటి ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, ప్రస్తుతం కేంద్ర పథకాల కింద పప్పుధాన్యాలు, నూనెగింజల సేకరణపై ఉన్న 25 శాతం పరిమితిని 100 శాతానికి పెంచాలని కోరారు. కందులు, పెసలు, మినుములు, శనగలతో పాటు నూనెగింజలను పూర్తిస్థాయిలో సేకరించడం ద్వారా రైతులకు గిట్టుబాటు ధర, మార్కెట్ భద్రత కల్పించవచ్చని పేర్కొన్నారు. పప్పుధాన్యాల సేకరణపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించగా, జొన్న, మొక్కజొన్న సేకరణ అంశాన్ని సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. పిఎంఆర్‌కెవివై–పర్ డ్రాప్ మోర్ క్రాప్ కార్యక్రమం కింద తెలంగాణకు కేటాయింపులను పెంచాలని తుమ్మల విజ్ఞప్తి చేశారు. కేంద్రం ముసాయిదా విత్తన చట్టాన్ని తీసుకొచ్చి తొమ్మిది నెలలు గడిచిన నేపథ్యంలో, తెలంగాణ సూచించిన సవరణలను పరిగణనలోకి తీసుకుని నకిలీ, నాసిరకం విత్తనాలను అరికట్టేలా సమగ్ర విత్తన చట్టా న్ని త్వరితగతిన అమలులోకి తీసుకురావాలని కోరారు. అనంతరం కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ను కలిసి ప్రధానమంత్రి ఆవాస్ యోజన–గ్రామీణ్ కింద తెలంగాణకు అదనంగా ఇళ్లు మంజూరు చేయాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలో తొలి దశలో 1,300 ఇళ్లు మాత్రమే మంజూరయ్యాయని, మండలంలో దాదాపు 9 వేల ఎస్‌టి కుటుంబాలతో పాటు ఇతర పేద, అర్హులైన కుటుంబాలు పెద్ద సంఖ్యలో ఉన్నందున అదనపు ఇళ్లు కేటాయించాలని కోరారు. ఈ అంశంపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు మంత్రి తెలిపారు.

## 4న మాంసం దుకాణాలు బంద్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 4న గ్రేటర్ హైదరాబా ద్ పరిధిలో గొర్రెలు, మేకలు, పశువుల కబేళాలతో పా టు రిటైల్ మాంసం, బీఫ్ దుకాణాలను మూసివేయాల ని జిహెచ్‌ఎంసి ఆదేశించింది. జిహెచ్‌ఎంసి చట్టం 1955 లోని సెక్షన్ 533(బి) కింద ఈ మేరకు నోటీసు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. జన్మాష్టమి పర్వదిన ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఆదేశాలను సమర్థవంతం గా అమలు చేసేందుకు మున్సిపల్ అధికారులకు సహకరించాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్లను జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ కోరారు. నిబంధనలు ఉల్లంఘించి ఎవరైనా రహస్యంగా మాంసం విక్రయాలు జరిపినా, పశువధకు పాల్పడినా కఠిన చర్యలు ఉం టాయని హెచ్చరించారు.

## ట్రాఫిక్ రద్దీ శాశ్వత పరిష్కారానికి మరో కీలక అడుగు

నేడు సిఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్న నల్గొండ ఎక్స్‌రోడ్స్-సైదాబాద్-ఒవైసి జంక్షన్ కారిడార్ : మంత్రి పొన్నం ప్రభాకర్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** నగరంలో ట్రాఫిక్ రద్దీకి శాశ్వత పరిష్కారం దిశగా మరో కీలక అడుగు పడనుంది. నల్గొండ 'ఎక్స్' రోడ్స్ నుంచి సైదాబాద్, ఐఎస్ సదన్ మీదుగా ఓవైసి జంక్షన్ వరకు రూ. 620 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన కాన్ఫ్లిక్ట్ ఫ్రీ కారిడార్‌ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నేడు (సెప్టెంబర్ 3) ప్రారంభించనున్నట్లు రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మొత్తం 3.23 కిలోమీటర్ల పొడవుతో ఈ కారిడార్‌ను నిర్మించారు. ఇందులో 2.53 కిలోమీటర్ల ప్రధాన వయాడక్ట్‌తో పా టు ఐఎస్ సదన్ జంక్షన్ నుంచి 200 మీటర్ల అప్ ర్యాంప్ నిర్మించారు. చంచల్‌గూడ, సైదాబాద్, ఐఎస్ సదన్ ప్రాంతాలను కలుపుతూ ఈ కారిడార్ ఏర్పాటు చేశారు. ఈ మార్గం అందుబాటులోకి రావడంతో నల్గొండ 'ఎక్స్' రోడ్స్ నుంచి ఓవైసి ఆసుపత్రి వరకు సిగ్నల్ రహిత ప్రయాణం సాధ్యమవుతుందని మంత్రి తెలిపారు. హైదరాబాద్‌లో పెరుగుతున్న ట్రా ఫిక్ అవసరాలకు అనుగుణంగా ఫ్లైఓవర్లు, వంతెనలు, కాన్ఫ్లిక్ట్ ఫ్రీ కారిడార్ల నిర్మాణానికి ప్రభుత్వం ప్రాధాన్య త ఇస్తోందని పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## వైద్య కళాశాల, జిజిహెచ్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం

- రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలి
- సింగూరు కాలువల లైనింగ్ కట్ట మరమ్మతు పనులను వేగవంతం చేయాలి : మంతి దామోదర రాజనర్సింహ



**ప్రజాపక్షం/సంగారెడ్డి :** జిల్లాలో వైద్య ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నర్సింగ్ కళాశాలల్లో అవసరమై మౌలిక వసతులు సౌకర్యాలను కల్పించి ప్రజలకు విద్యార్థులకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. బుధవారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి వైద్య ఆరోగ్య శాఖ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రభుత్వ మెడికల్ కళాశాల సంగారెడ్డి, జోగిపేట, నర్సింగ్ కళాశాలలు ఆర్ అండ్ బి నీటిపారుదల శాఖల అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధిపనులు ,మౌలిక వసతులు అవసరమైన పరికరాలు నిర్వహణ పెండింగ్ పనులు భవిష్యత్ అవసరాలపై సమగ్రంగా సమీక్షించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యార్థులకు అందుతున్న వసతులు, గర్ల్స్ ,బాయ్సి హాస్టల్లో అవసరమైన సౌకర్యాలు పరికరాలు చేపట్టాల్సిన అదనపు పనులపై కళాశాల ప్రిన్సిపాల్‌ను మంత్రి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా విద్యాభ్యాసానికి అనుకూలమైన ఆహ్లాదకరమైన వాతీవరణాన్ని కల్పించాలని సూచించారు. జిజిహెచ్‌లో అందుబాటులో ఉన్న వైద్య పరికరాలు, వాటి నిర్వహణ భవన నిర్వహణ ,రోగుల సంరక్షణ, పారిశుద్ధ్యం,సెక్యూరిటీ సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ తదితర అంశాలను జిజిహెచ్ సూపరింటెండెంట్ మురళీకృష్ణను మంత్రి అడిగి తెలుసుకున్నారు. మెడికల్ కళాశాల హాస్టళ్లు జిజిహెచ్‌కు సంబంధించిన వార్షిక నిర్వహణ అవసరాలను కళాశాల ప్రిన్సిపాల్ జిజిహెచ్ అధికారలతో సమన్వయం చేసుకుని ఒక్కో అంశాన్ని గుర్తించి అవసరమైన పనులకు ప్రాధాన్యత క్రమంలో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలను ఆదేశించారు. సంగారెడ్డి జోగిపేట నర్సింగ్ కళాశాలల అభివృద్ధి పనులు నర్సింగ్ హాస్టళ్ల పురోగతి విద్యార్థుల సంఖ్య టీచింగ్ ప్యాకల్టీ అవసరమైన పరికరాలు, వసతి సౌకర్యాలు తదితర అంశాలపై సంబంధిత కళాశాలల ప్రిన్సిపాళ్లను మంత్రి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమైన పరికరాలు మౌలిక వసతులు, ఇతర సౌకర్యాలను అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. విద్యార్థులు ప్రశాంతమైన ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుకునేలా నర్సింగ్ మెడికల్ కళాశాలల్లో అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఈ నెల 17న సంగారెడ్డి నర్సింగ్ కళాశాల నిర్సింగ్ హాస్టల్ మెడికల్ కళాశాల స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రారంభించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. నీటిపారుదల శాఖ అధికారులతో సింగూరు ప్రాజెక్టు పరిధిలోని కాలువల లైనింగ్ పనులు కట్ట మరమ్మతులు ప్రాజెక్టులోకి వస్తున్న ఇన్ ఫ్లో డెడ్ స్టోరేజ్ సగటు నీటి మట్టం నీటీ నిల్వ సామ ర్థ్యం పూర్తియిన పనులు ఇంకా అవసరమైన నిధులపై మంత్రి సమగ్రంగా సమీక్షించారు. కాలువల లైనింగ్ ,కట్టమరమ్మతు పనుల్లో ఏలాంటి జాప్యం లేకుండా వేగవంతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ పాండు , సబ్ కలెక్టర్ ఉమా హారతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ లలితాదేవి, జిజిహెచ్ సూపరింటెండెం ట్ మురళీకృష్ణ, మెడికల్ నర్సింగ్ కళాశాలల ప్రిన్సిపాళ్లు ఆర్అండ్ బి నీటిపారుదల శాఖల అధికారులు సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీల ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

1000 రోజుల కాంగ్రెస్ పాలనలో

## విద్యార్థులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాలేదు

**ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్**

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి1000 రోజులు పూర్తవుతున్నప్పటికీ ఎన్నికల సమయంలో విద్యార్థులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ విమర్శించారు. విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు, విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, ఉచిత వైఫై, రూ.5లక్షల విద్యా భరోసా కార్డు, బడ్జెట్‌లో విద్యకు 15 శాతం నిధుల కేటాయింపు, ఒకేసారి పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్ బకాయిలను ఒకేసారి విడుదల చేస్తాం అని ప్రకటించిందన్నారు. విద్యాశాఖ బాధ్యతలను స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చూస్తున్నా ఇందులో ఏ ఒక్కటిని కూడ అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు హాస్టళ్లలో ఫుడ్ పాయిజన్ అయి, ఫీజు రీయింబర్స్‌మెంట్ రాలేదని, హాస్టల్లో పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రవేట్ విద్యాసంస్థల ఫీజుల అరికట్టాలని, పాలిటెక్నిక్ విద్యను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయవద్దని విద్యార్థులు రోడ్లపైకి వచ్చి ఉద్యమాలు చేస్తున్నా రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కారం కాక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అయినా ప్రభుత్వం మాత్రం ప్రకటనలకే పరిమితమువతోంది తప్ప హామీల అమలుపై స్పష్టత ఇవ్వడం లేదని విమర్శించారు. 1000 రోజుల పాలన పూరైనా విద్యార్థుల సమస్యలు పరిష్కరం కాకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని,వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి విద్యార్థులకు ఇచ్చిన అన్ని ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను ఒకేసారి విడుదల చేయాలని, రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని, విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను ఏకం చేసి ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు.

## వెయ్యి రోజుల్లో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్

ఆరు గ్యారంటీల పేరుతో చీటింగ్.. 420 హామీల అమలులో విఫలం: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్నా ఎన్నికల హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసి, 420 హామీల అమలులోనూ విఫలమైందని విమర్శించారు. ఉద్యోగులకు పెండింగ్ బిల్లులు, పిఆర్‌సి, డిఎలు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. మహిళలకు నెలకు రూ.2,500, వృద్ధులు, వితంతువులకు రూ.4 వేల పింఛన్ హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. నిరుద్యోగులకు ఏటా రెండు లక్షల ఉద్యోగాలు, రూ.4 వేల భృతి, జాబ్ క్యాలెండర్ హామీలను అమలు చేయలేదన్నారు. విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా, పంట బోనస్ హామీల్లోనూ ప్రభు త్వం విఫలమైందన్నారు. బిసి, ఎస్‌సి, ఎస్‌టిల సంక్షేమ పథకాల విషయంలో నూ హామీలకు, అమలుకు పొంతన లేదన్నారు. తెలంగాణ అమర వీరుల కు టుంబాలు, ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కూడా ప్రభుత్వం విస్మరించిందని కిషన్‌రెడ్డి విమర్శించారు. వెయ్యి రోజుల్లో ఎన్ని హామీలు అమలు చేశారో, ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయో ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** నారాయణగూడలోని బిజెఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026–27 విద్యా సంవత్సరానికి బి.కాం. (ఫైనాన్స్) సబ్జెక్టులో అతిథి అధ్యాపకులుగా పనిచేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కెప్టెన్ ఎం.విజయకుమార్ తెలిపారు.కళాశాల విద్యా కమిషనర్ ఆదేశాల మేరకు ఈ నియామక ప్రక్రియ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత ఉన్న అభ్యర్థులు ఈ నెల 3 వ తేదీ (గురువారం) లోపు కళాశాల కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఎంపిక ప్రక్రియకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఉదయం 10 గంటలకు హాజరు కావాలని ప్రిన్సిపల్ కోరారు.


తెలంగాణ ప్రభుత్వము
రెవెన్యూ (ఎల్ఎ) శాఖ
జిల్లా కలెక్టర్ :: మహబూబ్‌నగర్
ఫారం-VII
డిక్లరేషన్
రూల్-25 యొక్క సబ్ రూల్ (1) మరియు 2013 నాటి యాక్ట్-30 యొక్క సెక్షన్ 19 (1) చూడండి.

No. REV/LAG/0019/2026-G-Section తేదీ: 28.07.2026

మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కింద ఘన్‌పూర్ బ్రాంచ్ కెనాల్‌పై Minor-15R తవ్వకం అనే ప్రజాప్రయోజనం కోసం మహబూబ్‌నగర్ జిల్లా భూత్‌పూర్ మండలం కప్పెట గ్రామంలో మొత్తం విస్తీర్ణం **ఎ.11.17 గుంటల** భూమి అవసరమని తెలంగాణ ప్రభుత్వం / కలెక్టర్‌కు తోచింది.
కాబట్టి మహబూబ్‌నగర్ జిల్లా, భూత్‌పూర్ మండలం, కప్పెట గ్రామంలో పైన పేర్కొన్న ప్రాజెక్ట్ కోసం సేకరించబడుతున్న ప్రామాణిక కొలత ప్రకారం దాదాపు **ఎ.11.17 గుంటల** భూమికి సంబంధించిన పూర్తి వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

గ్రామం : కప్పెట మండల్ : భూత్‌పూర్ జిల్లా : మహబూబ్‌నగర్

| క్ర.నెం. | సర్వే నెం. | మెట్ట/ఐ.డి/మాగాణి | భూమి రకం | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము (ఎ.కరాల్లో) ఎ.గుంటలు | ఆసక్తిగల వ్యక్తి పేరు & చిరునామా | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | నిర్మాణములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 1 | 304 | మెట్ట | పట్టా | 0.20 | M. నాగయ్య S/o కర్రెన్న | 305 | 302 | 301 | 304 | | |
| 2 | 304 | మెట్ట | పట్టా | 0.16 | కర్రెన్న S/o నర్సయ్య | 305 | 302 | 301 | 304 | | |
| 4 | 305 | మెట్ట | పట్టా | 0.04 | కర్రెన్న S/o నర్సయ్య | 306 | 304 | 315 | VB | | |
| 5 | 315 | మెట్ట | పట్టా | 0.28 | బి. పార్వతమ్మ W/o రాములు | 306 | 304 | 315 | VB | | |
| 6 | 315 | మెట్ట | పట్టా | 0.06 | బి. చెన్నయ్య S/o కూర్మయ్య | 306 | 304 | 315 | VB | | |
| 7 | 316 | మెట్ట | పట్టా | 0.20 | బి. నాగయ్య S/o బుచ్చన్న | 320 | 301 | 317 | 315 | | |
| 8 | 316 | మెట్ట | పట్టా | 0.04 | చౌడయ్య S/o చంద్రయ్య | 320 | 301 | 317 | 315 | మర్రి | |
| 9 | 317 | మెట్ట | పట్టా | 0.01 | బి. ఖాదరమ్మ W/o వెంకటయ్య | 319 | 300 | 296 | 316 | | |
| 10 | 317 | మెట్ట | పట్టా | 0.21 | బి. చిన్న చంద్రమ్మ W/o రాములు | 319 | 300 | 296 | 316 | | |
| 11 | 319 | మెట్ట | పట్టా | 0.02 | బి. చిన్న చంద్రమ్మ W/o రాములు | 321 | 317 | 323 | 316 | | |
| 12 | 319 | మెట్ట | పట్టా | 0.15 | బి. బాల్ నాగయ్య S/o కర్రెన్న | 321 | 317 | 323 | 316 | | |
| 13 | 319 | మెట్ట | పట్టా | 0.31 | R. సహదేవ్ S/o రామయ్య | 321 | 317 | 323 | 316 | | |
| 14 | 323 | మెట్ట | పట్టా | 0.01 | బి. బాలస్వామి S/o కర్రెన్న | 322 | 318 | 325 | 319 | ఈత | |
| 15 | 318 | మెట్ట | పట్టా | 0.03 | బి. లక్ష్మ మ్మ W/o శ్రీనివాసులు | | | | | | |
| 16 | 318 | మెట్ట | పట్టా | 0.31 | సౌట శ్రీశైలం S/o పెద్ద మల్లయ్య | | | | | | |
| 17 | 326 | మెట్ట | పట్టా | 0.07 | సౌట చిన్న మల్లయ్య S/o నాగయ్య | 285 | 290 | 288 | 327 | | |
| 18 | 326 | మెట్ట | పట్టా | 1.14 | తూమ్ ప్రభాకర్ రెడ్డి S/o పాండా రెడ్డి | 285 | 290 | 288 | 327 | | |
| 19 | 289 | మెట్ట | పట్టా | 0.23 | కళాసౌధ ఇన్ఫ్రా దేవలపర్లు అన్నమ్ కళ్యాణ్ ద్వారా LLP | 285 | 290 | 288 | 327 | | |
| 20 | 288 | మెట్ట | పట్టా | 0.27 | కళాసౌధ ఇన్ఫ్రా దేవలపర్లు అన్నమ్ కళ్యాణ్ ద్వారా LLP | 286 | 291 | 287 | 289 | | |
| 21 | 287 | మెట్ట | పట్టా | 0.09 1/2 | కళాసౌధ ఇన్ఫ్రా దేవలపర్లు అన్నమ్ కళ్యాణ్ ద్వారా LLP | 287 | VB | 277 | 291 | | |
| 22 | 278 | మెట్ట | పట్టా | 0.27 | కళాసౌధ ఇన్ఫ్రా దేవలపర్లు అన్నమ్ కళ్యాణ్ ద్వారా LLP | 287 | VB | 277 | 291 | | |
| 23 | 279 | మెట్ట | పట్టా | 0.10 | కళాసౌధ ఇన్ఫ్రా దేవలపర్లు అన్నమ్ కళ్యాణ్ ద్వారా LLP | 280 | 277 | 276 | 278 | | |
| 24 | 276 | మెట్ట | పట్టా | 0.13 1/2 | కళాసౌధ ఇన్ఫ్రా దేవలపర్లు అన్నమ్ కళ్యాణ్ ద్వారా LLP | 275 | 265 | 266 | 279 | | |
| 25 | 266 | మెట్ట | పట్టా | 0.29 | కళాసౌధ ఇన్ఫ్రా దేవలపర్లు అన్నమ్ కళ్యాణ్ ద్వారా LLP | 268 | 265 | 264 | 276 | | |
| 26 | 265 | మెట్ట | పట్టా | 0.17 | మారం చంద్రశేఖర్ రెడ్డి S/o కృష్ణా రెడ్డి | 266 | VB | 263 | 277 | | |
| 27 | 264 | మెట్ట | పట్టా | 0.01 | కళాసౌధ ఇన్ఫ్రా దేవలపర్లు అన్నమ్ కళ్యాణ్ ద్వారా LLP | 267 | 263 | 262 | 266 | | బోర్ |
| 28 | 263 | మెట్ట | పట్టా | 0.36 | మారం చంద్రశేఖర్ రెడ్డి S/o కృష్ణా రెడ్డి | 264 | VB | 263 | 265 | | బోర్ |
| | | మొత్తం : 11.17 | | | | | | | | | |

2013నాటి చట్టం నెంబర్ 30లోని సెక్షన్ 15 ప్రకారం ఆసక్తిగల వ్యక్తుల అభ్యంతరాలు విన్న తర్వాత, మరియు తగిన విచారణ జరిపిన అనంతరం, ఈ ప్రకటన చేయబడింది.
భూసేకరణ కారణంగా ఏ కుటుంబాలకూ పునరావాసం కల్పించాల్సిన అవసరం లేదు. సదరు భూమి కింద లేదా ఆ భూమిలోని ఏదైనా నిర్దిష్ట భాగం కింద ఉన్న బొగ్గు, ఇనుప ఖనిజం, స్లేట్ లేదా ఇతర ఖనిజాల గనులు : అయితే భూమిని సేకరిస్తున్న ప్రయోజనం కోసం ప్రాజెక్ట్ నిర్మాణ దశల్లో తవ్వడానికి, తొలగించడానికి లేదా ఉపయోగించడానికి అవసరమైన లేదా అక్కరలేని గనులు మరియు ఖనిజాల భాగాలు దీనికి మినహాయింపు ఇవ్వడమైనది.
భూమి యొక్క ప్రణాళికను మహబూబ్‌నగర్‌లోని ఇరిగేషన్ ప్రాజెక్ట్ యూనిట్-II, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ LA R&R కార్యాలయంలో ఏ పనిదినంలోనైనా పరిశీలించవచ్చు.

సం/- ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ ఎల్ఎ ఆర్&ఆర్ యూనిట్-II, ఇరిగేషన్ ప్రాజెక్టు మహబూబ్‌నగర్
సం/- అదనపు కలెక్టర్ మహబూబ్‌నగర్
సం/- ఖుష్బూ గుప్తా,IAS జిల్లా కలెక్టర్ మహబూబ్‌నగర్
DIPR RO NO. 803/LA/PP/Advt/Pub/2026-27



తెలంగాణ ప్రభుత్వం
సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం, మిషన్ భగీరథ సర్కిల్ :: ఖమ్మం
(ఎస్.సి. బాయ్స్ హాస్టల్ పక్కన, రామాలయం వీధి, ఎన్.ఎస్.పి. క్యాంప్, ఖమ్మం)
టెండర్ నోటీసు నం. 08 to 14/2026-27, తేదీ: 31.08.2026
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం ద్వారా అర్హులైన సివిల్ కాంట్రాక్టర్ల నుండి ఈ క్రింది పనులకు బిడ్లు ఆహ్వానించడమైనది: 1) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో TDWSCL గ్రాంట్ కింద, గోదావరి దుమ్ముగూడెం విభాగం పరిధిలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి ఎలక్ట్రికల్ సబ్-స్టేషన్లు మరియు ట్రాన్స్‌ఫార్మర్ యార్డుల నిర్వహణ (వివిధ ప్రాంతాలలో 5 పనులు); 2) ఖమ్మం జిల్లాలో TDWSCL గ్రాంట్ కింద, వైరా విభాగం పరిధిలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి ఎలక్ట్రికల్ సబ్-స్టేషన్లు మరియు ట్రాన్స్‌ఫార్మర్ యార్డుల నిర్వహణ (వివిధ ప్రాంతాలలో 1 పని - ST వర్గానికి కేటాయించబడింది); మరియు 3) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, టేకులపల్లి మండలం, చింతోనిచెల్క గ్రామ పంచాయతీ పరిధిలోని చింతోనిచెల్క తండా (హ్యాబిటేషన్) వద్ద DMFT గ్రాంట్ కింద 20 KL సామర్థ్యం గల ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయర్ (OHSR) నిర్మాణం (SC వర్గానికి కేటాయించబడింది). టెండర్ షెడ్యూల్ వివరాలు https://tender.telangana.gov.in వెబ్‌సైట్‌లో 07.09.2026 నుండి 21.09.2026 మధ్యాహ్నం 3:00 గంటల వరకు అందుబాటులో ఉంటాయి. బిడ్లు 21.09.2026 సాయంత్రం 4:00 గంటలకు తెరవబడతాయి.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, మిషన్ భగీరథ సర్కిల్, ఖమ్మం
DIPR R.O. No. : 9102-PP/CL/ADVT/2026-27, Date: 02-09-2026



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ : సికింద్రాబాద్ జోన్

| NIT No. | పని పేరు | అంచనా విలువ | బిడ్స్ సమర్పణకు ప్రారంభ తేదీ & సమయం / బిడ్స్ సమర్పణకు ఆఖరి తేదీ & సమయం | ఇఇ పేరు & చిరునామా, సెల్ నెం. |
|---|---|---|---|---|
| టెండర్ నోటీసు నెం. 13/EE-II/ Cir-44/SBZ/ GHMC/2026-27, తేదీ: 01.09.2026 | సివిల్ పనులు : 4 నెం.లు | రూ. 6.38 లక్షలు | 02.09.2026 మ.2.30 గం.ల నుండి 07.09.2026 మ.2.30 గం.ల వరకు | ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ - II, సర్కిల్-44, మెట్టుగూడ. సెల్ నెం. 9704405076 |

మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ @ http://www.tender.telangana.gov.inలో చూడవచ్చు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II, సర్కిల్-44, ఎస్‌బిజెడ్, జిహెచ్‌ఎంసి
DIPR R.O. No. : 9111-PP/CL/ADVT/2026-27, Date: 02-09-2026



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ నెం.28, చార్మినార్ జోన్.
షార్ట్ టెండర్ నోటీసు నెం. 29/EE.Div.NO.28/GHMC/2026-27, తేదీ: 02.09.2026

| NIT No. | పని వివరణ | అంచనా విలువ | బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేదీ / ఆఖరి తేదీ & సమయం | అధికారి పేరు & చిరునామా |
|---|---|---|---|---|
| షార్ట్ టెండర్ నోటీసు నెం. 29/EE.Div. No. 28/GHMC/ 2026-27, తేదీ: 02.09.2026 | నిర్వహణ పనులు: (01) నెం. | రూ. 1.50 లక్షలు | ప్రారంభ తేదీ: 02.09.2026 మ.03.00గం.లకు, స్వీకరణకు ఆఖరి తేదీ & సమయం: 03.09.2026 మ.03.00గం.ల వరకు | శ్రీమతి ఆర్.ఇందిరా బాయి, సెల్ నెం. 9963025505 |

పనుల వివరాల కాపీ జత చేయబడినది.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-28, సిఆర్‌జెడ్, జిహెచ్‌ఎంసి
DIPR R.O. No. : 9178-PP/CL/ADVT/2026-27, Date: 02-09-2026



కులీ కుతుబ్ షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ

| NIT No. | పని పేరు | బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేదీ / ఆఖరి తేదీ & సమయం | అధికారి పేరు & చిరునామా |
|---|---|---|---|
| టెండర్ నోటీసు నెం. 17/CE/ QQSUDA/ 2026 | "హైదరాబాద్‌లోని ఓల్డ్ సిటీలో హెరిటేజ్ విలువలకు సంబంధించిన (8) నంబర్ల గేట్‌వేలు / కమాన్ల పునరుద్ధరణ మరియు పునరుద్ధరణ పనుల కోసం DPR తయారీకి సంబంధించిన కన్సల్టెన్సీ సేవలు. 1. రాణి గంజ్ కమాన్, 2. షేక్ ఫైజ్ కమాన్, 3. చత్తా బజార్ కమాన్, 4. దేవాన్ దేవ్‌డీ కమాన్, 5. దేవాన్ దేవ్‌డీ కమాన్-II, 6. డబీర్‌పురా కమాన్, 7. హుస్సేనీ ఆలం కమాన్, మరియు 8. హష్మత్ గంజ్ కమాన్ గేట్" | 1. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ: 04.09.2026 మ.3.30గం.లకు, 2. డౌన్‌లోడ్ ఆఖరి తేదీ: 18.09.2026 మ.3.30గం.ల వరకు, 3. బిడ్స్ స్వీకరణకు ఆఖరి తేదీ & సమయం: 18.09.2026 సా.4.00గం.ల వరకు, 4. ప్రైస్ బిడ్ ప్రారంభ తేదీ: 18.09.2026 సా.4.30గం.లకు. | శ్రీ బి.గోపాల్, CE, QQSUDA, దారుల్‌షిఫా, హైదరాబాద్. సెల్ నెం. 9121240341, 9494462121 |

మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ @ www.tender.eprocurement.gov.inలో చూడవచ్చు.
సం/- చీఫ్ ఇంజనీర్, QQSUDA
DIPR R.O. No. : 9141-PP/CL/ADVT/2026-27, Date: 02-09-2026



## కెసిఆర్ వెంటనే రాజీనామా చేయాలి

### నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలను హన్మంత రెడ్డి

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** ప్రతిపక్ష నేత కెసిఆర్ వెంటనే రాజీనామా చేయాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలను హన్మంత రెడ్డి డిమాండ్ చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతిపక్ష నేతగా ప్రజల తరఫున నిలబడటంలో విఫలమైన కెసిఆర్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిజాంపేట్ సర్కిల్‌లో నిరసన ర్యాలీ నిర్వహించారు. బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున ద్విచక్ర వాహనాల ర్యాలీతో నిజాంపేట్‌కి చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హన్మంత రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రశ్నించాల్సిన ప్రతిపక్షం తన బాధ్యతను నిర్వర్తించడంలో కెసిఆర్ విఫలమయ్యారని, తక్షణమే కెసిఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సర్కిల్ అధ్యక్షులు కొలను రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొలను జీవన్ రెడ్డి, హరియా నాయక్, రాంచందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రోగులకు అందుబాటులో ఉండాలి

### డిఎంహెచ్ఓ డాక్టర్ ఆనంద్

**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి :** చికిత్సల కోసం వచ్చే రోగులకు అందుబాటులో ఉంటూ అవసరమైన వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయటం, అనంతరం చికిత్సకు సంబంధించి మందులను ఇవ్వటంలో వైద్యులు, వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా, సేవానిరతితో విధులు నిర్వహించాలని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి (డిఎంహెచ్ఓ) డాక్టర్ ఆనంద్ సూచించారు. బుధవారం ఆయన కుషాయిగూడలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి అక్కడ ఉన్న రోగులకు స్వయంగా వైద్యం అందించారు. రోగులను ఆత్మీయంగా పలుకరిస్తూ ధైర్యాన్ని, నమ్మకాన్ని కలిగిస్తూ వైద్యం అందించాలన్నారు. అనంతరం అక్కడికి రోగులు, మందులు, వ్యాధి నిర్ధారణ పరీక్షలకు సంబంధించి రికార్డులను పరిశీలించారు. సమీప ప్రాంతాల నుండి ఎక్కువ మంది రోగులు వచ్చే విధంగా ప్రజలకు నమ్మకం కలిగించాలన్నారు. ఎప్పటికప్పుడు అవసరమైన మందులను ఉండే విధంగా తెప్పించుకోవటం, ఎక్స్పైరీ డేట్ పరిశీలిస్తుండటం, మధుమేహం, బిపిలాంటి వ్యాధులకు సంబంధించి ప్రతి నెలా మందులను ఇచ్చే విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు.

## వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

### కొలను హన్మంత రెడ్డి

**ప్రజాపక్షం/ నిజాంపేట్ :** స్వర్గీయ వైఎస్సార్ సేవలు చిరస్మరణీయమని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలను హన్మంత రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ సర్కిల్ ప్రగతినగర్ కమాన్ వద్ద స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలను హన్మంత రెడ్డి, సర్కిల్ కాంగ్రెస్ అధ్యక్షులు కొలను రాజశేఖర్ రెడ్డిలు విచ్చేసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలకు చేసిన సేవలు, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి స్మరించుకున్నారు. నిరుపేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా వైఎస్సార్ నిలిచిపోయారని అన్నారు. ఆయన చూపిన బాట లో ప్రతిఒక్కరు పయనించాలని సూచించా రు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## వెయ్యి రోజుల పాలనపై భారీ ధర్నా

**ప్రజాపక్షం/చర్లపల్లి:**కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన వైఫల్యాలు, అమలు కాని హామీలు, ప్రజలను మోసం చేస్తున్నారని మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లా రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలన వైఫల్యాలపై బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘట్‌కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ పరిధిలోని రాంపల్లి చౌరస్తాలో 420 ఫీట్ల బ్యానర్‌తో భారీ ధర్నా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ నిరంత రం ప్రజల పక్షాన పోరాడుతుందని, ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.





## స్వదేశం, స్వధర్మం, పరిరక్షణకై పిలుపు

**ప్రజాపక్షం/చర్లపల్లి:** సెప్టెంబర్ 5న నిర్వహించనున్న ధర్మ రక్షణ సభను విజయవంతం చేయాలని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ నియోజకవర్గ కన్వీనర్ ఏనుగు రాజిరెడ్డి పిలుపునిచ్చారు. 5న నియోజకవర్గ పరిధిలోని గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్లు, సభ్యులతో కలిసి సర్వ సన్నాహక కమిటీ సభ్యులతో కలసి గోడ పత్రాన్ని ఆవిష్కరించారు. స్వదేశం, స్వధర్మం శ్వాస సంస్కృతి పరిరక్షణకై గణేష్ సేన భాగ్యనగర్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ సభను విజయవంతం చేసే క్రమంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల కన్వీనర్లు పాల్గొన్నారు.

### మిలటరీ ఆయుధాల చోరీ కేసు...

# పోలీసుల అదుపులో నలుగురు

### రంగంలోకి మిలటరీ ఇంటెలిజెన్స్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** బొల్లారం మద్రాస్ రెజిమెంట్ ఆర్మీ ఆయుధాగారం నుంచి అత్యాధునిక ఆయుధాలు, మందుగుండు సామగ్రి చోరీ కేసు దర్యాప్తు మరింత వేగవంతమైంది. మల్కాజిగిరి ఎస్ఓటి పోలీసులు ఈ కేసులో నలుగురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. అదుపులో ఉన్న వారిలో అగ్నివీర్ పథకం కింద నియమితులైన సిబ్బందితో పాటు సివిలియన్ సిబ్బంది కూడా ఉన్నట్లు తెలిసింది. చోరీ వ్యవహారంపై మిలటరీ ఇంటెలిజెన్స్ కూడా దర్యాప్తులోకి దిగింది. మల్కాజిగిరి పోలీసులు, ఆర్మీ అధికారులు, మిలటరీ ఇంటెలిజెన్స్ కలిసి బహుముఖ దర్యాప్తు చేపట్టారు. ఆయుధాగారానికి ఎవరెవరు ప్రవేశించారు? చివరిసారిగా ఆయుధాలను ఎప్పుడు లెక్కించారు? సిసి కెమెరాల పరిస్థితి ఏమిటి? అనే అంశాలపై ఆరా తీస్తున్నారు. ఎఫ్ఐఆర్ వివరాల ప్రకారం ఐదు అసాల్ట్ రైఫిళ్లు, ఏడు పిస్టళ్లు, 21 మ్యాగజైన్లు, మందుగుండు సామగ్రి, ఒక పాసివ్ నైట్‌విజన్ బైనాక్యులర్ చోరీకి గురైనట్లు పేర్కొన్నారు. ఇందులో నాలుగు ఎకె203 రైఫిళ్లు, ఒక ఇన్సాస్, ఆరు 9ఎంఎం ఆటో పిస్టళ్లు, ఒక 6.35 బోర్ సివిలియన్ పిస్టల్ ఉన్నాయి. ఆర్మీ అధికారులు ఆగస్టు 30 సాయంత్రం 6 గంటలకు ఆయుధాలు, మందుగుండు సామగ్రిని చివరిసారిగా భౌతికంగా లెక్కించారు. అప్పటికి అన్నీ ఉన్నట్లు నమోదైంది. ఆగస్టు 31 ఉదయం సుమారు 7.50 గంటలకు కోత్, బెటాలియన్ మ్యాగజైన్ తెరిచినప్పుడు తాళాలు, పెట్టెలు పగులగొట్టిన స్థితిలో కనిపించడంతో చోరీ వెలుగులోకి వచ్చింది. అత్యంత భద్రత కలిగిన ఆర్మీ ప్రాంగణంలోకి సాధారణ వ్యక్తులకు ప్రవేశం లేకపోవడంతో అంతర్గత వ్యక్తుల ప్రమేయంపై పోలీసులు, ఆర్మీ అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆయుధాగారానికి అనుమతితో వెళ్లే సిబ్బందిని గుర్తిం చి విచారిస్తున్నారు. సిసిటివి ఫుటేజీ, ప్రవేశ రికార్డులు, ఆయుధాల జారీ-స్వీకరణ రిజిస్టర్లను పరిశీలిస్తున్నారు. బొల్లారం పోలీసులు బిఎన్ఎస్ సెక్షన్లు 331(4), 305 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. చోరీకి గురైన ఆయుధాలు, మందుగుండు సామగ్రిని త్వరగా స్వాధీనం చేసుకోవడంతో పాటు, ఘటన వెనుక పెద్ద కుట్ర ఏమైనా ఉందా అన్న కోణంలోనూ దర్యాప్తు కొనసాగుతోంది.

**స్పందించిన రక్షణ శాఖ మంత్రి...**

మిలటరీ ఆయుధాల చోరీ ఘటనపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ స్పందించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, రాజ్‌నాథ్‌సింగ్ మధ్య ఆయుధాల చోరీ ఘటనపై చర్చ జరిగినట్లు తెలిసింది. రాష్ట్ర హోంమంత్రి పదవి కూడా రేవంత్‌రెడ్డికే ఉండడంతో చోరీ ఘటనపై రాజ్‌నాథ్‌సింగ్‌కు వివరించినట్లు సమాచారం. కేసును త్వరలో చేధించి, నిందితులను త్వరగా పట్టుకుంటామని చెప్పినట్లు తెలిసింది.

## సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్త బంద్

### తెలంగాణా రాష్ట్ర రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

**ప్రజాపక్షం/ఉప్పల్ :** రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించటంలో ప్రభుత్వం ముందుకు రావాలని, లేని పక్షంలో తమ ఆందోళనలను ఉధృతం చేస్తామని తెలంగాణా రాష్ట్ర రైస మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హెచ్చరించింది. బుధవారం ఉప్పల్ భగాయత్‌లో అసోసియేషన్ అధ్యక్షుడు పాడి గణపతిరెడ్డి అధ్యక్షతన రాష్ట్ర స్థాయి సాధారణ సర్వసభ్య సమావేశంలో తమ కార్యాచరణను రూపొందించారు. అనంతరం గణపతిరెడ్డి మాట్లాడుతూ గతంలో తమ సమస్యల విషయమై ప్రభుత్వానికి విన్నవించినా ఎలాంటి స్పందన కనపడలేదన్నారు. వారం రోజుల్లో ఇందిరా పార్కు వద్ద ధర్నా నిర్వహించి అప్పటికీ స్పందన కనపడకపోతే రాష్ట్రవ్యాప్తంగా రైస్ మిల్లులను ఈ నెల 11 నుండి మూసివేసి బంద్ పాటిస్తామన్నారు. మిల్లర్లపై విజిలెన్సు దాడులు, కేసులను నిలిపి వేయాలని, రికవరీ విధానాన్ని క్రమపద్ధతిలో రూపొందించాలని, అవుట్ టర్న్ రేషియో టెస్ట్ మిల్లింగ్ విధానాన్ని అమలు చేయాలని, టెస్ట్ మిల్లింగ్ ద్వారా ఎంత అవుట్ టర్న్ వస్తుందో దాని ఆధారంగా బియ్యం సరఫరా, లెక్కలు ఉండే లా ఒప్పంద విధానాన్ని రూపొందించాలన్నారు. ఖరీఫ్ ధాన్యాన్ని రా రైస్ మిల్లర్లకు, రబీ ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ మిల్లర్లకు కేటాయించాలని డిమాండ్ చేసారు.






## నోటీసులు అందుకున్న ఓటర్లు ఆందోళన చెందొద్దు

**ప్రజాపక్షం/నవాబుపేట్:**ఎస్ఐఆర్‌లో భాగంగా నోటీసులు జారీ అయినంత మాత్రాన ఓటు హక్కు కోల్పోయినట్లు కాదని మైతఫ్ ఖాన్ గూడ గ్రామ సర్పంచ్ దుర్గయ్య స్పష్టం చేశారు. బుధవారం గ్రామ సర్పంచ్ దుర్గయ్య ఆధ్వర్యంలో ఎస్ఐఆర్‌పై గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 93 మంది ఓటర్లకు సవరణ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. నోటీసులు అందుకున్న ఓటర్లు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వెంటనే సంబంధిత బిఎల్ఓ లను సంప్రదించి అవసరమైన ఫారాలు, ఆధారాలు సమర్పించి వివరాలను సరిచేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, బీఎల్ఓలు, బీఎల్ఎలు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్–బిఆర్ఎస్ శ్రేణుల మధ్య తీవ్ర ఘర్షణ

### రణరంగంగా మారిన అంబేద్కర్ చౌరస్తా

**ప్రజాపక్షం/జవహర్‌నగర్ :** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కీసర సర్కిల్ పరిధిలోని జవహర్‌నగర్ డివిజన్‌లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. అంబేద్కర్ చౌరస్తా వేదికగా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు పరస్పరం ఘర్షణకు దిగడంతో ఆ ప్రాంతంలో యుద్ధ వాతావరణం కనిపించింది.



**ఘటన నేపథ్యం**

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 1000 రోజుల పాలన అంతా అబద్ధాల మయమని, ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 (మోసపూరి) హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బిఆర్ఎస్ శ్రేణులు నిరసన చేపట్టాయి. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలకు బాకీ కార్డులు పంచుతూ, బ్యానర్లతో అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేస్తున్నారు. అదే సమయంలో, దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకుని నివాళులర్పించేందుకు కాంగ్రెస్ శ్రేణులు భారీగా అక్కడకు చేరుకున్నాయి.

**బాహాబాహీకి దిగిన ఇరువర్గాలు**

ఒకే ప్రాంతంలో రెండు పార్టీల శ్రేణులు పెద్ద ఎత్తున మోహరించడంతో వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. పరస్పరం పోటీపోటీగా నినాదాలు చేసుకుంటూ ఇరుపక్షాల నాయకులు వాగ్వాదానికి దిగారు. 'మీ పాలనలోనే తీవ్ర అవినీతి జరిగిందంటే.. మీ హయాంలోనే పెద్ద ఎత్తున కుంభకోణాలు జరిగాయి' అని ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ బాహాబాహీకి దిగారు. ప్రమాదకరంగా మారుతున్న పరిస్థితులను గమనించిన పోలీసులు ఇరువర్గాలకు సర్దిచెప్పేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఇరు వర్గాలు పట్టు వీడకపోవడంతో ఉన్నతాధికారుల సమాచారంతో పోలీసులను రప్పించారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసు సిబ్బంది ఇరువర్గాల కార్యకర్తలను చెదరగొట్టారు.

**ప్రజల ఆందోళన :** రాజకీయ లబ్ధి కోసం అధికార, ప్రతిపక్ష పార్టీలు రోడ్డెక్కి గొడవలకు దిగడంపై జవహర్‌నగర్ ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా ప్రజా సంక్షేమం, ప్రాంతీయ అభివృద్ధిపై దృష్టి సారించాలి తప్ప, ఇలాంటి గొడవలతో శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం సరికాదని స్థానికులు వాపోతున్నారు.

## 420మోసాలపై 420 అడుగుల ప్లెక్సీతో ర్యాలీ

**ప్రజాపక్షం/పరిగి:**పట్టణంలోని కాంగ్రెస్ వేయి రోజుల విఫల పాలనపై 420మోసాలపై 420 అడుగుల ప్లెక్సీతో మాజీ ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి అధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు ప్రజలకు తీరని అన్యాయం చేశారంటు కరపత్రాలను ప్రజలకు పంచతూ పరిగి పట్టణంలె అమరవీరుల చౌరస్తా నుండి అంబేద్కర్ విగ్రహం వారకు ర్యాలీ చేపట్టారు. ఈసందర్భంగాఅయన మాట్లాడుతూ వేయ్యరోజుల కాంగ్రెస్ పాలన వైపల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతునే ఉంటం అన్నారు. ప్రజల తరపున నిరసన తెలుపుతున్న మమ్మల్ని అక్రమ అరెస్టులతో అడ్డుకోలేరన్నారు. వెయ్యి రోజులుగా రాష్టంలో జరుగుతున్న అరాచకాలపై ప్రజల ముందు ఉంచుతమన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో బాండ్ పేపర్ రాసిచ్చి , వంద రోజుల్లో అమలు చేస్తామని పూర్తిగా విపలమైందన్నారు. కేసిఆర్ తెలంగాణ రాష్టాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన ఉంచితే రేవంత్‌రెడ్డి అట్టడుగు స్థాయికి తీసుకొని వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్లు, కౌన్సిలర్లు , మండల సర్పంచులు పార్టీ నాయకులు తదితరులు పాల్గోన్నారు.



## హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### శాంతియుత నిరసన ర్యాలీలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**ప్రజాపక్షం/వికారాబాద్ :** హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం, ప్రజలను మభ్యపెడుతున్నారంటూ బిఆర్ఎస్ ధ్వజం, వికారాబాద్‌లో సమరభేరీ, ఆరు గ్యారంటీల అమలుపై నిలదీత జిల్లా కేంద్రంలో శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. బిఆర్ఎస్ రాష్ట వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే ఆనంద్ అధ్వర్యంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా నిర్వహించిన ర్యాలీలో బిఆర్ఎస్ రాష్ట ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఎన్ని కల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్‌మెంబర్ శుభప్రద్‌పటేల్, గోపాల్, కడియల వేణుగోపాల్, వేణుగోపాల్‌రెడ్డి, పార్టీ నాయకులు , మహిళలు, పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ నిరసనలు

**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి/ ఉప్పల్/బోడుప్పల్ :** రాష్ట్ర ప్రభుత్వం 1000 రోజుల పాలనలో హామీలను నెరవేర్చటంలో ప్రజలను నిలువెత్తునా వంచించిందంటూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ నాయకులు, పార్టీ శ్రేణులు రోడ్డెక్కి నిరసనలు, ర్యాలీలతో హోరెత్తించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కాంగ్రెస్ హామీల అమలుపై బాకీ కార్డులను ఒటింటికి పంపిణీ చేసారు. ఉప్పల్, మల్కాజిగిరి, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ప్రజా ప్రతినిధులతో పాటు మహిళలతో సహా పెద్ద సంఖ్యలో కార్యకర్తలు కాంగ్రెస్ వ్యతిరేక ఫ్లెక్సీలు, బ్యానర్లు, ప్లేకార్డులతో ప్రధాన రహదారి కూడళ్ల వద్ద పాల్గొనటంతో పలు ప్రాంతాల్లో వాహన రాకపోకలకు అంతరాయం తలెత్తింది. వద్దురా నాయనా కాంగ్రెస్ పాలన, ఇదేమి రాజ్యం...దొంగల రాజ్యం, దోపిడీ రాజ్యం అంటూ నినదించా రు. సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసిందంటూ ప్రజా ప్రతినిధులు ధ్వజమెత్తారు.

## ఉపాధి పోర్టల్‌లో నిరుద్యోగ యువత పేర్లు నమోదు చేసుకోవాలి

**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి:** నిరుద్యోగులకు ఉపాధి కల్పించే వీలుగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన యువతీయువకులు తప్పని సరిగా తెలంగాణా ఉపాధి పోర్టల్‌లో తమ పూర్తి వివరాలను నమోదు చేసుకోవాలని జిల్లా ఉపాధి కార్యాలయాధికారి రాధిక సూచించారు.పారిశ్రామిక జిల్లాగా రూపొందిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో అనేక పరిశ్రమలు, ఐటి సంస్థలు, లాజిస్టిక్, తయారీ రంగాల్లో పలు ఉద్యోగావకాశాలు ఉంటాయన్నారు. వీటన్నింటిని క్రోడీకరించి తమ శాఖ పర్యవేక్షణలో సరైన రీతిలో ఉద్యోగాలు కల్పిస్తున్నామన్నారు. పోర్టల్‌లో తమ వివరాలు నమోదు చేసుకొని ఉపాధి కార్డులను పొందాలన్నారు. ఈ విధంగా నమో దు చేసుకొన్న యువతకు పలు రంగాల్లో అవసరమైన నైపుణ్యాభివృద్ధి శిక్షణ, అవగాహన కార్యక్రమాలు సైతం నిర్వహిస్తున్నామన్నారు. దీంతో పాటు నిరుద్యోగులకు స్థానిక ఉద్యోగ నియామకాలతో పాటు విదేశీ ఉద్యోగ అవకాశాలను సైతం అందుబాటులోకి తెచ్చేందుకు తెలంగాణా ఓవర్సీస్ మ్యాన్‌పవర్ సంస్థ ద్వారా సమాచారం అందిస్తూ నియామక ప్రక్రియకు తమ శాఖ తోడ్పడుతుందన్నారు.www.employment.telangana.gov.in పోర్టల్‌లో job seekers లాగిన్ అయిన అనంతరం విద్యార్హతలు, ఆధార్, నివాస తదితర ధృవపత్రాలతో పాటు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు.



## చెరువులను సందర్శించిన డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకటమణి కరణ్

**ప్రజాపక్షం/దుండిగల్ :** గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా డిప్యూటీ కమిషనర్ డాక్టర్ వెంకట మణి కరణ్ గణేష్ నిమజ్జనం నిర్వహించే వివిధ చెరువులను నేరుగా సందర్శించి, క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించారు. ఈ పర్యటనలో బౌరంపేట్ పెద్ద చెరువు, దుండిగల్ పెద్ద చెరువు, గాగిలాపూర్ కోతినార్ చెరువు, శంభీపూర్ పాతిక్ చెరువు మరియు పోచంపల్లి కుడికుంట చెరువులను ఆయన పరిశీలించారు. నిమజ్జన ఊరేగింపులు సాగే రూట్లను, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చెరువుల వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లను, భద్రతా పరిస్థితులను నిశితంగా పరిశీలించి సంబంధిత అధికారులకు తగు సూచనలు మరియు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి దుండిగల్ సర్కిల్ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి, సర్కిల్ ప్రధాన కార్యదర్శి తురాయి భాను గౌడ్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యం, డిప్యూటీ ఇంజనీర్ పాపయ్య, అసిస్టెంట్ ఇంజనీర్లు సురేందర్ నాయక్, అశోక్ కుమార్, దుండిగల్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బాల్ రెడ్డి మరియు ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు పాల్గొన్నారు.



## ఘనంగా పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/చర్లపల్లి:** ప్రముఖ నటుడు, ఏపి డిప్యూటీ సిఎం పవర్ స్టార్ పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాగారం డివిజన్ పరిధిలో బిజెపి నాయకులు, అభిమానుల సమక్షంలో కేక్ కట్‌చేసి వేడుకలను నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మేడ్చల్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి సురేష్, పోతంశెల్లి వెంకటేశ్వరరావు, వెంకటేశ్వర్ పటేల్, మహిళలు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

**కూకట్‌పల్లిలో :** కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కెపిహెచ్‌బి కాలనీ 5వ ఫేజ్ లోని జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ జాయినింగ్ కమిటీ సభ్యుడు, కూకట్‌పల్లి నియోజకవర్గానికి పోటీ చేసిన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో జనసైనికుల సమక్షంలో కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్‌కు జన్మదిన వేడుకలు తెలిపా రు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం గోపాల్‌నగర్‌లో యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొని, అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. తెలంగాణలో జనసేన పార్టీ క్రమం గా బలపడుతోందని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ పాలనా ఆశయాలు, జనసేన పార్టీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై పాలక, ప్రతిపక్ష పార్టీకలు చెందిన పలువురు నాయకులు జనసేన వైపు చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, వపన్ కళ్యాణ్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






## ఆర్కాతలలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**ప్రజాపక్షం/నవాబుపేట్ :** నవాబుపేట్ మండలంలోని ఆర్కాతల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గంజాయి రేణుక రాములు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం అందించే రేషన్ సరుకులు మరింత పారదర్శకంగా అందే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శివలీల భాగయ్య, వార్డుసభ్యులు, పంచాయతీ కార్యదర్శి స్వప్న, గ్రామ నాయకులు, పెద్దలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌కు ఘన నివాళి... సంక్షేమ పాలనపై నేతల ఉద్ఘాటన

**ప్రజాపక్షం/ఘట్‌కేసర్ :** కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా పోచారం డివిజన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నారపల్లి పార్టీ కార్యాలయం వద్ద జెండావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల కృష్ణారెడ్డి.డివిజన్ అధ్యక్షుడు కర్రే రాజేష్ జెండాను ఆవిష్కరించారు. ప్రజా సంక్షేమం,అభివృద్ధి మామీల అమలే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని కర్రే రాజేష్ పేర్కొన్నారు.కార్యక్రమంలో కర్రే జంగమ్మ,సింగిరెడ్డి శివనాసిరెడ్డి. సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, భోజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వివాహం పేరిట వంచన- బిఆర్ఎస్ నేతపై అట్రాసిటీ కేసు

**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి :** వివాహం చేసుకొంటానని నమ్మించి వంచించమే కాక నిలదీస్తే కులం పేరిట దూషించాడంటూ ఓ మహిళ ఫిర్యాదుతో బిఆర్ఎస్ నేతపై నేరేడ్‌మెట్ పోలీసులు కేసు నమోదు చేసారు. బిఆర్ఎస్ నేత జక్కుల కిరణ్ కుమార్ తనకు పెళ్లయిందన్న విషయాన్ని దాచిపెట్టి సన్నిహితంగా ఉన్నాడని, వ్యాపారంలో తనకు వాటా ఇస్తానని చెప్పి రూ. 30 లక్షలు తీసుకొన్నాడని బాధిత మహిళ ఫిర్యాదులో పేర్కొంది. అతడి మోసం తెలియటంతో నిలదీసి తానిచ్చిన డబ్బులు అడిగితే తీవ్రంగా దూషించాడని ఆవేదన వ్యక్తం చేసింది. దీంతో పాటు తన కుమారుడిపై దాడి చేసి భౌతిక దాడికి పాల్పడ్డాడని,తన ఫొటోలను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పెట్టాడంటూ బాధిత మహిళ ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొన్న పోలీసులు పలు సెక్షన్లతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## గురుకులంలో విద్యార్థిని ఆత్మహత్య

### మృతిపై అనుమానాలు వ్యక్తంచేస్తున్న కుటుంబ సభ్యులు



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** గురుకుల పాఠశాలలో ఇంటర్ విద్యార్థినీ ఆత్మహత్య చేసుకున్న సంఘటన తీవ్ర విషాదం నింపింది. బుధవారం ఫరూఖ్‌నగర్ మండలం కమ్మదనం గ్రామ సమీపంలో గురుకుల పాఠశాలలో ఈ సంఘటన చోటు చేసుకుంది. షాద్‌నగర్ ఎస్ఐ సైదులు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కమ్మదనం ప్రభుత్వ గురుకుల పాఠశాలలో బుధవారం ఇంటర్మీడియట్ చదువుతున్న మూడావత్ అశ్విని (17) క్లాస్ రూమ్‌లోని సిలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. విషయాన్ని గమనించిన పాఠశాల సిబ్బంది హుటాహుటిన షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించగా అక్కడి నుండి ఓ ప్రైవేట్ కారులో పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందిందని నిర్ధారించారు. దాంతో విద్యార్థినీ మృతదేహాన్ని కారులోనే హైద్రాబాద్‌లోని ఉస్మానియా వైద్యశాలకు తరలించినట్లు షాద్‌నగర్ ఎస్ఐ సైదులు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతి చెందిన విద్యార్థినీ తల్లిదండ్రులు సమాచారం ఇవ్వకపోవడం, వారు రాకముందే మృతదేహం తరలింపుపై అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**ప్రజాపక్షం/కడ్తాల్:** ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. బుధవారం కడ్తాల్ పట్టణంలోని రచ్చబండ వద్ద నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతికుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటానన్నారు. కడ్తాల్ మండలంతో పాటు కల్వకుర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే తన లక్ష్యమని కశిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిశుభ్రతతోనే వ్యాధుల నియంత్రణ



**ప్రజాపక్షం/కొందుర్గు:** పరిసరాల పరిశుభ్రతతోనే సీజనల్ వ్యాధులను నియంత్రించేందుకు అవకాశం ఉంటుందని అయోధ్యపూర్ తండా సర్పంచ్ గోపాల్‌నాయక్ అన్నారు. బుధవారం కొందుర్గు మండల పరిధిలోని అయోధ్యపూర్ తండా పంచాయతీలో సర్పంచ్ గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ సభను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, సర్పంచ్ జర్పుల గోపాల్ నాయక్, ఉప సర్పంచ్ బుజ్జి నర్సింహులు, కేతావత్ పద్మ, సుఖారాం, గ్యాని, జరుపుల గోపాల్, హరియాతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాఠశాల భవనం మంజూరు చేయండి



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** ఎమ్మెల్యే గారు మాకు పాఠశాల భవనం మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంచాక జాతుల విద్యార్థులు మొరపెట్టుకున్నారు. బుధవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ పరిధిలోని 7వ వార్డులో ఉన్న సంచార జాతుల విద్యార్థులు సుమారు 40మంది వచ్చి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు వినతిపత్రం అందించారు. ఇందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పందిస్తూ పాఠశాల భవనం నిర్మించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ కరుణాకర్, ఎంఇఓ మనోహర్, లింగారెడ్డిగూడ ఉప సర్పంచ్ ఎర్రోళ్ల అశోక్‌లు ఉన్నారు.

## భూసమస్యల పరిష్కారానికే రీసర్వే



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** రంగారెడ్డి జిల్లాలో ఉన్న భూముల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం రీ సర్వేలు చేపట్టడం జరుగుతుందని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) చంద్రారెడ్డి వివరించారు. బుధవారం షాద్‌నగర్ ఆర్‌డిఓ ఆఫీస్‌లో డివిజన్ స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ భూ సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు పారదర్శకంగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. సమావేశంలో షాద్‌నగర్ ఆర్‌డిఓ సరిత, ఫరూఖ్‌నగర్ తహాశీల్దార్ నాగయ్యతోపాటు ఏడి సర్వేయర్, వివిధ మండలాల తహాశీల్దార్లు, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## వ్యాధుల నియంత్రణకే టీకాలు

**ప్రజాపక్షం/కొత్తూరు:** మూగజీవాలకు వచ్చే వ్యాధులను నియంత్రించేందుకే టీకాలను వేయడం జరుగుతుందని పశువైద్యాధికారి డాక్టర్ సుధాకర్ తెలిపారు. బుధవారం కొత్తూరు మండల పరిధిలోని రెడ్డిపాలెం, పెద్దగుట్ట తండా, మక్తగూడ గ్రామాల్లో డాక్టర్ పద్మిని ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు (మూగజీవాలకు) టీకాలు వేశారు. కార్యక్రమంలో పశువైద్యాధికారిని డాక్టర్ పద్మిని, కొత్తూరు మండంలోని పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సొంతింటి కల నెరవేర్చాలన్నదే లక్ష్యం

**ప్రజాపక్షం/కేశంపేట:** పేదోడి సొంతింటి కలను నేరవేర్చాలన్నదే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనుమగల్ల రమేష్ అన్నారు. బుధవారం కేశంపేట మండల పరిధిలోని పాటిగడ్డలో నిరుపేద కుటుంబానికి చెందిన పాపకంటి శిరీష శేఖర్ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ అకిల్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ శ్రీధర్‌రెడ్డి, నిర్ధవెల్లి సర్పంచ్ భాస్కర్ గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ రావుల పెంటయ్య పాల్గొన్నారు.

# పకడ్బందీగా, పారదర్శకంగా హియరింగ్ ప్రక్రియ

### రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి.సుదర్శన్ రెడ్డి



**ప్రజాపక్షం/రంగారెడ్డి:** హియరింగ్ ప్రక్రియను నిబంధనల మేరకు పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి.సుదర్శన్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్) నోటీసుల హియరింగ్ ప్రక్రియలో భాగంగా రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని బండ్లగూడ, హైదర్‌షాకోట్, శివరాంపల్లి ప్రాంతాలను ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణరెడ్డితో కలిసి పరిశీలించారు. జిల్లాలో దరఖాస్తుల ధృవీకరణ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, హియరింగ్‌కు హాజరయ్యే అభ్యర్థుల వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి, అవసరమైన ఆధారాలను ధృవీకరించిన అనంతరం మాత్రమే తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు. అర్హత కలిగిన ఓటర్ల వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా ప్రక్రియను పూర్తి చేసేందుకు తగినంత మంది సిబ్బందిని నియమించి, రోజువారీ లక్ష్యాలు, ప్రామాణిక విధానాలు, సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో పనులను కొనసాగించాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణరెడ్డి శేరిలింగంపల్లి జోన్‌లో నిర్వహిస్తున్న సర్ హియరింగ్ ప్రక్రియను పరిశీలించారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ అమిత్, ఇఆర్ ఒలు, ఎఇఆర్ఒ పాల్గొన్నారు.

### హియరింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### కలెక్టర్ నారాయణ రెడ్డి

నోటీసు అందుకున్న ప్రతి వ్యక్తి సెప్టెంబర్ 5,6 తేదీల్లో నిర్వహించే మెగా హియరింగ్‌ను సద్వినియోగం చేసుకుని, సర్ ప్రక్రియకు అవసరమైన సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. బుధవారం రంగారెడ్డి జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియపై సంబందిత అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హియరింగ్‌కు హాజరయ్యే వారు తప్పనిసరిగా గుర్తింపు పత్రాలు తీసుకురావాలని సూచించారు.

## రీ సర్వే పనులు పూర్తిచేయాలి

### చేవెళ్ల ఆర్‌డిఒ పార్థసింహరెడ్డి



**ప్రజాపక్షం/షాబాద్:** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చెప్పటిన రీ సర్వే పనులను త్వరగా పూర్తి చేయాలని సర్వే అధికారులను చేవెళ్ల ఆర్‌డిఒ పార్ధసింహ రెడ్డి అధికారులను ఆధేశించారు. బుధవారం షాబాద్ మండల పరిధిలోని తిర్మాలపూర్ గ్రామంలో రీసర్వే పనులను పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఖాస్తులో ఉన్నవారి పూర్తి వివరాలు రీ సర్వేలో రికార్డు చేయాలని తెలిపారు. రైతులకు రెవెన్యూ రికార్డు, కాస్తు కాలంలో రికార్డు కల్గిన రైతుల జాబితా తయారు చేయాలని వివరించారు. రైతుల సమస్యలు ఉంటే తహసీల్దార్‌కు సమాచారం ఇవ్వాలన్నారు.

## మైనారిటీ మహిళల సంక్షేమానికి ప్రాధాన్యం

### మంత్రి మహమ్మద్ అజహరుద్దీన్





**ప్రజాపక్షం/రంగారెడ్డి :** మైనారిటీ మహిళల సంక్షేమం, స్వయం ఉపాధికి ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని మైనారిటీ సంక్షేమ, ప్రభుత్వ రంగ సంస్థల శాఖమంత్రి మహమ్మద్ అజహరుద్దీన్ తెలిపారు. బుధవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పథకం కింద మైనారిటీ వర్గాలకు చెందిన నిరాశ్రయులు, విధవలు, విడాకులు పొందిన వారు, అనాథలు, ఎడబాటు మహిళలు, ఒంటరి మహిళలకు చిన్న వ్యాపారాలు ఏర్పాటు చేసుకుని స్వయం ఉపాధి పొందేందుకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించే కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ఆరికపూడి గాంధీ, ప్రకాష్‌గౌడ్, వీర్లపల్లి శంకర్, జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆయా పథకాల కింద మైనారిటీ మహిళలకు ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున 278మంది మహిళలకు మొత్తం రూ.1,39,00,000 ఆర్థిక సహాయం అందించినట్లు పేర్కొన్నారు. మైనారిటీ వర్గాలకు చెందిన పేద కుటుంబాలు స్వయం ఉపాధి పొందేలా 60 మంది లబ్ధిదారులకు టూల్ కిట్లు, ఇతర ఉపకరణాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి కోట్ల నవీన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సంవత్సరం మధ్యలో బదిలీలు వద్దు



పోలీస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ విజ్ఞప్తి

**ప్రజాపక్షం/రంగారెడ్డి:** విద్యా సంవత్సరం మధ్యలో పోలీస్ సిబ్బంది బదిలీలను తాత్కాలికంగా వాయిదా వేయాలని సైబరాబాద్ పోలీస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ మేనేజింగ్ కమిటీ సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం.రమేష్‌ను కోరింది. సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులు బుధవారం సిపిని కలిసి తమ విజ్ఞప్తిని అందజేశారు. ప్రస్తుతం పిల్లల స్కూల్ ఫీజులు, అడ్మిషన్లు పూర్తయిన నేపథ్యంలో ఈ సమయంలో బదిలీలు చేపడితే పోలీస్ సిబ్బంది ఆర్థికంగా, కుటుంబపరంగా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని కమిటీ వివరించింది. కార్యక్రమంలో అడ్మిన్ డిసిపి టి.అన్నపూర్ణ, ట్రెజరర్ జి.మల్లేశం, ఎస్ఐతో పాటు డైరెక్టర్లు ఎ.రాజేందర్, పిసి బి.బలవంత రెడ్డి, హెచ్‌సి సి.మల్లేశం, హెచ్‌సి పి. అశోక్, ఎఆర్‌పిసి జె.రాజిని, ఏఆర్‌డబ్ల్యూ పిసి డి.పద్మలత పాల్గొన్నారు.

### సోషల్ మీడియా వినియోగంలో పోలీస్ సిబ్బంది సంయమనం పాటించాలి

సోషల్ మీడియాలో ఓ ప్రజాప్రతినిధిని ఉద్దేశించి అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ కానిస్టేబుల్‌పై సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా.ఎం.రమేష్ సస్పెన్షన్ వేటు వేశారు. 2018 బ్యాచ్‌కు చెందిన ఎఆర్ పోలీస్ కానిస్టేబుల్ కె. అనిల్ సైబరాబాద్ సిఎఆర్ నుంచి ఆర్డర్ టు సర్వ్'లో భాగంగా హైదరాబాద్ కార్ హెడ్‌క్వార్టర్స్‌లో విధులు నిర్వహిస్తున్నారు. సోషల్ మీడియాలో ప్రజాప్రతినిధిని ఉద్దేశించి ఆయన అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన విషయం అధికారుల దృష్టికి రావడంతో చర్యలు చేపట్టారు.

## పిహెచ్‌సిల్లో మందుల కొరత రానీయొద్దు

### రంగారెడ్డి జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ స్వర్ణకుమారి



**ప్రజాపక్షం/రంగారెడ్డి:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా వైద్య,ఆరోగ్య అధికారి(డిఎంహెచ్‌ఒ)డాక్టర్ డి.స్వర్ణకుమారి వైద్య సిబ్బందిని ఆదేశించారు. బుధవారం డిఎంహెచ్‌ఓ డాక్టర్ స్వర్ణ కుమారి కొందుర్గ్, చించోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రుల్లో అందుతున్న వైద్య సేవలు, రోగుల హాజరు, సిబ్బంది విధుల నిర్వహణ, మందుల నిల్వలు, ల్యాబొరేటరీ, ప్రసవ సేవలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. పిహెచ్‌సిలకు వచ్చే ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్య సేవలు అందేలా చూడాలన్నారు. అవసరమైన మందుల కొరత రానియొద్దని, ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, రోగులకు సంబంధించిన రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నమోదు చేసి నిర్వహించాలని డిఎంహెచ్‌ఒ డాక్టర్ స్వర్ణ కుమారి తెలిపారు.

## ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ విఫలం

### బాలాపూర్ చౌరస్తాలో బిఆర్‌ఎస్ నేతల భారీ ర్యాలీ




**ప్రజాపక్షం/రంగారెడ్డి:** ఎన్నికల హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ బిఆర్‌ఎస్ ఆధ్వర్యంలో బాలాపూర్‌లో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో బాలాపూర్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. బాలాపూర్ చౌరస్తాలోని విశాల్ మార్ట్ సమీపం నుంచి బాలాపూర్ మండల కార్యాలయం వరకు బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్లోళ్ల కౌశిక్ రెడ్డి హాజరయ్యారు. ఆయనతో పాటు మహేశ్వరం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో బిఆర్‌ఎస్ నాయకులు, మహిళా నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందని, ఆరు గ్యారెంటీలతో పాటు మొత్తం 420 హామీలు ఇచ్చిందని ఆరోపించారు. ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క దానిని సక్రమంగా అమలు చేయలేదని విమర్శించారు. హామీలను నమ్మి కాంగ్రెస్‌కు ఓట్లు వేసిన ప్రజలు ప్రస్తుతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజల కష్టాలు ప్రభుత్వానికి పట్టడం లేదని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే వరకు ప్రజల తరఫున పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు.

## ప్రభుత్వ వైఫల్యానికి 1000 రోజులు

**ప్రజాపక్షం/షాబాద్:** ప్రభుత్వ వైఫల్యానికి 1000 రోజులు పూర్తి అయిందని మాజీ జడ్పీటిసి పట్నం అవినాష్ రెడ్డి అన్నారు. బుధవారం షాబాద్ మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పిలుపు మేరకు షాబాద్‌లో 1000 రోజుల ప్రభుత్వ వైపల్యానికి ధర్నాతో నిరసన తెలిపారు. చేవెళ్ల నియోజక వర్గ బిఆర్‌ఎస్ యువ నాయకులు కార్తీక్ రెడ్డి, షాబాద్ మండలంలోని వివిధ గ్రామాల బిఆర్‌ఎస్ నాయకులు ధర్నాలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నర్సింగ్‌రావు, ప్రభాకర్, నాయకులు మద్దూర్ పాండు, దేవేందర్ రెడ్డి, పోలారం సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, నర్సింలు, నాయకులు సుదర్శన గోపాల్, సందీప్, రాజేందర్ గౌడ్, బలవంత్ రెడ్డి, ముక్రంఖాన్ పాల్గొన్నారు.



## ఎన్నికల హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం



**ప్రజాపక్షం/ఫరూఖ్‌నగర్:** ఎన్నికల హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆరోపించారు. బుధవారం పట్టణంలోని ముఖ్యకూడలి వద్ద 420అడుగుల భారీ ఫ్లెక్సీతో నిరసన వ్యక్తం చేశారు. ప్రజాపాలన ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వెయ్యి రోజులు అవుతుందని, ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. . కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని, దాంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. రైతు భరోసా, రైతు కూలీలకు ఉపాధి, రెండు లక్షల ఉద్యోగాలు, తులం బంగారం, విద్యా భరోసా, ఆటో కార్మికులకు ఆర్థిక సహాయం, మహిళలకు చేయూత, పింఛన్ల పెంపు, విద్యార్థినీలకు స్కూటీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను పూర్తిగా నీరుగార్చారని వాపోయారు. రైతులకు రుణమాఫీ, రైతుబందు, యూరియా, సాగునీరు వంటీ అంశాలల్లో ప్రభుత్వం రైతులకు ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి రవీందర్ యాదవ్, వి.నారాయణరెడ్డి, ఎమ్మె సత్యనారాయణ, బి.దేవేందర్ యాదవ్, ఈట గణేష్, మామిళ్ళ విఠల్ ముదిరాజ్, రాంబల్‌నాయక్, పాకనాటి శ్రీపాల్, చీపిరి రవి యాదవ్‌తోపాటు సర్పంచులు, కార్యకర్తలు, నేతలు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికి నిదర్శనం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** ప్రజా సంక్షేమానికి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నిలువెత్తు నిదర్శనమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం వైఎస్ఆర్ 17వర్ధంతి సందర్భంగా షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇబ్రహీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళుఅర్పించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అదే విధంగా బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు శ్రీధర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, డైరెక్టర్ కరుణాకర్, సర్పంచ్‌లు చందునాయక్, శ్రీనునాయక్, మున్సిపల్ చైర్మన్ బసవేశ్వర్ అప్ప, వైస్ చైర్మెన్ అందె మోహన్, కౌన్సిలర్లు బచ్చలి నరేష్, రాజునాయక్ పాల్గొన్నారు.

**ఎల్‌బి నగర్ :** ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గొప్ప మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ హస్తినాపురం డివిజన్ అధ్యక్షురాలు సంగీత శశిధర్‌రెడ్డి అన్నారు. బుధవారం హస్తినాపురం డివిజన్‌లోని డిఆర్‌డిఎల్ కాలనీ వైఎస్సార్ చౌరస్తా వద్ద డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులు అర్పించారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, దర్గా శ్రీను, మేడి మహేష్, సమీ, శ్రీను నాయక్, రాము, మల్లేష్, సతీష్, విష్ణు, లక్ష్మణ్, శ్రీకాంత్, ప్రసాద్, వెంకటేష్, బిక్షం, గోవర్ధన్, మధుసూదన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

**కేశంపేట:** ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయ కమిటీ సభ్యుడు బీసా కరుణాకర్‌రెడ్డి అన్నారు. కేశంపేట మండలం తొమ్మిదిరేకుల గ్రామంలో రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవినాయక్, సింగిల్‌విండో డైరెక్టర్ బండల రాజేందర్‌రెడ్డి, పోగుల భీమయ్య, చిట్టిరెడ్డి నరసింహారెడ్డి, వెంకట్‌రెడ్డి, పోగుల నర్సింలు, గుత్తి శేఖర్, లాలమోని చంద్రయ్య పాల్గొన్నారు.







## రహదారి భద్రత లక్ష్యం



**ప్రజాపక్షం/కంటోన్మెంట్:** ఒఆర్ఆర్‌లో రహదారి భద్రత, అత్యవసర ప్రతిస్పందనను బలోపేతం చేయడం లక్ష్యంగా చర్యలు చేపట్టాలని ట్రాఫిక్ పోలీసులు నిర్ణయించారు. మల్కాజిగిరి ట్రాఫిక్1 డిసిపి కె.రాహుల్‌రెడ్డి, తిరుమలగిరి డివిజన్ ట్రాఫిక్ ఎసిపి జి.శంకర్‌రాజు, తిరుమలగిరి ట్రాఫిక్ సిఐ జి.పవన్‌కుమార్‌రెడ్డి, రోడ్ సేఫ్టీ వింగ్ సిఐ ఎస్.ప్రదీప్‌గౌడ్, ఐఆర్‌బి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలపర్స్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బిశ్వజిత్ సింగ్‌లతో కలిసి శామీర్‌పేట్ టోల్ గేట్ (ఎగ్జిట్07)ను సందర్శించారు.

## 'అంకురలో' మెరుగైన వైద్యం



**ప్రజాపక్షం/బంజారాహిల్స్:** కుటుంబాలకు సమగ్ర, బహుళ ప్రయోజనాల కోసం అంకుర హాస్పిటల్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్, న్యూ హోరైజన్స్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ సంయుక్తంగా కార్యాచరణ రూపొందిస్తున్నాయి. కేంద్రాల ద్వారా నగరంలోని చిన్నారులు, వారి కుటుంబాలకు ప్రత్యేకమైన, బహుళ విభాగాలతో కూడిన బాలల అభివృద్ధి సేవలు మరింత చేరువ కానున్నాయి.ఈ కేంద్రాలను అల్లు స్నేహారెడ్డి ప్రారంభించారు.

## ప్రజాస్వామ్యానికి విఘాతం

**ప్రజాపక్షం/పంజాగుట్ట:** తెలంగాణలో కాంగ్రెస్ అరాచక పాలన సాగుతోందని బిజెపి స్టేట్ ఎగ్జిక్యుటీవ్ మెంబర్ జూటూరు కీర్తిరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆమె మీడియాతో మాట్లాడుతూ.. బిజెపి రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ దాడి, బిజెపి నేతల హౌజ్ అరెస్ట్, ఎక్కడికక్కడ పోలీసుల నిర్భంధాలు విధించడం ఏమిటని ఆమె ప్రశ్నించారు.

## విద్యుత్ అంతరాయాలపై సమీక్ష



**ప్రజాపక్షం/హైదరాబాద్‌సిటీ:** విద్యుత్ సరఫరా, వినియోగదారుల నుంచి అందుతున్న ఫిర్యాదులను టిజిఎస్‌పిడిసిఎల్ సిఎండి జితేష్ పాటిల్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బుధవారం ఆయన హైదరాబాద్ సౌత్ సర్కిల్ పరిధిలోకి వచ్చే సిటీ9 బేగంబజార్ డివిజన్‌లోని 33/11 కేవీ సీతారాంబాగ్ సబ్ స్టేషన్‌ను సందర్శించి అక్కడి విద్యుత్ పంపిణీ వ్యవస్థ, లోడ్ పరిస్థితులు, ఫీడర్ల పనితీరు, నిర్వహణ చర్యలు, భద్రతా ప్రమాణాలను సమీక్షించారు. సిఎండీ వెంట సంబంధిత సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్, డివిజనల్ ఇంజనీర్లు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లు, ఇతర అధికారులు ఉన్నారు.

## ప్రమాదకరంగా మ్యాన్‌హోల్



**ప్రజాపక్షం/సీతాఫల్‌మండి:** ప్రమాదకరంగా మారిన మ్యాన్‌హోల్‌తో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇందిరానగర్ కాలనీ రోడ్ నెం:5లో మ్యానోహోల్ ప్రమాదకరంగా మారడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందిపడుతున్నారు. సమస్యను మాజీ కార్పొరేటర్ అదం విజయ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లగా.. జిహెచ్‌ఎంసి ఎఇ వేణు, వాటర్ వర్క్స్ మేనేజర్ కుషాల్ ప్రాంతంలో పర్యటించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## ఉద్యోగుల పదవీ విరమణ



**ప్రజాపక్షం/హైదరాబాద్ సిటీ:** జలమండలి పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న 18 మంది ఉద్యోగులు పదవీ విరమణ పొందారు. వీరిలో ఈ ఎన్సీ అండ్ డైరెక్టర్ టెక్నికల్ సుదర్శన్ సహా.. పలు స్థాయిల్లో పనిచేసే ఉద్యోగులు ఉన్నారు. రిటైర్ అయిన వారిని ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో సీజీఎం సురేష్, జీఎం సరస్వతి ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 22ఎ పట్ల ఆగ్రహం



**ప్రజాపక్షం/తిరుమలగిరి:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 22 ఎ నిబంధనల కారణంగా మహేంద్రహిల్స్ పరిధిలోని దాదాపు 16 కాలనీల ప్రజలు ఆందోళనకు గురవుతున్నట్లు స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎంపి ఈటల రాజేందర్‌కు స్థానిక త్రిమూర్తి కాలనీ, కాలనీ శాంతినికేతన్ కాలనీ, ధనలక్ష్మి కాలనీ, రవి కాలనీ, బాలంరాయి కాలనీ, సంతోష్‌కాలనీ, వైజయంతికాలనీలకు చెందిన కాలనీవాసులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు మహీంద్రాహిల్స్‌లోని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య నివాసంలో ఎంపి ఈటల రాజేందర్‌ను తమ గోడును విన్నవించారు. ఈ మేరకు 5న ఇందిరాపార్క్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈటలను కలిసిన వారిలో ఎమ్మెల్యే ఎందల లక్ష్మి నారాయణ, నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద, శ్రీనివాస్, కాలనీలవాసులు మధుసూదన్, రఘు, రవి, సుభాష్, బాబ్ల కొణిజేటి సంతోష్, గోయల్, నర్సింగరావు, లక్ష్మి కాంతం తదితరులున్నారు.

## దేశ రైల్వే ఆదాయంలో

# సికింద్రాబాద్ దూసుకెళ్తోంది

- అత్యధిక ఆదాయ స్టేషన్లలో నాలుగో ర్యాంకు
- రూ.1,276 కోట్ల ప్రయాణికుల ఆదాయం
- 2.78 కోట్ల మంది ప్రయాణికుల రాకపోకలు
- రూ.714 కోట్లతో శరవేగంగా ఆధునికీకరణ
- పనులు పూర్తయితే టాప్-3లోకి సికింద్రాబాద్




**ప్రజాపక్షం/హైదరాబాద్:** దేశంలోని రైల్వే స్టేషన్లలో సికింద్రాబాద్ జంక్షన్ తన సత్తా చాటుతోంది. ప్రయాణికుల రద్దీతోపాటు భారీ ఆదాయాన్ని ఆర్జిస్తూ దేశంలోనే అత్యధిక ఆదాయం గల రైల్వే స్టేషన్ల జాబితాలో నాలుగో స్థానాన్ని దక్కించుకుంది. గత ఆర్థిక సంవత్సరంలో ప్రయాణికుల ద్వారా ఏకంగా రూ.1,276.29 కోట్ల ఆదాయం సమకూర్చుకుంది. ఇదే సమయంలో సుమారు 2.78 కోట్ల మంది ప్రయాణికులు సికింద్రాబాద్ స్టేషన్ నుంచి రాకపోకలు సాగించినట్లు రైల్వే శాఖ వెల్లడించింది.ఆదాయంలో సికింద్రాబాద్ కంటే ముందు మూడు ప్రధాన స్టేషన్లు ఉన్నాయి. రూ.3,337 కోట్లతో న్యూఢిల్లీ మొదటి స్థానంలో ఉండగా.. రూ.1,692 కోట్లతో హౌరా రెండో స్థానంలో, రూ.1,299 కోట్లతో ఎంజిఆర్ చెన్నై సెంట్రల్ మూడో స్థానంలో నిలిచాయి. చెన్నై సెంట్రల్‌తో పోలిస్తే సికింద్రాబాద్ ఆదాయం స్వల్పంగానే తక్కువగా ఉండటం గమనార్హం. దీంతో ఆధునికీకరణ పనులు పూర్తయితే సికింద్రాబాద్ టాప్3లోకి దూసుకెళ్లే అవకాశాలున్నాయని రైల్వే అధికారులు అంచనా వేస్తున్నారు. దక్షిణ మధ్య రైల్వేకు జోనల్ ప్రధాన కేంద్రంగా ఉన్న సికింద్రాబాద్ నుంచి రోజుకు 180కు పైగా రైళ్లు రాకపోకలు సాగిస్తున్నాయి. ప్రతిరోజూ సుమారు 1.5 లక్షల నుంచి 2 లక్షల మంది ప్రయాణికులు స్టేషన్‌ను వినియోగిస్తున్నారు. ఉత్తర, దక్షిణ భారతదేశాలను అనుసంధానించే కీలక రైల్వే కేంద్రం కావడంతో సికింద్రాబాద్‌కు ఈ స్థాయిలో ప్రయాణికుల రద్దీ, ఆదాయం లభిస్తోంది. భారీ ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా సికింద్రాబాద్ స్టేషన్ రూపురేఖలను పూర్తిగా మార్చేందుకు అమృత్ భారత్ పథకం కింద రూ.714 కోట్లతో ఆధునికీకరణ పనులు కొనసాగుతున్నాయి. ప్రపంచస్థాయి ప్రయాణికుల సౌకర్యాలు, మెట్రో అనుసంధానం, మల్టీ లెవల్ పార్కింగ్ తదితర వసతులను అందుబాటులోకి తీసుకురానున్నారు.ఆధునికీకరణ పూర్తయిన తర్వాత స్టేషన్ సామర్థ్యం గణనీయంగా పెరుగుతుందని దక్షిణ మధ్య రైల్వే అధికారులు చెబుతున్నారు. మరిన్ని రైళ్లు, అధిక సంఖ్యలో ప్రయాణికులకు సేవలు అందించే అవకాశం ఉండటంతో ఆదాయం కూడా మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో2026 చివరి నాటికి లేదా 2027 ప్రారంభంలో ఆధునికీకరణ పనులు పూర్తయితే.. సికింద్రాబాద్ దేశంలోని టాప్3 అత్యధిక ఆదాయ రైల్వే స్టేషన్లలో స్థానం సంపాదించే అవకాశం ఉందని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## అన్ని రంగాల్లో ముందుండాలి




**ప్రజాపక్షం/తార్నాక:** గంగపుత్ర విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో గంగపుత్ర వర్కింగ్స్ ఉమెన్స్ సమావేశం జరిగింది. తార్నాకలోని సత్యోదయలో జరిగిన కార్యక్రమానికి మహిళలు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి హాజరు అయ్యారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో గంగపుత్ర విద్యావంతుల వేదికకు ప్రొఫెసర్ సరుగు సుదర్శన్‌రావు, పూస మల్లేష్, తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర సంఘం అధ్యక్షుడు డాక్టర్ దేశ బోయిన రఘు, పాక రవిప్రసాద్, మహిళా సంఘం అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## గుర్రం చెరువు ఆక్రమణ



**ప్రజాపక్షం/చార్మినార్:** చెరువుల సంరక్షణ కోసం హైడ్రా శ్రమిస్తుంటే... పాతబస్తీలోని గుర్రం చెరువు క్రమంగా కబ్జాకు గురవుతున్నది. బండ్లగూడ మండల పరిధిలో గుర్రం చెరువు కబ్జాకు గురవుతున్నట్లు గుర్తించిన సంబంధిత అధికారులు మధుసూదన్‌రెడ్డి, కృష్ణ గౌడ్, చంద్ర తదితరులు కబ్జా చేసిన వ్యక్తిని ప్రశ్నించగా.. ఏకంగా ఆయన హెచ్చరికలు జారీ చేసినట్లు మండల కార్యాలయంలో చర్చజరుగుతోంది. ఈ విషయం హైడ్రాకు చేరడంతో సంబంధిత అధికారులు మూడు రోజుల క్రితం చెరువును పరిశీలించి ఆక్రమణలను గుర్తించినట్లు సమాచారం. అయితే కూల్చివేతలు మాత్రం చేపట్టకపోవడం విమర్శలకు తావిస్తున్నది. చెరువు ఆక్రమణలను తొలగించేందుకు హైడ్రా బాస్ రంగనాథ్ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## రోస్టర్ విధాన సవరణకు రాజీలేని పోరాటం

### తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జెఎసి



**ప్రజాపక్షం/హిమాయత్‌నగర్ :** రాష్ట్రంలోని 30 లక్షల మాలల జీవితాలను నాశనం చేస్తున్న రోస్టర్ విధానాన్ని వెంటనే సవరించాలని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జెఎసి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఎస్సీ వర్గీకరణలోని గ్రూప్3లో ఉన్న 26 ఉపకులాలకు 20 లోపు రెండు రోస్టర్ పాయింట్లు వచ్చేంతవరకు రాజీలేని పోరాటం చేస్తామని తెలిపారు. బుధవారం హైదరాబాద్ లక్డీకాపూల్ లోని సాగ్రమాట్ కాంప్లెక్స్ అంబేద్కర్ రిసోర్స్ సెంటర్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జెఎసి విస్తృత స్థాయి సమావేశంలో జెఎసి చైర్మన్ డాక్టర్ మందాల భాస్కర్, గౌరవ చైర్మన్ చెరుకు రామచందర్, వర్కింగ్ చైర్మన్ మంత్రి నరసింహయ్య , గ్రేటర్ హైదరాబాద్ మాల సంఘాల జెఎసి చైర్మన్ బేర బాలకిషన్ మాట్లాడారు. నాలుగు నెలల్లో రోస్టర్ విధానాన్ని సవరించాలని కోరుతూ 119 నియోజకవర్గాలో పర్యటించి, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందజేస్తామన్నారు. డిసెంబర్‌లో లక్షల మంది మాలలతో 'చలో హైదరాబాద్ యుద్ధ భేరి నిర్వహిస్తామని తెలిపారు. ఏడో తారీఖు నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో మాలలకు న్యాయం జరిగేలా మాల ప్రజాప్రతినిధులు గట్టిగా వాదనలు వినిపించాలని కోరారు. సమావేశంలో మాల విద్యార్థి జేఏసీ చైర్మన్ మాదాసు రాహుల్ రావు, ఓయూ ఏఎమ్ఎస్ ఏ అధ్యక్షులు నామా సైదులు, పలు జిల్లాల నుంచి 500 మంది జెఎసి ప్రతినిధులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యాభోదన అందాలి

### కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల



**ప్రజాపక్షం/హైదరాబాద్‌సిటీ:** విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల చెప్పారు. తిరుమలగిరి మండలం బోయిన్‌పల్లి ప్రభుత్వ పాఠశాలను బుధవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు బేస్‌లైన్ టెస్టులు తప్పకుండా నిర్వహించాలన్నారు. తరగతి గదులు, డైనింగ్ హాల్, సిబ్బంది హాజరుపట్టికను పరిశీలించారు. పాఠశాలలో నీటి సదుపాయం, మరుగుదొడ్ల నిర్వహణ తీరుపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఇఓ మహేశ్వరమ్మ, హెచ్‌ఎం మంజుల, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాలింతలకు కిట్‌లతో భరోసా



**ప్రజాపక్షం/అమీర్‌పేట్:** కేసీఆర్ కిట్‌లతో లక్షలాది మంది పేదలకు మేలు చేకూరిందని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి పుట్టినరోజు సందర్భంగా బుధవారం అమీర్‌పేట్‌లోని ప్రభుత్వ హాస్పిటల్ లో 30 మంది బాలింతలకు కేసీఆర్‌తలసాని కిట్‌లను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నేతలు హన్మంతరావు, కొలన్ బాల్‌రెడ్డి, నామన సంతోష్ కుమార్, సురేష్ గౌడ్, దాడి ప్రవీణ్ రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌కు ఘన నివాళి





**ప్రజాపక్షం/అంబర్‌పేట్/వెంగళరావునగర్/సికింద్రాబాద్:** దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా వెంగళరావునగర్ కాలనీలోని టి జంక్షన్ వద్ద కాంగ్రెస్ నేత దేవిరెడ్డి నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదోట శౌరీరాజు, డీసీ నేతలు సోమా, సురేఖ, కాలనీ నాయకులు చిలకల వెంకటేశ్వరరావు, డి.ధనుంజయ రెడ్డి, కేపీ ఆనంద్, ఎ.రాంచందర్, పిజె భరత్, ఎ.వెంకటరామి రెడ్డి, జమీలా, జయశ్రీ, వంశీ, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ క్రమంలోనే.. రాహుల్‌గాంధీపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌కు నిరసనగా సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఎంజి రోడ్‌లోని గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ పాల్గొన్నారు. అదే సందర్భంలో వైయస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు దీపక్ జాన్ తదితరులు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలోనే.. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా, పేదల అభ్యున్నతికి అంకితమైన మహానేతగా వైఎస్ఆర్ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారని ఏఐసీసీ జాతీయ కోఆర్డినేటర్ డా.పివి రవిశేఖర్‌రెడ్డి అన్నారు. వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా పంజాగుట్టలోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బిసి చైతన్య వేదిక గ్రేటర్ ప్రెసిడెంట్ టి.వినోద్ కుమార్, హైకోర్టు న్యాయవాది పద్మారావు, ఎం.గోవర్ధన్‌రెడ్డి, సాయినాథం, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు పథకాలు అందించాలి

**ప్రజాపక్షం/అంబర్‌పేట్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించే దిశగా వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బిసి విద్యార్థి విభాగం నాయకుడు గుర్రం రాజశేఖర్ గంగపుత్ర అధికారులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రెండు పథకాలపై సింగిల్ బెంచ్ విధించిన స్టేను ఎత్తివేస్తూ కోర్టు తీర్పు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సంబంధిత రెవెన్యూ శాఖ అధికారులు వెంటనే కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, అర్హులైన వారికి లబ్ధి చేకూర్చాలని రాజశేఖర్ కోరారు.

## జర్నలిస్ట్ ప్రదీప్‌కుమార్ మృతి

**ప్రజాపక్షం/కాచిగూడ:** జర్నలిస్ట్, తిలక్‌నగర్ బస్తీ మాజీ అధ్యక్షుడు జెట్టి ప్రదీప్ కుమార్ బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందారు. తిలక్‌నగర్ బాయమ్మ గల్లీ ప్రాంతానికి చెందిన ప్రదీప్ కుమార్ మంగళవారం ఇంట్లో ఉన్న సమయంలో బ్రెయిన్ స్ట్రోక్‌కు గురికావడంతో కుటుంబ సభ్యులు ఆయనను కాచిగూడలోని సీసీ షరాఫ్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం ఉదయం పరిస్థితి విషమించి ఆయన తుది శ్వాస విడిచారు. జెట్టి ప్రదీప్ కుమార్ భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## నోములకు సన్మానం

**ప్రజాపక్షం/సీతాఫల్‌మండి:** న్యూక్లబ్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా గెలుపొందిన నామాలగుండు కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయం చైర్మన్ నోముల ప్రకాశ్‌ను పలువురు నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నామాలగుండు వీరాంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యుడు బేతాళ నరేష్, గంగాళం రాము తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/బంజారాహిల్స్:** జనాభాకు సరిపడా పబ్లిక్ టాయిలెట్లు లేవని రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు ఆర్‌పిఐ ప్రతినిధులు మాట్లాడుతూ.. ప్రధాన రద్దీ ప్రాంతాల్లో పబ్లిక్ టాయిలెట్లు లేక ముఖ్యంగా మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు. క్యూర్ పరిధిలో టాయిలెట్లు ఏర్పాటు చేయాలని కోరుతూ పోరాటానికి శ్రీకారం చుడతామని వారు ప్రకటించారు. మీడియా సమావేశంలో ఆర్‌పిఐ నాయకులు ఎకెడి అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జన్మాష్టమి వేడుకలు




**ప్రజాపక్షం/అబిడ్స్:** ఇస్కాన్ అబిడ్స్ ఆలయ స్వర్ణోత్సవ వేడుకలలో భాగంగా ఈ నెల 4న శ్రీకృష్ణ జన్మాష్టమిని వేడుకలు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహిస్తున్నామని ఇస్కాన్ టెంపుల్ అధ్యక్షుడు వరధాకృష్ణ దాస్ తెలిపారు. బుధవారం అబిడ్స్ ఇస్కాన్ టెంపుల్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. లక్షలాది మంది భక్తులు తరలివస్తారని అంచనా వేస్తున్నామన్నారు. అబిడ్స్ ఇస్కాన్ టెంపుల్, నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో రెండు చోట్లా పెద్ద ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయని వివరించారు. సమావేశంలో శంభు వైష్ణవ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా 'సుందరకాండ' గ్రంథావిష్కరణ



**ప్రజాపక్షం/రవీంద్రభారతి:** సమకాలీన సమాజానికి ముఖ్యంగా యువతకు శ్రీ ఆంజనేయస్వామి ఆదర్శ జీవితం మార్గదర్శిగా భాసిల్లాలనే సదుద్దేశంతో 'సుందరకాండ'ను సరళమైన, సులభగ్రాహ్యమైన శైలిలో రచించడం అభినందనీయమని పలువురు వక్తలు కొనియాడారు. బుధవారం హైదరాబాద్ రవీంద్రభారతిలో పుస్తక రచయిత, సీనియర్ జర్నలిస్టు, 'శ్రీరామాయణ ప్రవచనకర్త' పరిశోధకులు డా. కేశవన్ సుందరమూర్తి రచించిన 'సుందరకాండ' గ్రంథావిష్కరణ మహోత్సవం అట్టహాసంగా జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞ శర్మ, ఆధ్యాత్మికవేత్త ' రచయిత ' సౌరవిద్యుత్ నిపుణులు ఆంచల పంపాపతి, గౌరవ అతిథులుగా డా. స్వాతి రెడ్డి (ఎమర్జన్సీ డిపార్టుమెంట్), రేడియేషన్ ఆంకాలజిస్ట్ డా. వివేకానందం, ప్రముఖ హోమియో వైద్యులు డా. దుర్గాప్రసాద్ గన్నంరాజు, సైకియాట్రిస్ట్ డా. హరిణి, ప్రిన్సిపాల్ శ్రీ రాఘవాచారి చేతుల మీదుగా 'సుందరకాండ పుస్తకాన్ని ఆవిష్కరించారు. రచయిత కేశవన్ సుందరమూర్తి మాట్లాడుతూ 'సుందరకాండ'లోని ఆంజనేయస్వామి భక్తి, ధైర్యం, కర్తవ్యనిష్ఠ, సేవా తత్పరతలను నేటి తరానికి అందించాలనే పవిత్ర సంకల్పమే ఈ గ్రంథ రచనకు ప్రేరణ అని పేర్కొన్నారు. 1,000 ప్రతులను ముద్రించి, 20 హనుమ ఆలయాల్లో భక్తులకు ఉచితంగా అందించాలని సంకల్పం పెట్టుకొన్నట్టు తెలిపారు.

## హనుమాన్ దేవాలయ అభివృద్ధికి కృషి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** నాంపల్లి గూడ్స్ షెడ్‌లోని శ్రీ హనుమాన్ దేవాలయ అభివృద్ధితో పాటు భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు శాయశక్తులా కృషి చేస్తామని నూతన పాలకవర్గ సభ్యులు తెలిపారు. బుధవారం ఆలయ ప్రాంగణంలో నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా చల్లపల్లి శ్రీ రామచంద్రమూర్తి, సభ్యులుగా ప్రవీణ్ పిల్లే, పిల్లి గురుమూర్తి, కాటెపాగ అనిల్‌బాబు, కందికంటి సంధ్యారాణి పదవీ బాధ్యతలు స్వీకరించారు.పాలకవర్గ సభ్యులుగా అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఫిరోజ్ ఖాన్, దేవాదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ వినోద్, సహాయ కమిషనర్ కృష్ణలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## గులాబీ నేతల నిరసనలు





**ప్రజాపక్షం/అబిడ్స్/నల్లకుంట:** కాంగ్రెస్ పాలన అంతం కావాలని.. కేసీఆర్ పాలన మళ్లీ రావాలని అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఆధ్వర్యంలో బుధవారం నల్లకుంట ఫీవర్ ఆస్పత్రి చౌరస్తాలో భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాగా యూసుఫ్‌గూడ చౌరస్తాలో జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ముఖ్య నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో 6 గ్యారంటీలపైన బాకీ కార్డులను పంపిణీ చేసి నిరసన తెలిపారు.కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు రాజు పటేల్, దేదీప్య తదితరులు పాల్గొన్నారు. ఈ మేరకు.. మోజంజామీ మార్కెట్ చౌరస్తాలో కాంగ్రెస్ సర్కార్ 1000 రోజులనను నిరసిస్తూ బిఆర్‌ఎస్ ఆందోళన చేపట్టింది. కార్యక్రమంలో గోషామహల్ బిఆర్‌ఎస్ ఇంచార్జి ఆర్‌వి మహేందర్‌కుమార్, మెంబర్‌షిప్ పరిశీలకులు నాగేందర్‌గౌడ్ తదితరులు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వ చర్యలను విమర్శించారు. కార్యక్రమంలో మహిళా నేతలు శీలం స్వాతి, ఉమ, కళ్యాణి, సంగీత, నాగమణి, స్వరూప తదితరులు పాల్గొన్నారు. ఇదిలాఉండగా.. జూబ్లీహిల్స్ బిఆర్‌ఎస్ ఇంచార్జి మాగంటి సునీత మాట్లాడుతూ.. కాంగ్రెస్ 1000 రోజుల పాలనలో అభివృద్ధి ఎక్కడ? అంటూ ప్రశ్నించారు. యూసుఫ్‌గూడ డివిజన్ గణపతి కాంప్లెక్స్ వద్ద జరిగిన నిరసనలో బిఆర్ఎ స్‌నేతలు కృష్ణమోహన్, కైసర్ జహాన్, అమ్మాజీ, అజయ కుమారి, అశోక, సరోజిని, రెహమాన్, ఫెరోస్ పాల్గొన్నారు.

## కోలుకుంటున్న అన్నా హజారే

**ముంబయి :** అనారోగ్య కారణంగా సామాజిక కార్యకర్త అన్నా హజారే మంగళవారం ముంబయిలోని ఓ ఆసుపత్రిలో చేరారు. అయితే ఆయన ఆరోగ్యం మెరుగుపడిందని, వైద్యుల సలహా మేరకు ఇప్పుడు సరైన ఆహారం తీసుకుంటున్నారని ఆయన సన్నిహిత సహచరుడు బుధవారం తెలిపారు. వైద్యుల నుంచి అందిన తాజా సమాచారం ప్రకారం, 89 ఏళ్ల ఈ కార్యకర్త మరో రెండు రోజుల పాటు పర్యవేక్షణలో భాగంగా బాంబే ఆసుపత్రిలోనే ఉంటారని ఆయన పిటిఐతో అన్నారు. అహిల్యానగర్ జిల్లాలోని తన స్వగ్రామమైన రాలేగాన్ సిద్ధికి వెళ్లేలోపు ఆయన పూర్తిగా కోలుకోవాలని తాము కోరుకుంటున్నామన్నారు. రక్త పరీక్షల నివేదికలలో మూత్రపిండాల ఇన్ఫెక్షన్ ఉన్నట్లు తేలడంతో, హజారేను సోమవారం రాత్రి దక్షిణ ముంబయిలోని బాంబే ఆసుపత్రిలో చేర్చినట్లు ఆయన సహచరుడు దత్తా అవారి ఇంతకు ముందు తెలిపారు. హజారే ఆరోగ్యం నిలకడగా ఉందని, కోలుకుంటున్నారని కన్సల్టెంట్ ఫిజీషియన్ డాక్టర్ గౌతమ్ భన్సాలీ మంగళవారం తెలిపారు. అవినీతి వ్యతిరేక పోరాట యోధుడైన ఆయనను తన స్వగ్రామమైన రాలేగాన్ సిద్ధి నుండి ముంబయికి తీసుకువచ్చారు. మొదట చికిత్స కోసం స్థానిక వైద్య కేంద్రంలో చేరారు. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ మంగళవారం ముంబయిలోని ఆసుపత్రిలో హజారేను కలిసి ఆయన ఆరోగ్యం గురించి ఆరా తీశారు. నీటి వనరుల శాఖ మంత్రి రాధాకృష్ణ విఖే పాటిల్ కూడా అంతకుముందు ఆసుపత్రిని సందర్శించి ఆయన పరిస్థితిని తెలుసుకున్నారు. మాజీ సైనికుడిగా ఉండి సామాజిక కార్యకర్తగా మారిన పద్మ భూషణ్ అవార్డు గ్రహీత అయిన హజారే, గ్రామీణాభివృద్ధిని ప్రోత్సహించడానికి, ప్రభుత్వ పనితీరులో పారదర్శకతను పెంచడానికి, అవినీతిని అరికట్టడానికి గత కొన్నేళ్లుగా అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారు.

## గత ఏడాది ప్రభుత్వ సంస్థలపై
# 70 వేల అవినీతి ఫిర్యాదులు

- సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ నివేదికలో వెల్లడి




**న్యూఢిల్లీ:** దేశంలో ప్రభుత్వ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో అవినీతికి పాల్పడుతున్నారు. ఏ శాఖలో చూసినా లంచం లేనిదే పనులు చేయడం లేదు. సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ (సివిసి) నివేదిక ప్రకారం, గత ఏడాది ప్రభుత్వ సంస్థలపై 70,500కు పైగా అవినీతి ఫిర్యాదులు అందాయి. వీటిలో బ్యాంకులు, రైల్వేలు అగ్రస్థానంలో ఉన్నాయి. కమిషన్ తరపున క్షేత్రస్థాయిలో పని చేసే చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్లకు (సివిఓలు) అందిన మొత్తం 70,584 ఫిర్యాదులలో, 2025 డిసెంబర్ 31 నాటికి 64,905 ఫిర్యాదులు పరిష్కరించబడ్డాయని నివేదిక పేర్కొంది. మిగిలిన 5,679 ఫిర్యాదులు 2025 చివరి నాటికి ఇంకా పరిశీలనలో ఉన్నాయి; వీటిలో 2,002 ఫిర్యాదులు మూడు నెలల కంటే ఎక్కువ కాలం పాటు పెండింగ్‌లో ఉన్నాయి అని సివిసి వార్షిక నివేదిక 2025 తెలిపింది. సివిఓలు సాధారణంగా మూడు నెలల వ్యవధిలో విచారణను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఫిర్యాదుల సత్వర పరిష్కారాన్ని నిర్ధారించడానికి, సివిఓలు వద్ద పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులపై కమిషన్ క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహిస్తుందని నివేదిక పేర్కొంది. బ్యాంకుల సివిఓలకు అత్యధికంగా 9,933 ఫిర్యాదులు అందగా, వాటిలో 9,520 పరిష్కారమయ్యాయి. 413 పెండింగ్‌లో ఉన్నాయి (వీటిలో 52 ఫిర్యాదులు మూడు నెలల కంటే ఎక్కువ కాలం పెండింగ్‌లో ఉన్నాయి). రైల్వేలకు సంబంధించి సివిఓలకు 9,381 ఫిర్యాదులు అందగా, 2025 డిసెంబర్ 31 నాటికి వాటిలో 8,754 పరిష్కరించబడ్డాయి. 627 పెండింగ్‌లో ఉన్నాయి (వీటిలో 10 ఫిర్యాదులు మూడు నెలల కంటే ఎక్కువ కాలం పెండింగ్‌లో ఉన్నాయి). మొత్తం 6,531 ఫిర్యాదులు గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాలకు సంబంధించినవి కాగా, 4,834 ఫిర్యాదులు స్థానిక సంస్థలపై (ఢిల్లీ నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ప్రభుత్వం జిఎన్‌సిటిడి మినహా) వచ్చాయి. ఈ స్థానిక సంస్థలలో ఢిల్లీ జల్ బోర్డ్ (డిజెబి), ఢిల్లీ స్టేట్ ఇండస్ట్రియల్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (డిఎస్‌ఐఐడిసి), ఢిల్లీ ట్రాన్స్‌కో లిమిటెడ్ (జిటిఎల్), ఢిల్లీ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (డిటిసి), ఢిల్లీ అర్బన్ షెల్టర్ ఇంప్రూవ్‌మెంట్ బోర్డ్ (డియుఎస్‌ఐబి), ఢిల్లీ టూరిజం అండ్ ట్రాన్స్‌పోర్టేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (డిటిటిడిసి), మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ ఢిల్లీ (ఎంసిడి), న్యూఢిల్లీ మున్సిపల్ కౌన్సిల్ (ఎన్‌డిఎంసి) ఉన్నాయి. అవినీతి నిరోధక పర్యవేక్షక సంస్థ (సివిసి) ఇటీవల విడుదల చేసిన నివేదిక ప్రకారం, గత ఏడాది అందిన ఫిర్యాదులలో 4,118 బొగ్గు రంగ ఉద్యోగులకు సంబంధించినవి కాగా, 3,107 ఆర్థిక రంగానికి, 2,804 ఢిల్లీ ప్రభుత్వానికి, 2,722 పెట్రోలియం మంత్రిత్వ శాఖకు సంబంధించినవిగా ఉన్నాయి. ఢిల్లీ పోలీసులపై మొత్తం 2,633 ఫిర్యాదులు, రోడ్డు రవాణా, రహదారుల శాఖపై 2,139, అలాగే ఢిల్లీ పోలీసులను మినహాయించి కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు సంబంధించి 2,036 ఫిర్యాదులు నమోదయ్యాయని ఆ నివేదిక పేర్కొంది. మానవ వనరుల అభివృద్ధి శాఖపై 2,030 అవినీతి ఫిర్యాదులు, కార్మిక మంత్రిత్వ శాఖపై 1,894, బీమా సంస్థలపై 1,536, టెలికమ్యూనికేషన్ రంగానికి సంబంధించి 1,469 ఫిర్యాదులు వచ్చినట్లు నివేదిక తెలిపింది. రక్షణ మంత్రిత్వ శాఖకు సంబంధించి 1,410 ఫిర్యాదులు, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ శాఖపై 1,123, ఉక్కు మంత్రిత్వ శాఖకు సంబంధించి 1,023, తపాలా శాఖపై 1,003 ఫిర్యాదులు నమోదయ్యాయని అందులో పేర్కొన్నారు. అవసరమైన చర్యల కోసం సివిసి నుండి సివిఓలకు (చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్లు) అందిన ఫిర్యాదుల వివరాలను కూడా ఈ నివేదిక వెల్లడించింది. మొత్తం 18,651 ఫిర్యాదులలో, అత్యధికంగా 4,110 ఫిర్యాదులు జిఎన్‌సిటిడి(ఢిల్లీ ప్రభుత్వం) మినహా ఇతర స్థానిక సంస్థలకు సంబంధించినవి కాగా, 1,749 బ్యాంకులపై, 1,428 రైల్వేలకు సంబంధించి, 1,318 పెట్రోలియం మంత్రిత్వ శాఖపై, 1,307 ఢిల్లీ ప్రభుత్వానికి సంబంధించి, 1,016 రక్షణ మంత్రిత్వ శాఖపై నమోదయ్యాయని నివేదిక తెలిపింది.

## ఆర్థిక వ్యవస్థను అందంగా మార్చలేరు

- మోదీ ప్రభుత్వం, వారి మీడియా ఎంతగా డప్పు కొట్టుకున్నా త్వరలో నిజం బయటపడుతుంది : జైరామ్ రమేశ్




**న్యూఢిల్లీ :** జిడిపి గణాంకాలపై మాజీ ఆర్థిక కార్యదర్శి సుభాష్ చంద్ర గార్గ్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, కాంగ్రెస్ పార్టీ బుధవారం మోదీ సర్కార్‌పై విమర్శలు గుప్పించింది. 'పిఆర్ ద్వారా జిడిపి గణాంకాలను అందంగా మార్చవచ్చేమో కానీ, అసలు ఆర్థిక వ్యవస్థను మార్చలేరు. ఈ విషయాన్ని ప్రభుత్వం అర్థం చేసుకోవాలి' అని ఎద్దేవా చేసింది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఎక్స్ వేదికగా గార్గ్ మాట్లాడిన వీడియోను పంచుకుంటూ ఈ ఘాటు విమర్శలు చేశారు. 'మోదీ ప్రభుత్వం, వారి మీడియా ఎంతగా డప్పు కొట్టుకున్నా, అంకెల గారిడీతో సృష్టించిన జిడిపి వృద్ధి అసలు నిజం త్వరలో బయటపడుతుంది. ఎందుకంటే వారు చెబుతున్న దానికి, సామాన్య ప్రజలు అనుభవిస్తున్న పరిస్థితులకు అస్సలు పొంతన లేదు. మాజీ ఆర్థిక కార్యదర్శి సుభాష్ గార్గ్ ఇప్పుడు ఈ అబద్ధపు ప్రచారాన్ని బట్టబయలు చేశారు. ఆయన అంచనా ప్రకారం, దేశ నిజమైన జిడిపి వృద్ధి రేటు 7.8 శాతం కాదు, కేవలం 2.6 శాతం మాత్రమే. అయితే ఆర్థిక వ్యవస్థ నిజంగా బలంగా ఉండాలని మేము కోరుకుంటున్నాం. కానీ బలమైన ఆర్థిక వ్యవస్థ అనేది అబద్ధాల పునాదిపై సృష్టించిన అంకెలను అందంగా చూపించడం ద్వారా రాదు. నిజాన్ని ఒప్పుకోవడం ద్వారానే వస్తుంది. అందువల్ల ప్రభుత్వం మొదట మన అసలు ఆర్థిక పరిస్థితిని అంగీకరించి, ఆ తర్వాత తగు సంస్కరణలు చేపట్టాలి. ఇందుకోసం యువతకు ఉద్యోగాలు ఇవ్వాలి. చిన్న పరిశ్రమలను, ప్రైవేటు పెట్టుబడులను పెంచాలి. ప్రజల ఆదాయం, వస్తువుల కొనుగోళ్లు పెరగాలి. పేదధనిక వ్యత్యాసాలు తగ్గాలి. మోదీ ప్రభుత్వం కొద్ది మంది పారిశ్రామికవేత్తలకే కొమ్ముకాయకుండా, మార్కెట్లో అందరికీ సమాన పోటీ ఉండేలా చూడాలని' అని జైరాం రమేశ్ అన్నారు. 'మోదీ ప్రభుత్వం ఒకటి అర్థం చేసుకోవాలి. పిఆర్ ద్వారా జిడిపి చిత్రాన్ని అందంగా మార్చవచ్చు. కానీ ఆర్థిక వ్యవస్థను కాదు. ఏ జిడిపిని చూసి ప్రజలందరినీ దీపావళి జరుపుకోవాలని, పటాకులు కాల్చాలని మిస్టర్ మోదీ కోరుతున్నారో, అదే జిడిపిపై ఆయన ప్రభుత్వంలో పనిచేసిన మాజీ ఆర్థిక కార్యదర్శే తీవ్రమైన ప్రశ్నలు అడుగుతున్నారు' అని జైరాం రమేశ్ విమర్శించారు.

# దీక్ష విరమించండి

- మనోజ్ జరాంగేకు జాల్నా కలెక్టర్ విజ్ఞప్తి



**జాల్నా :** మరాఠా రిజర్వేషన్ సమస్యపై కార్యకర్త మనోజ్ జారంగే చేపట్టిన నిరాహార దీక్ష బుధవారం నాటికి ఐదవ రోజుకు చేరుకుంది. ఆయన ఆరోగ్యం క్షీణిస్తుండటంతో వైద్యులు ఆందోళన వ్యక్తం చేయగా, జాల్నా జిల్లా కలెక్టర్ దీక్షను విరమించాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు. జారంగే ఆరోగ్య పరిస్థితులను పరిశీలించిన వైద్య అధికారి కార్యకర్త రక్తంలో చక్కెర స్థాయిలు పడిపోయాయని తెలిపారు. నిరసన ప్రదేశంలో ఉన్న వైద్యుల బృందం ఆయనకు ఐవి ద్రవాలు తీసుకోవాలని సూచించినప్పటికీ, ఆయన నిరాకరించారని ఆ వైద్యుడు చెప్పారు. మరాఠాలకు రిజర్వేషన్ కల్పించడం, గెజిట్ రికార్డుల ఆధారంగా తక్షణమే కున్బీ కుల ధృవీకరణ పత్రాలను జారీ చేయడం వంటి డిమాండ్లతో జారంగే ఆగస్టు 29న జాల్నా జిల్లాలోని అంతర్వాలి సరతి వద్ద ఈ నిరవధిక నిరాహార దీక్షను ప్రారంభించారు. తన డిమాండ్లు నెరవేరకపోతే ఆందోళనను ఉధృతం చేసి, దానిని ముంబైకి తీసుకెళ్తానని కూడా ఆయన హెచ్చరించారు. దీక్షను విరమించేలా ఒప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలలో భాగంగా, జాల్నా కలెక్టర్ అషిమా మిట్టల్ మంగళవారం రాత్రి నిరసన ప్రదేశంలో జారంగేను కలిశారు. ఈ సమావేశంలో, మరాఠా రిజర్వేషన్‌కు సంబంధించి ప్రభుత్వం తీసుకున్న చర్యలను మిట్టల్ వివరించారు. అయితే, ఆమె ప్రభుత్వ వైఖరిని సమర్థించడానికి వచ్చారా అని ప్రశ్నించిన జారంగే, ఈ డిమాండ్లు రాష్ట్ర స్థాయి నిర్ణయాలకు సంబంధించినవని పేర్కొంటూ, ఆమె ఈ విషయంలో జోక్యం చేసుకోవద్దని కోరారు. తనకు ఆమె పట్ల గౌరవం ఉందని, కానీ ఈ సమస్యపై ఆమె ఇచ్చిన వివరణను అంగీకరించబోనని జారంగే మిట్టల్‌తో చెప్పారు. తనతో చర్చలు జరపడానికి ప్రభుత్వం ఆమెను అనవసరంగా పంపుతోందని ఆరోపించిన ఆయన, ఇకపై ఈ ఆందోళనకు సంబంధించి తనను కలవడానికి రావద్దని ఆమెను కోరారు. మరాఠాలు, కున్బీల మధ్య వంశావళి సంబంధాలను ధృవీకరించే 58 లక్షల రికార్డులు లభించాయని జారంగే పేర్కొన్నారు, అలాగే ప్రభుత్వం ఆ సంఖ్యను తగ్గించడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

## నేపాల్‌కు భారత్ మరింత
# సహాయక సామగ్రి పంపిణీ




**న్యూఢిల్లీ :** వరదలతో అతలాకుతలమైన నేపాల్‌కు భారత్ ఆపన్న హస్తం అందిస్తోంది. అందులో భాగంగా బుధవారం 11 మంది సభ్యుల సహాయక బృందంతో పాటు ఐదు టన్నులకు పైగా అత్యవసర మందులను పంపింది. నేపాల్ అధికారుల సమాచారం ప్రకారం, ప్రభావిత ప్రాంతాల నుండి సహాయక సిబ్బంది మరిన్ని మృతదేహాలను వెలికితీయడంతో గత వారం సంభవించిన ఆకస్మిక వరదల కారణంగా మరణించిన వారి సంఖ్య 1,000 దాటింది. అత్యవసర బృందాలు 12,000 మందికి పైగా ప్రజలను రక్షించినప్పటికీ, గాలింపు, సహాయక చర్యలు కొనసాగుతుండగా సుమారు 4,000 మంది ఇంకా ఆచూకీ లేకుండా పోయారు. 'ఐదవ భారతీయ విమానం నేపాల్‌కు బయలుదేరింది. ఇందులో ప్రత్యేక పరికరాలతో కూడిన 11 మంది సభ్యుల సహాయక బృందం, 5.5 టన్నుల అత్యవసర మందులు ఉన్నాయి' అని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ సోషల్ మీడియాలో తెలిపారు. భారత్ ఇప్పటికే నేపాల్‌కు మొత్తం 68.5 టన్నుల సహాయక సామగ్రిని అందించింది. గాలింపు, సహాయక చర్యల కోసం అవసరమైన పరికరాలతో పాటు, వైద్యులు, పారామెడిక్స్ బృందాన్ని అలాగే సాంకేతిక నిపుణుల బృందాన్ని కూడా న్యూఢిల్లీ పంపింది. హిమాలయ దేశమైన నేపాల్‌ను ఆకస్మిక వరదలు తాకిన ఆగస్టు 26న, ప్రధాని నరేంద్ర మోదీ తన నేపాల్ సహచరుడు బాలేంద్ర షాతో మాట్లాడిన కొద్ది గంటలకే భారత్ మొదటి విడత సహాయక సామగ్రిని పంపింది. ఈ పరిస్థితిని ఎదుర్కోవడానికి సాధ్యమైనంత మానవతా సహాయం అందిస్తామని మోదీ షాకు హామీ ఇచ్చారు. స్థానిక అధికారుల ప్రకారం, ఈ వరదల వల్ల ప్రధానంగా మధ్య నేపాల్‌లో 35 వాహనాల రాకపోకలకు అనువైన వంతెనలు, 45 సస్పెన్షన్ వంతెనలు, 40 కిలోమీటర్ల తారు రోడ్లు దెబ్బతిన్నాయి.

## హామీల అమలుపై ఎన్‌సి, బిజెపి
# పోటాపోటీ నిరసనలు




**న్యూఢిల్లీ :** జమ్ముకశ్మీర్‌లో 2019లో ఆర్టికల్ 370 రద్దు చేసిన తరువాత తొలిసారి బుధవారం పెద్ద రాజకీయ పార్టీలు నిరసనలు వ్యక్తం చేశాయి. కశ్మీర్ ప్రజలకు ఇచ్చిన హామీల అమలు విఫలం చెందారని అధికార నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సి) ప్రతిపక్ష బిజెపి ఒకదానిపై ఒకటి ఆరోపణలు చేసుకున్నాయి. జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామన్న హామీని బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నెరవేర్చలేదని నేషనల్ కాన్ఫరెన్స్ ఆరోపించగా, ఎన్నికల హామీలను నెరవేర్చడంలో ఎన్‌సి ప్రభుత్వం విఫలమైందని బిజెపి ఆరోపించింది. రాజ్‌బాగ్‌లోని గిందున్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ వద్ద భారీ సంఖ్యలో సమావేశమైన ఎన్‌సి మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర హోదా పునరుద్ధరణను డిమాండ్ చేస్తూ జవహర్ నగర్‌లోని బిజెపి ప్రధాన కార్యాలయం వైపు ర్యాలీగా వెళ్తుండగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణలో జాప్యంపై కేంద్రానికి వ్యతిరేకంగా నిరసన తెలిపేందుకు బిజెపి కార్యాలయాన్ని ముట్టడించాలని (ఘేరావ్) ఆ పార్టీ తలపెట్టింది. అయితే, భారీ సంఖ్యలో మోహరించిన పోలీసులు, ఇతర భద్రతా దళాలు నిరసనకారులు జవహర్ నగర్ వైపు వెళ్లకుండా అడ్డుకున్నాయి. ఈ క్రమంలో తమ ఎమ్మెల్యేల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించారని ఎన్‌సి ఆరోపించింది. జెకెఎన్‌సి చేపట్టిన శాంతియుత నిరసనను ముందుకు సాగకుండా అడ్డుకున్నారని, ప్రజలు ఇందులో పాల్గొనకుండా చేశారని, ప్రజాప్రతినిధుల పట్ల దురుసుగా ప్రవర్తించారని ఎన్‌సి ట్విట్టర్ వేదికగా మండిపడింది. అయితే సచివాలయం బయట బిజెపి నిరసన చేపట్టినప్పుడు మాత్రం వారిని అనుమతించడం సిగ్గుచేటు అని మండిపడింది. అయితే ఎన్‌సి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపేందుకు వందలాది మంది బిజెపి నాయకులు, కార్యకర్తలు లాల్ చౌక్‌లోని క్లాక్ టవర్ వద్ద సమావేశమయ్యారు. నిరసనకారులు జమ్ముకశ్మీర్ ప్రభుత్వ ప్రధాన కార్యాలయమైన సివిల్ సెక్రటేరియట్‌ను ముట్టడించాలని ప్రణాళిక వేసినప్పటికీ, హరి సింగ్ హై స్ట్రీట్ వద్ద పోలీసులు వారిని అడ్డుకున్నారు. పార్టీ కార్యకర్తలనుద్దేశించి అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు సునీల్ శర్మ మాట్లాడుతూ ప్రజలు కష్టాలు పడుతున్నారని, కానీ వారి సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ఏమీ చేయడం లేదన్నారు. నిష్పక్షపాత నియామకాలు జరపకుండా ఉద్యోగాలను అమ్ముకోవడం; స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం; విచ్చలవిడి అవినీతి, విద్యుత్ ఛార్జీల పెంపు ఈ నిరసన నాలుగు సమస్యల చుట్టూ కేంద్రీకృతమై ఉందని ఆయన అన్నారు. రాష్ట్ర హోదా అంశాన్ని అబ్దుల్లా, అతని పార్టీ కేవలం చిలుకలా వల్లెవేస్తున్నారని, పరిపాలనపై దృష్టి పెట్టడం లేదని కూడా శర్మ ఆరోపించారు.

## రైతులు, ఉపాధ్యాయులపై డిఎంకె పెట్టిన
# కేసులను ఎత్తివేస్తున్నాం

- అసెంబ్లీలో తమిళనాడు సిఎం ప్రకటన



**న్యూఢిల్లీ :** తమిళనాడులో అధికారంలోకి వచ్చిన టివికె ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. గత డిఎంకె ప్రభుత్వ హయాంలో రైతులు, ఉపాధ్యాయులపై నమోదైన కేసులను పూర్తిగా ఉపసంహరించుకుంటున్నట్లు ముఖ్యమంత్రి విజయ్ అసెంబ్లీలో ప్రకటించారు. ఈ నిర్ణయం ద్వారా నిరసనకారులకు భారీ ఊరట లభించినట్లయింది. 2021 మే నుంచి 2026 మధ్య కాలంలో ఎంకె స్టాలిన్ నేతృత్వంలోని డిఎంకె ప్రభుత్వం.. సిప్‌కాట్ పారిశ్రామిక వాడ, పరందూర్ విమానాశ్రయం వంటి ప్రాజెక్టులను వ్యతిరేకిస్తూ శాంతియుతంగా నిరసనలు తెలిపిన వారిపై అమానుషంగా వ్యవహరించిందని విజయ్ విమర్శించారు. ఆ సమయంలో రైతులు, ఉపాధ్యాయులపై పలు కేసులు నమోదు చేశారని, అవి ఇప్పటికీ పెండింగ్‌లో ఉండటంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజల న్యాయమైన డిమాండ్లకు తమ ప్రభుత్వం అండగా నిలుస్తుందని విజయ్ స్పష్టంచేశారు. కేసుల ఎత్తివేత నిర్ణయం ప్రభుత్వ పాలనపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతుందని అభిప్రాయపడ్డారు. ఇదిలాఉండగా, 'నీట్' కు వ్యతిరేకంగా నిరసన తెలిపిన విద్యార్థులపై కేసులను ఉపసంహరించుకోవాలని సిపిఐ, ఎన్‌ఎల్‌సి ఆందోళనకారులపై కేసులను రద్దు చేయాలని పిఎంకె పార్టీలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. అయితే ఆ డిమాండ్లపై టివికె ప్రభుత్వం నుంచి ఇంకా ఎటువంటి స్పందన రాలేదు.

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**

**ARB.NO. 145 of 2025**

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., HANAMKONDA -II Branch**

**... Disputant**

AND

**Sri. Cheruku Vishisht Reddy & Others**

**... Opponents**

3. Sri. Saindla Srikanth, S/o, Srinivas, Age: 32 Yrs,Occ: Private Employee, H.No: 2-11-12/A, Saraswathi Nagar,Gopalpur -X-Roads,Hanamkonda.
4. Smt. Alajpuri Radhika, W/o, Madhan Kumar, Age: 46 Yrs, Occ: Private Employee, R/o: H.No: 2-11-12/A, Saraswathi Nagar, Gopalpur-X-Roads, Hanamkonda.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.**11-09-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**

**ARB.NO. 146 of 2025**

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., HANAMKONDA -II Branch**

**... Disputant**

AND

**Mr. Banothu Padma & Others**

**... Opponents**

1. Mr. Banothu Padma, W/o, Devula, Age: 27 years, Occ:House Wife, H.No:2-69, Suryanayak Thanda, Gangirenigudem, Shyampet, Warangal.
2. Mr. Porika Ramesh, S/o, Haridas, Age: 42 Years, Occ:TGT Hindi, O/o.TS Modal School, Bandarupally, Mulugu, H.No:3-20, Annampally, Jaggannapet, Mulugu.
3. Mr. Mandapelly Krishna, S/o, Sanjeeva, Age: 40 Years, Occ:PGT Economics, O/o: T.S. Model School, Bandarupally, Mulugu, H.No:2-197, Athmakur, Penchikalapeta, Warangal.
4. Mr. Malothu Ramesh, S/o, Lalu, Age: 40 Years, Occ: PGT Botony, O/o. TS Model School, Bandarupally, Mulugu, H.No:2-69, Suryanayak Thanda, Gangirenigudem, Shyampet, Warangal.
5. Mr. Malothu Jawahar, S/o, Lalu Nayak, Age: 36 Years,Occ: Police Conistable, O/o. Police Station Warangal Trafic, H.No: 2-4-843/1, Gokul Nagar, Hanamkonda.
6. Mr. Bolle Ramesh, S/o, Sambaiah, Age: 38 Years, Occ: Police Constable, O/o:Police Station Subedari, H.No:4-54, Ambedkar Colony, Puligilla, Madikonda,Hanumakonda.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.**11-09-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**

**ARB.NO. 179 of 2025**

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., WARANGAL-II Branch**

**... Disputant**

AND

**Mr. VADLURI SHYAM KUMAR & Others**

**... Opponents**

1. Mr. VADLURI SHYAM KUMAR, S/o. VENKATESHWARLU, aged about: 42 years, Occ:Business, R/o. H.No: 10-4-118, FLAT No: 202, VIJAYA LAXMI COMPLEX, GIRMAJIPET, WARANGAL.
2. Mr. PUSALA SATYANARAYANA, S/o. RAMA CHANDRAM, aged about 40 years, Occ: Business, R/o. H.No. 15-6-134, NEAR PEDDAMORI, PAPAIPET, WARANGAL.
3. Mr. KALVACHARLA NAGA RAJU, S/o. VENKATARAMANA, aged about 41 years, Occ: Business, R/o. H.No. 16-4-464/A/1, BACK SIDE WALL MART, SHIVA NAGAR, WARANGAL.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **11-09-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**

**ARB.NO. 126 of 2025**

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., KU X ROAD Branch**

**... Disputant**

AND

**Mr. Vaddepally Akhil, & Others**

**... Opponents**

1. Mr. Vaddepally Akhil, S/o, Ramesh, Age: 26 Years, Occ: Auto Driver, H.No: 13-172, Ambedkar Nagar, Seethampet, Hasanparthy, Warangal.
2. Mr. Cheripalli Umesh, S/o, Chinnaiah, Age: 29 Years, Occ:Private Employee, H.No:6-57, Shanigaram, Kamalapur, Warangal.
3. Mr. Cheripalli Dinesh, S/o, Chinnaiah, Age: 20 Years, Occ: Private Employee, H.No: 6-57, Laxmipur, Parkal Road, Shanigaram, Kamalapur, Warangal.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.**11-09-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**

**ARB.NO. 125 of 2025**

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., KU X ROAD Branch**

**... Disputant**

AND

**Mrs. Esampally Kalpana& Others**

**... Opponents**

1. Mrs. Esampally Kalpana, W/o, Mahender, Age:38 Years, Occ: House Wife, H.No: 4-60, S.C. Colony, Kaniparthy, Warangal.
2. Mr. Esampally Mahender, S/o, Uppalaiah, Age:42 Years, Occ: Police Constable, O/o.Karimnagar Traffiic, H.No: 4-60, S.C. Colony, Kaniparthy, Warangal.
3. Mr. Uppu Vidya Sagar, S/o, Sadaiah, Age:43 Years, Occ:Police Constable, O/o. Vangara, H.No: 4-89,Yadava Nagar, Gudur, Kamalapur, Warangal.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.**11-09-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**

**ARB.NO. 127 of 2025**

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., KU X ROAD Branch**

**... Disputant**

AND

**Mr. Burra Sharath Chandra & Others**

**... Opponents**

3. Mr. Arelly Bunny, S/o, Nagaraju, Age: 27 Years, Occ: Private Employee, H.No:1-44, Duggondi, Warangal.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **11-09-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**

**ARB.NO. 128 of 2025**

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., KU X ROAD Branch**

**... Disputant**

AND

**Mr. Thota Raghunandan& Others**

**... Opponents**

1. Mr. Thota Raghunandan, S/o, Papaiah, Age: 47 Years, Occ: Business, H.No: 1-115, Kapuwada, Gudur, Kamalapur, Hanamkonda.
2. Mr. Adla Kumaraswamy, S/o, Venkatamallu, Age: 54 Years, Occ: SGT, O/o: Zpss, Atmakur, Hanamkonda, H.No: 11-26-121, Kothawada, Warangal.
3. Mr. Chepuri Sree Rama Rao, S/o, Laxminarsimha Rao, Age: 60 Years, Occ: SA, O/o: ZPHS Velisa, Tekumatla, H.No:2-8-742, Bhavani Nagar, Hanamkonda.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.**11-09-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**

**ARB.NO. 131 of 2025**

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., HANAMKONDA -II Branch**

**... Disputant**

AND

**Ms. Vallem Radha, & Others**

**... Opponents**

2. Mr. Vallem Indrasena Reddy, S/o, Venkat Reddy, Age:46 years, Occ:Suprintendent CPO,H.No:1-7-156, Revenue Colony, Subedari, Hanamkonda, Wranagal.
3. Mr. Mysa Srinivasulu, S/o, Veeraswamy, Age: 53 Years, Occ:SuprintendentCPO, H.No:3-14-342, Durga Colony, KUC Road, Hanamkonda.
4. Mr. Odela Srinivas, S/o, Eshwaraiah, Age:46 years, Occ:Police Constable, ccs Peddapally, H.No.17-5-22, Santhoshnagar, Godavarikhani, Ramagundam.
7. Mr. Vallem Mamatha, W/o, Indrasena Reddy, Age: 45 years, Occ:House Wife, H.No.1-7-156, Revenue Colony, Subedari, Hanamkonda.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.**11-09-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**

**ARB.NO. 132 of 2025**

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., HANAMKONDA Branch**

**... Disputant**

AND

**Ms.Mohammad Gousiya Begum & Others**

**... Opponents**

2. Mr. Mohammed Asif, S/o, Yousuf Ali, Age: 36 years, Occ: Jr. Linemen, O/o. SPDCL, Nalgonda, R/O. H.No: 4-10-360/1, Shanthi nagar, Mushyampally road, Nalgonda.
3. Mr. Mohammed Habeed Shareef, S/o. Khaja Shareef, Age:45 Years, Occ: Police Constable, Emp Id. 1903111,O/o. SHO, Devarakonda, Nalgonda, H.No:19-1-15, Hanumannagar, Devarakonda, Near Govt. College, Nalgonda.
5. Mr. Kasturi Ashok, S/o, Laxminarayana, Age: 55 Years, Occ: Panchayath Secretary ,O/o. MPDO, Nampally, Nalgonda, H.No: 4-33, Koppolu, Gurrampode, Nalgonda.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.**11-09-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**

**ARB.NO. 134 of 2025**

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., HANAMKONDA Branch**

**... Disputant**

AND

**Best Choice True Cars Prop: Jangam Srikanth & Others**

**... Opponents**

2. Ms. Teegala Sravanthi, W/o, Satheesh Kumar, Age: 35 years, Occ: Business, H.No.1-85, Keshavapur, Elkathurthy, Hanumakonda.
3. Mr. Aenugula Praveen, S/o, Manik Prabhu, Age: 48 Years, Occ: Business, H.No: 13-2-445,446,Jai Hanumannagar,Near Mahankali temple, Asif nagar, Hyderabad.
4. Mr. Ksheerasagar Sudhir, S/o, Krishna, Age: 52 Years, Occ: Business, H.No: 2-4-1023, Kachiguda, Himayath Nagar, Hyderabad.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.**11-09-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

# అమెరికాకు శిక్ష తప్పదు : ఇరాన్

## హోర్ముజ్ వద్ద వివాహ వేడుకపైకి క్షిపణులు...టెహ్రాన్ ప్రతీకార దాడులు



**టెహ్రాన్/న్యూయార్క్ :** చేసిన నేరాలకు శిక్ష తప్పదని అమెరికాకు ఇరాన్ తేల్చిచెప్పింది. హోర్ముజ్ జల సంధి వద్ద పౌరులపై దాడులతో ఆగ్రహం వ్యక్తంచేసింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత పెంచే విధంగా ఇరాన్‌పై అమెరికా తాజా దాడులు చేసింది. సిరిక్ కౌంటీలో వివాహ వేడుక జరుగుతుండగా దాడి చేసి పౌర హత్యలకు పాల్పడింది. పెళ్లి వేడుక జరుగుతున్న ఇంటిపై క్షిపణి శకలాలు పడి ఓ చిన్నారి సహా ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో 50 మంది గాయపడ్డారు. ఈ దాడులను ఇరాన్ తీవ్రంగా పరిగణించింది. మానవ హక్కుల పరిరక్షులమని చెప్పుకునే వారి కపటత్వానికి ఈ ఘటన నిదర్శనమని వ్యాఖ్యానించింది. మినాబ్, లామెర్డ్‌లో హింసాత్మక సన్నివేశం మళ్లీ సిరిక్‌లో కనిపించిందని పేర్కొంది. హోర్ముజ్ జలసంధి కోస్తా ప్రాంతంలో సిరిక్ ఉన్నది.

గగనతల రక్షణ వ్యవస్థలు, రాడార్ వ్యవస్థలు, మేరీటైమ్ ఆస్తులు, మైన్‌లు పరిచే సామర్థ్యాల, కమ్యూనికేషన్ కేంద్రాలు దెబ్బతీసే విధంగా అమెరికా దాడులు చేసినట్లు ఎక్స్ మాధ్యమంగా యుఎస్ సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. అనుకున్న లక్ష్యాలను తమ దళాలు ధ్వంసం చేసినట్లు పేర్కొంది. ఈ దాడులలో చిన్నారి సహా అనేక మంది అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోవడంపై ఇరాన్ అత్యున్నత రాయబారి మహమ్మద్ బాఘెర్ గాలిబాఫ్ మండిపడ్డారు. 'అమెరికా ఓ సైతాను. ఈ దేశం తన శక్తిని ఓ సైతాను వలే వాడుకుంటోంది. సైతాను తరహా లక్ష్యాలు ఎంచుకుంటోంది.

**ఇరాన్ ప్రతీకార దాడులు :** అమెరికా దాడులకు ఇరాన్ దీటుగా బదులిచ్చింది. బహ్రెయిన్, కువైట్, జోర్డాన్‌లోని అమెరికా ఆస్తులపై విరుచుకుపడింది. యుఎఇలోని అల్ దాఫ్రా, అల్ మిన్హాద్ వద్ద అమెరికా దళాల స్థావరాలు, రాడార్ వ్యవస్థలు లక్ష్యంగా పదుల సంఖ్యలో డ్రోన్లు ప్రయోగించినట్లు ఇరాన్ సైన్యం వెల్లడించింది. భీకరంగా ప్రతీకార దాడులు జరిగాయని పేర్కొంది.

**మొజ్తాబా ఖామేనీ హెచ్చరికలు :**
మర్చిపోలేని గుణపాఠం చెబుతామంటూ అమెరికాను ఇరాన్ అధినేత మొజ్తాబా ఖామేనీ హెచ్చరించారు. ఇరాన్‌పై అసలు ఎందుకు దాడి చేశామంటూ అమెరికా తలబాదుకునే పరిస్థితిని తమ సాయుధ దళాలు కల్పిస్తాయన్నారు. హోర్ముజ్ పరిధి రవాణా మార్గాల్లో సీ మైన్స్ తొలగించినట్లు ప్రకటించిన అమెరికా... ఆ వెంటనే ఇరాన్ మళ్లీ సీ మైన్స్ పరిచేందుకు సిద్ధమైందని ఆరోపిస్తూ క్షిపణి దాడులు చేసింది. నెల రోజులుగా ఆగిన ఘర్షణలు తిరిగి మొదలయ్యే పరిస్థితి తెచ్చింది. దక్షిణ ఇరాన్‌తో పాటు హోర్ముజ్ వెంబడి దాడులు చేసింది. వివాహ వేడుకతో పాటు చాబహార్, కొనరాక్ ప్రాంతాలపై క్షిపణులు ప్రయోగించింది. దీంతో మొజ్తాబా ఆగ్రహం వ్యక్తంచేశారు.

**కుప్పకూలిన ఇరాన్ ఆర్థిక వ్యవస్థ : ట్రంప్ :** ఇరాన్ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతోందని, హోర్ముజ్ జల సంధి దాదాపుగా తమ నియంత్రణలోకి వచ్చిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇరాన్‌ను బలవంతంగా చర్చలకు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు వచ్చిన వార్తలను ఆయన ట్రూత్ సోషల్ మాధ్యమంగా తోసిపుచ్చారు.

**ఇరాన్‌కు రష్యా సూపర్‌సోనిక్ క్రూయిజ్ మిస్సైల్ టెక్నాలజీ :** ఇరాన్‌కు రష్యా రహస్యంగా సూపర్ సోనిక్ క్రూయిజ్ మిస్సైళ్లను అభివృద్ధి సహకరిస్తున్నట్లు తెలిసింది. సి430ఎల్ పేరుతో ఈ మిషన్ చేపట్టినట్లు సమాచారం. రష్యన్ ఇంటెలిజెన్స్ నుంచి లీకైన సమాచారం ఆధారంగా అమెరికా యుద్ధ నౌకలను ఎదుర్కొనే విధంగా ఈ క్షిపణుల అభివృద్ధి జరుగుతున్నట్లు అంచనా వేశారు. 2023 నుంచి కార్యాచరణ కొనసాగుతోందని... రామ్‌జెట్ ప్రొపల్షన్ సిస్టవ్ అభివృద్ధి జరుగుతోందని సమాచారం. ధ్వనికి మించిన వేగంతో దూసుకెళ్లే క్రూయిజ్ క్షిపణుల ఇంజిన్లను ఈ టెక్నాలజీతో తయారు చేయవచ్చని తెలుస్తోంది. రామ్‌జెట్ ప్రొపల్షన్ సిస్టమ్‌ను ఇరాన్ సొంతంగా తయారు చేసిందని, రష్యా ఆ సాంకేతికను అందించలేదన్న వాదన వినిపిస్తోంది.

# నేపాల్‌కు తొలగని ముప్పు

## మళ్లీ భారీ వర్షాలు, వరదలు : ఉప్పొంగి ప్రవహిస్తున్న నదులు – ప్రజలు బిక్కుబిక్కు



**ఖాట్మండు :** హిమాలయ దేశానికి కోలుకోలేని దెబ్బ తగిలింది. మరోమారు భారీ వర్షాలు, వరదలు ముంచెత్తాయి. నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ప్రకృతి విపత్తు నుంచి తేరుకోని ప్రజలు తాజా పరిస్థితులతో బిక్కుబిక్కుమంటున్నారు. రుతుపవనాలు చురుగ్గా ఉండటంతో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. ప్రధాన నదుల ప్రవాహం ప్రమాద స్థాయికి చేరుకుంది. దీంతో దేశమంతటా వరద హెచ్చరికలు జారీ అయ్యాయి. అత్యంత అప్రమత్తంగా ఉండాలని, సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ప్రజలకు అధికారులు సూచనలు చేశారు.

నేపాల్ హైడ్రాలజీ అండ్ మెటియరాలజీ విభాగం ఫ్లడ్ ఫోర్‌కాస్టింగ్ డివిజన్ ప్రకారం బుధవారం ఉదయం 6 గంటలప్పటికి ప్రధాన నదుల్లో నీటి మట్టాలు ప్రమాద స్థాయిని దాటాయి. సింధూలి జిల్లాలోని సన్ కోశీ నది, గూర్ఖా జిల్లాలోని బుధి గండకి నది, దడెల్ధురా జిల్లాలోని మహాకాళి నదులు ఉప్పొంగాయి.

లమ్‌జంగ్ జిల్లాలోని మర్స్యంగ్ది నదిలో ప్రవాహం ప్రమాద స్థాయిని మించిపోయింది. అది ఇంకా పెరుగుతూనే ఉంది. దాంతో నదీ పరివాహక ప్రాంతాల్లో ముప్పు ఏర్పడింది. మర్స్యంగ్ది నది దిగువ ప్రాంతాలను అధికారులు అప్రమత్తం చేశారు. రాజధాని ఖాట్మండు సహా అనేక ప్రాంతాను వర్షాలు ముంచెతుండటంతో అధికార యంత్రాంగం అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. పరిస్థితులను నిశితంగా గమనిస్తూ, ప్రజలను ఎప్పటికప్పుడు హెచ్చరికలు/గమనికలు జారీచేస్తోంది.

**1,127కు చేరిన మృతుల సంఖ్య :**
నేపాల్ ఆకస్మిక వరదల్లో మృతిచెందిన వారి సంఖ్య 1,127కు చేరుకున్నది. మృతదేహాలకు తాత్కాలిక ఖననం కొనసాగుతోంది. ఖాట్మండులోని గోకర్ణలో శవాల పాక్షిక ఖనన కార్యక్రమం జరుగుతోంది. మృతుల డిఎన్ఎ నమూనాలు, ఫోటోలు, ఇతర కీలక సమాచారాన్ని భద్రపరుస్తున్నారు. చిత్వాన్‌లో 348 మృతదేహాలు లభ్యం కాగా నావల్‌పారసి ఈస్ట్‌లో 217, 190 నావల్ పారసి వెస్ట్‌లో, నువాకోట్‌లో 155, గూర్ఖాలో 66, దాడింగ్‌లో 59, రసువాలో 45, తానాహులో 36 చొప్పున మృతదేహాలను వెలికితీశారు. 1,113 మృతదేహాలకు శవపరీక్షలు, గుర్తింపు ప్రక్రియలు పూర్తి చేశారు. మరో 95 మృతదేహాలను బంధువులకు అప్పగించారు. గుర్తు తెలియని 911 మృతదేహాల వివరాలను నేపాల్ పోలీసులు తమ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశారు. కాగా, 6,541 మందిని భద్రతా సిబ్బంది కాపాడారు. ఇంతవరకు ఆచూకీ లభించని 4,858 మంది కోసం గాలింపులు కొనసాగుతున్నాయి.

# రామాలయ తొలి సిఇఒగా ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా



**న్యూఢిల్లీ :** ఆపరేషన్ సింధూర్ సమయంలో వెస్ట్రన్ ఎయిర్ కమాండ్‌కు నేతృత్వం వహించిన ఎయిర్ మార్షల్ (రిటైర్డ్) జితేంద్ర మిశ్రా, రామ మందిర నిర్వహణ, కార్యకలాపాలను పర్యవేక్షించే శ్రీ రామ్ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్‌కు తొలి సిఇఒగా బుధవారం నియమితులయ్యారు. ఈ పోస్టు కోసం వచ్చిన 5,585 దరఖాస్తుల నుండి ముగ్గురిని ఎంపిక చేయగా, అందులో మిశ్రా పేరును ఖరారు చేసినట్లు అధికారులు తెలిపారు. మందిర విరాళాల చోరీ ఆరోపణలపై చెలరేగిన వివాదం నేపథ్యంలో 62 ఏళ్ల మిశ్రాను సిఇఒగా నియమించారు. ఈ వివాదంలో ఎనిమిది మందిని అరెస్టు చేయడం, ప్రధాన కార్యదర్శిగా చంపత్ రాయ్ రాజీనామా చేయడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. రిటైర్డ్ జస్టిస్ ప్రమోద్ కోహ్లీ నేతృత్వంలో, రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ విష్ణుకాంత్ చతుర్వేది, మాజీ శాస్త్రవేత్త సురేష్ హవారే సభ్యులుగా ఉన్న సెర్చ్ కమిటీ మంగళవారం తన తుది నివేదికను ట్రస్ట్ కోశాధికారి గోవింద్ దేవ్‌గిరికి సమర్పించింది. వారి నాయకత్వం, నిర్వహణ నైపుణ్యం, నిజాయితీ, దార్శనికతను అంచనా వేసిన తర్వాత, కమిటీ ముగ్గురు అత్యంత అర్హతగల నిపుణులను సిఫార్సు చేసిందని కమిటీ కార్యదర్శి సమీర్ పాండా తెలిపారు. విరాళాల దుర్వినియోగం ఆరోపణలు వెలుగులోకి వచ్చినప్పటి నుండి ట్రస్ట్‌కు ఇది మూడవ సమావేశం. సిఇఒ ఎంపిక ప్రక్రియలో ఎఐ సహాయంతో స్క్రీనింగ్, అలాగే మాన్యువల్ అసెస్‌మెంట్ కూడా జరిగాయని ట్రస్ట్ అధికారులు తెలిపారు. అందిన 5,585 దరఖాస్తులలో, 600 మార్కుల ఫ్రేమ్‌వర్క్ కింద మూల్యాంకనం కోసం 3,577 మంది అభ్యర్థులు తమ వివరాలను సమర్పించారు. తదనంతరం, 470 లేదా అంతకంటే ఎక్కువ మార్కులు సాధించిన 108 మంది అభ్యర్థులను వర్చువల్ ఇంటరాక్షన్‌ల కోసం ఎంపిక చేశారు. ఆ తర్వాత, ఆగస్టు 11, 12 తేదీలలో అయోధ్యలో 16 మంది అభ్యర్థులను వ్యక్తిగతంగా ఇంటర్వ్యూ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని డియోరియా జిల్లాకు చెందిన మిశ్రా, ఆపరేషన్ సింధూర్‌లో తన పాత్రకు గాను సర్వోత్తమ్ యుద్ధ సేవా పతకాన్ని అందుకున్నారు. తన సుదీర్ఘ సైనిక వృత్తిలో ఆయనకు అతి విశిష్ట సేవా పతకం, విశిష్ట సేవా పతకం కూడా లభించాయని ఒక ప్రకటనలో తెలిపారు. 1986 డిసెంబర్ 6న భారత వైమానిక దళంలో ఫైటర్ పైలట్‌గా నియమితులైన మిశ్రా, 2026 ఏప్రిల్ 30న పదవీ విరమణ చేసే ముందు 39 సంవత్సరాలకు పైగా సేవలందించారు. పశ్చిమ వైమానిక దళ కమాండ్ అధిపతిగా, ఆపరేషన్ సింధూర్ సమయంలో ఐఎఎఫ్ యొక్క కీలక ఆపరేషనల్ కమాండ్‌లలో ఒకదానికి ఆయన బాధ్యత వహించారు. తద్వారా కమాండ్ విమానయానం, పరీక్షలు మరియు వ్యూహాత్మక బాధ్యతలతో కూడిన తన సుదీర్ఘ రికార్డుకు కార్యాచరణ కోణాన్ని జోడించారని ఒక ప్రకటన తెలిపింది. ఆయన పుణెలోని నేషనల్ డిఫెన్స్ అకాడమీ, బెంగళూరులోని ఎయిర్ ఫోర్స్ టెస్ట్ పైలట్స్ స్కూల్, అమెరికాలోని ఎయిర్ కమాండ్ అండ్ స్టాఫ్ కాలేజ్, యుకెలోని రాయల్ కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ స్టడీస్ పూర్వ విద్యార్థి. 3,000 గంటలకు పైగా విమానయానం చేసిన తన కెరీర్‌లో, ఆయన ఒక ఫైటర్ స్క్వాడ్రన్‌కు, రెండు ఫ్రంట్‌లైన్ ఎయిర్ బేస్‌లకు కమాండ్‌గా వ్యవహరించారు. ఆయన ఎయిర్‌క్రాఫ్ట్ అండ్ సిస్టమ్స్ టెస్టింగ్ ఎస్టాబ్లిష్‌మెంట్ (ఎఎస్‌టిఇ) కమాండెంట్‌గా కూడా పనిచేశారు. మిశ్రా ఎయిర్ హెడ్‌క్వార్టర్స్‌లో ఆపరేషనల్ ప్లానింగ్ అండ్ అసెస్‌మెంట్ గ్రూప్ డైరెక్టర్‌తో సహా పలు ఉన్నత పదవులను కూడా నిర్వహించారు. జనవరి 1, 2025న వెస్ట్రన్ ఎయిర్ కమాండ్ బాధ్యతలు స్వీకరించడానికి ముందు, ఆయన ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్ (ఆపరేషన్స్) డిప్యూటీ చీఫ్‌గా పనిచేశారు.

# వైఎస్ ప్రారంభించిన ప్రాజెక్టులు పూర్తి చేస్తా

**ఆగిపోయిన ప్రాణహిత-చేవెళ్ల, ఎస్ఎల్‌బిసి, కల్వకుర్తి పూర్తి చేసి తెలంగాణ సమాజానికి అంకితం ఇస్తాం**

**వైఎస్ రాజశేఖర్ రెడ్డి అవార్డ్స్ 2026 కార్యక్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి**

**రానున్న రోజుల్లో రాహుల్‌ను ప్రధానిని చేయాలని పిలుపు**



**న్యూఢిల్లీ :** తెలంగాణ ప్రాంతంలో సాగునీరు అందించేందుకు ప్రాణహిత–చేవెళ్ల, కల్వకుర్తి ఎత్తిపోతల, ఎస్ఎల్‌బిసి టన్నెల్ ప్రాజెక్టులను ప్రారంభించింది వైఎస్ రాజశేఖర్ రెడ్డేనని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి కొనియాడారు. ఆనాడు ఆగిపోయిన ప్రాణహిత–చేవెళ్ల, ఎస్ఎల్‌బిసి, కల్వకుర్తి ప్రాజెక్టులను నూటికి నూరు శాతం పూర్తి చేసి తెలంగాణ సమాజానికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు. వైఎస్ఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్న ఆయన, రానున్న రోజుల్లో రాహుల్‌గాంధీని ప్రధానిని చేయడమే వైఎస్ఆర్‌కు అర్పించే అత్యున్నత నివాళి అని వ్యాఖ్యానించారు. ఢిల్లీలో బుధవారం నిర్వహించిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి అవార్డ్స్ 2026 కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రైతులకు ఉచిత విద్యుత్ ఫైలుపై తొలి సంతకం చేశారని రేవంత్ రెడ్డి తెలిపారు. ఆనాడు రూ.1,300 కోట్ల విద్యుత్ బకాయిలను రద్దు చేసి, రైతులపై ఉన్న కేసులను ఎత్తివేసి వారి గుండెల్లో రారాజుగా నిలిచారన్నారు. అదే విధంగా వైఎస్ అభిమానులకు ఒక చారిత్రక సత్యాన్ని గుర్తుచేస్తున్నానంటూ సిఎం స్పష్టం చేశారు. రెండోసారి ప్రమాణస్వీకారం చేసిన తర్వాత రాహుల్‌గాంధీని దేశ ప్రధానిని చేయడమే తన జీవిత లక్ష్యమని వైఎస్ఆర్ స్పష్టంగా చెప్పారని, కానీ ఆ కోరిక తీరకుండానే కన్నుమూశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం దేశ ప్రజలు కష్టాల్లో ఉన్నారని, ఈ చారిత్రక సందర్భంలో దేశానికి రాహుల్ గాంధీ వంటి బలమైన నాయకుడి అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో మనమంతా కలిసికట్టుగా శ్రమించి, రానున్న ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానిని చేసి వైఎస్ఆర్ ఆఖరి కోరికను నెరవేర్చాలని పిలుపునిచ్చారు. దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ విద్య, నీటిపారుదల రంగాలకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చారని, ఆయన ముందుచూపు వల్లే దేశం ఆకలి కేకల నుంచి ఆహార ధాన్యాలను ఎగుమతి చేసే స్థాయికి ఎదిగిందని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి కొనియాడారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ అగ్రికల్చర్ యాక్ట్ తెచ్చి అసైన్డ్ భూములను పేదలకు పంపకం చేయడమే కాకుండా, రైతుల పంటలకు మద్దతు ధరను తీసుకొచ్చిన ఘనత సాధించారన్నారు. అలాగే సోనియా గాంధీ తెచ్చిన ఆహార భద్రత చట్టం, కాంగ్రెస్ హయాంలో వచ్చిన పిడిఎస్ రేషన్ వ్యవస్థ వల్లే నేడు తెలంగాణలో 3 కోట్ల 48 లక్షల మందికి సాంబబియ్యం అందించగలుగుతున్నామని గుర్తుచేశారు.

### వైఎస్‌కు రేవంత్‌రెడ్డి నివాళి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో తనదైన ముద్ర వేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహా నేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి అని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా బుధవారం ఢిల్లీలోని సిఎం అధికారిక నివాసంలో వైఎస్ఆర్ చిత్రపటానికి ముఖ్యమంత్రి పుష్పాంజలి ఘటించారు. సాగు నీటి ప్రాజెక్టులు, ఔటర్ రింగు రోడ్డు వంటి అభివృద్ధి పనులు, రుణమాఫీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ పథకాలతో పరిపాలనపై చెరగని ముద్ర వేసిన నాయకుడు డాక్టర్ వైఎస్ఆర్ సేవలను సిఎం స్మరించుకున్నారు. కీ.శే. వైఎస్ఆర్‌కు నివాళులు అర్పించిన వారిలో రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపిలు డాక్టర్ మల్లు రవి, ఎం.అనిల్ కుమార్ యాదవ్, సురేశ్ షెట్కార్, పోరిక బలరాం నాయక్ ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతానికి..
# దృఢంగా కట్టుబడి ఉండాలి

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులకు రాహుల్ గాంధీ పిలుపు

**నాసిక్ (మహారాష్ట్ర) :** పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి ఉంటూ, ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని కాంగ్రెస్ ముఖ్యనేత రాహుల్‌గాంధీ జిల్లా స్థాయి కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు. బుధవారం మహారాష్ట్రలోని నాసిక్ సమీపంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల కోసం ఏర్పాటు చేసిన శిక్షణా శిబిరంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మార్షల్ ఆర్ట్స్ అభ్యాసకుడైన రాహుల్‌గాంధీ శిక్షణా శిబిరంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల కోసం కరాటే, జుజుట్సు ప్రదర్శన కూడా ఇచ్చారు. జుజుట్సు అనేది ఒక సాంప్రదాయకమైన జపానీస్ యుద్ధకళ. సమీప పోరాట వ్యవస్థ. ఇది ప్రత్యర్థిని ఓడించడానికి పట్లు, విసిరే పద్ధతులు, దాడులను ఉపయోగిస్తుంది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు ఆరిఫ్ నసీమ్ ఖాన్ మాట్లాడుతూ, రాహుల్ గాంధీ కొత్తగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులను, వారి కుటుంబ సభ్యులను కూడా కలిశారని చెప్పారు. 'వారు కాంగ్రెస్ సిద్ధాంతానికి దృఢంగా కట్టుబడి, ప్రజలకు న్యాయం జరిగేలా పోరాడాలనే సందేశాన్ని వారికి ఇచ్చారు' అని ఆయన అన్నారు.

బుధవారం ఉదయం తొలుత, రాహుల్‌గాంధీ నాసిక్‌కు చేరుకుని, మహారాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులను కలుసుకున్నారు. గిరిజన విద్యార్థులతో మాట్లాడిన తర్వాత ఆయన శిక్షణా శిబిరాన్ని సందర్శించారు. అనంతరం, ఆయన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులతో సుమారు రెండు గంటల పాటు ముచ్చటించారని, వారి కోసం జుడో, కరాటేలలో ప్రదర్శన ఇచ్చి, మానసికంగా, శారీరకంగా ఎలా బలంగా ఉండాలనే దాని గురించి మాట్లాడారని కాంగ్రెస్ కార్యకర్త ఒకరు చెప్పారు.

## వేగిరపరచండి

(మొదటి పేజీ తరువాయి)

పనులకు అదే నెలలో శంకుస్థాపన చేస్తామని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి తెలిపారు. తెలంగాణలో చాపర్ల ద్వారా హెలీ టూరిజం అభివృద్ధికి కృషి చేయాలని రామ్మోహన్ నాయుడుకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. హెలీ టూరిజంతో తెలంగాణలో పర్యాటక రంగం మరింత అభివృద్ధికి అవకాశం ఉంటుందని చెప్పారు. హుస్సేన్ సాగర్‌లో సీప్లేన్ ల్యాండింగ్‌కు సంబంధించిన నివేదికను రెండు వారాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని ఈ సందర్భంగా పౌర విమానయాన శాఖ అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. సమావేశంలో ఎంపిలు ఎం.అనిల్ కుమార్ యాదవ్, సురేశ్ షెట్కార్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్) హర్కార వేణుగోపాల రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సిఎం సెక్రటరీ మాణిక్ రాజ్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

**గ్లోబల్ సమ్మిట్– రక్షణ ఎక్స్‌పోలో భాగస్వాములు కండి**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఇన్‌వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్2026కు హాజరుకావాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. సదస్సులో భాగంగా నిర్వహించే రక్షణ ఎక్స్‌పో2026ను ప్రారంభించాలని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను సిఎం రేవంత్ రెడ్డి కోరారు. ఢిల్లీ పర్యటనలో బుధవారం ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై కేంద్ర మంత్రితో ముఖ్యమంత్రి చర్చించారు. రక్షణ ఎక్స్‌పోలో ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాలకు సంబంధించిన ప్రత్యేక సదస్సుతో పాటు ప్రతిష్టాత్మక ఎయిర్‌షో, పారిశ్రామిక ప్రదర్శన, భూ రక్షణ వ్యవస్థల ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు సిఎం తెలిపారు. దేశవ్యాప్తంగా రక్షణ రంగ పరిశ్రమలు, స్టార్టరప్ యువ శాస్త్రవేత్తలు పాల్గొనే రక్షణ ఎక్స్‌పోకు రక్షణ శాఖ మంత్రి హాజరై మార్గనిర్దేశం చేస్తే, వారికి ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటుందని తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించే రక్షణ ఎక్స్‌పో2026కు స్వాగతం పలికేందుకు తమ ప్రభుత్వం ఎదురుచూస్తోందని రాజ్‌నాథ్ సింగ్‌కు వివరించారు. రక్షణ ఎక్సపో2026ను అంతర్జాతీయ ప్రమాణాలతో విజయవంతంగా నిర్వహించేందుకు రక్షణ శాఖ సహకరించాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఎయిర్‌షో నిర్వహణకు అవసరమైన గగనతల అనుమతులు ఇవ్వడంతో పాటు భారత వైమానిక దళానికి చెందిన విమానాలు, సూర్యకిరణ్, సారంగ్ ఏరోబాటిక్ బృందాలు ప్రదర్శనలో పాల్గొనే విధంగా సహకరించాలని కోరారు. స్టాటిక్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రదర్శనకు కూడా సహకరించాలన్నారు. భూ, నౌకా, వైమానిక దళాలకు చెందిన అత్యాధునిక రక్షణ వ్యవస్థలను ప్రదర్శనలో ఏర్పాటు చేయాలని, త్రివిధ దళాల ఉన్నతాధికారులు, ప్రతినిధులు భాగస్వాములు కావాలని సిఎం విజ్ఞప్తి చేశారు. హెచ్ఎఎల్, బిఈఎల్, బిడిఎల్, ఎండిఎల్ తదితర రక్షణ ప్రభుత్వ రంగ సంస్థలు, డిఆర్‌డిఓ ప్రయోగశాలలు రక్షణ ఎక్స్‌పోలో విస్తృతంగా పాల్గొని స్వదేశీ రక్షణ సాంకేతికతను ప్రదర్శించాలని కేంద్ర మంత్రిని సిఎం కోరారు. విదేశీ రక్షణ శాఖ ప్రతినిధులు, ద్వైపాక్షిక రక్షణ ప్రతినిధి బృందాలు, అంతర్జాతీయ రక్షణ సంస్థల ప్రముఖులతో సమావేశాలు నిర్వహించేందుకు కేంద్ర రక్షణ శాఖ సహకరించాలని సిఎం విజ్ఞప్తి చేశారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 750 ఎకరాలు భూ సేకరణ చేపట్టిందని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు సిఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు. రక్షణ శాఖ మొత్తం 1500 ఎకరాలు కోరినందున, మరో 750 ఎకరాలు సేకరించి ఇచ్చేందుకు ముఖ్యమంత్రి అంగీకారం తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలంలో రక్షణ పరిశోధన, అభివృద్ధి ప్రయోగశాల (డిఆర్‌డిఓ) ఆధ్వర్యంలో చేపట్టనున్న ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు 416.18 ఎకరాల భూమిని కేటాయించేందుకు ఇప్పటికే టిజిఐఐసి అంగీకరించిందని రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఎకరానికి కాకుండా మొత్తం భూమికి సంవత్సరానికి కేవలం రూ.1 నామమాత్రపు లీజు అద్దెతో 33 సంవత్సరాల కాలానికి భూమిని కేటాయించనున్నట్లు తెలిపారు. అవసరమైతే దానిని మరో రెండు సార్లు లీజు పొడిగించుకునే అవకాశం ఉందని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర శక్తి శాఖ మంత్రి జి.వివేక్ వెంకటస్వామి, ఎంపిలు ఎం.అనిల్ కుమార్ యాదవ్, డాక్టర్ మల్లు రవి, సురేశ్ షెట్కార్, పోరిక బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్) హర్కార వేణుగోపాల్ పాల్గొన్నారు.

## జల సంరక్షణ పనులు

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాలను ఏకీకృత ప్రణాళికతో అమలు చేయాలని సూచించారు.ఎన్ని నిర్మాణాలు చేపట్టామన్నదానికంటే ఎంత నీటి నిల్వ సామర్థ్యం పెరిగింది, ఎంత భూగర్భ జల పునరుద్ధరణ జరిగింది, నీటిమట్టాలు ఎంత మెరుగయ్యాయి, ఏడాది పొడవునా ఎంత నీరు అందుబాటులోకి వచ్చిందనే ఫలితాల ఆధారంగా పనితీరును అంచనా వేయాలని పేర్కొన్నారు.

**తెలంగాణలో 22,428 జలవనరుల పునరుద్ధరణ :**
తెలంగాణలో 44,360 చెరువులు, జలవనరులు ఉండగా 28,739లో పనులు చేపట్టి, 22,428 జలవనరుల పునరుద్ధరణ పూర్తిచేశామని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. 2026–29 మూడేళ్ల ప్రణాళికలో 17.28 లక్షల ఎకరాలకు కొత్తగా సాగునీరు అందించడం,స్థిరీకరించడం లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇందుకు రూ.46,110.35 కోట్ల వ్యయం అంచనా వేసినట్లు చెప్పారు. చెరువుల గొలుసుకట్టు వ్యవస్థలను ఫీడర్, మిగులు నీటి కాలువలతో సహా సమగ్రంగా పునరుద్ధరించాలని కోరారు. ఆక్రమణలు, అడ్డంకులను తొలగించి ఎఫ్‌టీఎల్ పరిధిని పరిరక్షించాలని, అధికారిక రికార్డులను నవీకరించాలని సూచించారు. భూగర్భజలాల అధిక వినియోగం ఉన్న ప్రాంతాలు, కరవు ప్రభావిత ప్రాంతాలు, తాగునీటి కొరత ఉన్న గ్రామాలకు జల సంరక్షణ పనుల్లో ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.తెలంగాణలోని 159 భారీ, మధ్యతరహా జలాశయాల మొత్తం నిల్వ సామర్థ్యం సుమారు 929 టీఎంసీలు కాగా, 18 ప్రాజెక్టులపై నిర్వహించిన అధ్యయనంలో 222.90 టిఎంసిల సామర్థ్యంలో 40.97 టిఎంసిలు పూడిక కారణంగా కోల్పోయినట్లు తెలిపారు. దిగువ మానేరు, మధ్య మానేరు, కడెం జలాశయాల్లో ప్రయోగాత్మకంగా పూడికతీత చేపట్టి 9.51 లక్షల మెట్రిక్ టన్నుల పూడికను తొలగించి 3.74 టిఎంసిల నిల్వ సామర్థ్యాన్ని పునరుద్ధరించడమే లక్ష్యమన్నారు.

**ప్రధానమంత్రి కృషి సించాయీ యోజన కింద ఆర్థిక సహాయం :**
ప్రధానమంత్రి కృషి సించాయీ యోజన కింద అర్హత కలిగిన తెలంగాణ ప్రాజెక్టులకు కేంద్రం ఆర్థిక సహాయం అందించాలని, పర్యావరణ అనుమతులను నిర్దిష్ట కాలపరిమితిలో మంజూరు చేయాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. అంతర్రాష్ట్ర జల వివాదాలను సకాలంలో పరిష్కరించడంతోపాటు జలాశయాల సామర్థ్య అధ్యయనాలు, పునరుద్ధరణకు సాంకేతిక, ఆర్థిక సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

వర్షపాతం, నదీ ప్రవాహాల అంచనా, జలాశయాల నిర్వహణలో కృత్రిమ మేధ (ఎఐ) సాంకేతికతను వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రతి గ్రామం, పట్టణానికి జలభద్రతా ప్రణాళిక రూపొందించి,వాటిని రాష్ట్రస్థాయి ఏకీకృత జల ఆస్తుల రిజిస్టర్, ఉమ్మడి పనితీరు కొలమానాల వ్యవస్థతో అనుసంధానించాలని ప్రతిపాదించారు. ఖర్చు చేసే ప్రతి రూపాయి, నిర్మించే ప్రతి జల సంరక్షణ ఆస్తి కొలవగలిగే, శాశ్వతమైన జల ప్రయోజనాన్ని అందించేలా చర్యలు ఉండాలని స్పష్టం చేశారు.

## పూర్తి విధ్వంసం

(మొదటి పేజీ తరువాయి)

మీడియాతో మాట్లాడారు. వాన వస్తే వాతలు మానిపోవని, ప్రస్తుత తమ వెయ్యి రోజుల పాలనను విమర్శిస్తే గతంలో 3,475రోజుల పాలనలో బిఆర్ఎస్ చేసిన అన్యాయాలు, అక్రమాలు మాసిపోవని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం అమలు చేసిన మంచి షాదీముబారక్, కల్యాణలక్ష్మి పథకాలను కొనసాగిస్తున్నామని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో వివిధ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను పరిశీలించి,అర్హమైన బిల్లులను చెల్లించే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. సర్పంచులు, కాంట్రాక్టర్లు, వివిధ అభివృద్ధి పనులకు గత ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న బకాయిలను కూడా తమ ప్రభుత్వం పరిష్కరిస్తోందన్నారు. ఉద్యోగాల భర్తీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. గత ప్రభుత్వం భద్రాచలం అభివృద్ధికి వెయ్యి కోట్లను, ఉస్మానియా యూనివర్సిటీకి నిధులను మంజూరు చేస్తామని ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ఎన్నికలే తమకు రెఫరెండమని, ప్రజలు ఎవరి వైపు ఉన్నారో వరుస ఎన్నికల్లో ఇచ్చిన తీర్పులే చెబుతున్నాయన్నారు.

**త్వరలో మూడు లక్షల పెన్షన్లు..**
త్వరలో మూడు లక్షలకుపైగా పెన్షన్లను ప్రజలకు మంజూరు చేయనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడించారు. తెలిపారు. రైతు భరోసా, రుణమాఫీ, ఉచిత విద్యుత్, విత్తనాలు, ఎరువుల సబ్సిడీలు, పంటలకు ప్రోత్సాహకాలు తదితర కార్యక్రమాలను కలిపి వెయ్యి రోజుల్లో సుమారు రూ.1.76 లక్షల కోట్లను రైతు సంక్షేమానికి వెచ్చించామన్నారు. బతుకమ్మ చీరలో కూడా బిఆర్ఎస్ కమీషన్లకు పాల్పడిందని ఆరోపించారు. తమ ప్రభుత్వం నాణ్యమైన చీరలను పంపిణీ చేసిందని, రాబోయే రోజుల్లో మహిళలకు చిలుక పచ్చ చీరలను పంపిణీ చేయనున్నామన్నారు.

**బిజెపి, బిఆర్ఎస్ మధ్య మ్యాచ్‌ఫిక్సింగ్..**
బిజెపి, బిఆర్ఎస్ మధ్య మ్యాచ్‌ఫిక్సింగ్ ఉన్నదని, ఈ రెండు పార్టీలు ఒక తాను ముక్కలేనని, ఈ విషయం అందరికీ తెలుసని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆరోపించారు. మళ్లీ అధికారంలోనికి వస్తామని బిఆర్ఎస్ పగటికలలు కంటుందన్నారు. తాను ఒక కాంట్రాక్టర్‌గా అంచలంచలుగా ఎదిగానని, కానీ ఆయనకు (హరీశ్‌రావు) వేలకోట్ల రూపాయాలు ఎలా వచ్చాయని, పాలను విక్రయించి డబ్బులు సంపాదించారా, బిఆర్ఎస్‌కు రూ.14వందల కోట్లు ఎలా వచ్చాయని ఆయన ప్రశ్నించారు. ప్రధానప్రతిపక్ష నేతకు వెయ్యి రోజుల్లో రూ. 21 కోట్ల వరకు బదిలీ అయ్యాయని, కానీ ఆయన ప్రజల కోసం 21 పైసల పనినైనా చేశారా? అని ఎద్దేవా చేశారు.

# గెలిపించిన తిలక్ వర్మ.. ఫైనల్‌కు సౌత్ జోన్

ప్రతిష్ఠాత్మక దులీప్ ట్రోఫీ–2026లో సౌత్ జోన్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. బుధవారం ముగిసిన సెమీఫైనల్ –2లో సమష్టిగా రాణించిన సౌత్ జోన్ 7 వికెట్ల తేడాతో నార్త్ జోన్‌ను ఓడించింది. కెప్టెన్ తిలక్ వర్మ(116 నాటౌట్, 51 నాటౌట్) అద్వితీయమైన బ్యాటింగ్‌తో సౌత్ జోన్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. 181 పరుగుల లక్ష్యఛేదనలో భాగంగా రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన సౌత్ జోన్ 43.1 ఓవర్లలో 3 వికెట్లకు 182 పరుగులు చేసి గెలుపొందింది. తిలక్ వర్మ(79 బంతుల్లో 8 ఫోర్లతో 51 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించగా.. రవిచంద్రన్ స్మరణ్(32 నాటౌట్), నారయణ జగదీషన్(43), రికీ భూయ్(42) ఫర్వాలేదనిపించారు. నార్త్ జోన్ బౌలర్లలో అబిద్ ముస్తాక్ రెండు వికెట్లు తీయగా.. గుర్నూర్ బ్రార్ ఒక వికెట్ పడగొట్టాడు.



**నార్త్ జోన్ 297 ఆలౌట్..** అంతకుముందు 256/7 ఓవర్‌నైట్ స్కోర్‌తో ఆఖరి రోజు ఆటను ప్రారంభించిన నార్త్ జోన్ రెండో ఇన్నింగ్స్ 297 పరుగులకు ఆలౌటైంది. ఓవర్‌నైట్ స్కోర్‌కు 41 పరుగులు మాత్రమే జోడించి చివరి మూడు వికెట్లు కోల్పోయింది. సనత్ సంగ్వాన్(148 బంతుల్లో 8 ఫోర్లతో 76), ఆయుష్ డోసెజా(76 బంతుల్లో 5 ఫోర్లతో 52) హాఫ్ సెంచరీలో రాణించారు. ఓవ్నట్ బ్యాటర్ అన్షుల్ కాంబోజ్ 36 పరుగులే చేశాడు. సౌత్ జోన్ బౌలర్లలో నిదీష్(5/56) ఐదు వికెట్లతో సత్తా చాటగా.. కావురి సాయితేజ, శ్రేయాస్ గోపాల్ తలో రెండో వికెట్లు పడగొట్టారు. విద్వత్ కావేరప్ప ఒక వికెట్ తీసాడు. తొలి ఇన్నింగ్స్లో సౌత్ జోన్‌కు 117 పరుగుల ఆధిక్యం దక్కడంతో లక్ష్యం 182 పరుగులే అయ్యింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన నార్త్ జోన్ 59.1 ఓవర్లలో 195 పరుగులకు కుప్పకూలింది. ఖమ్రాన్ ఇక్బాల్(182 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్తో 76) ఒక్కడే హాఫ్ సెంచరీతో సత్తా చాటగా.. కన్హయ వధవాన్(35) పర్వాలేదనిపించాడు. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. సౌత్ జోన్ బౌలర్లలో విద్వత్ కావేరప్ప(4/64) నాలుగు వికెట్లు తీయగా.. నిదీష్(2/36), తనయ్ త్యాగరాజన్ (2/31)రెండేసి వికెట్లు పడగొట్టగా, కావురి సాయితేజ, శ్రేయాస్ గోపాల్‌కు చెరో వికెట్ దక్కింది.

**తిలక్ వర్మ అజేయ శతకం..** అనంతరం సౌత్ జోన్ తొలి ఇన్నింగ్స్‌లో 100.3 ఓవర్లలో 312 పరుగులకు కుప్పకూలింది. తిలక్ వర్మ(250 బంతుల్లో 9 ఫోర్లతో 116 నాటౌట్) అజేయ శతకంతో చెలరేగగా.. శ్రేయస్ గోపాల్(169 బంతుల్లో 11 ఫోర్లతో 87) తృటిలో శతకాన్ని చేజార్చుకున్నాడు. నార్త్ జోన్ బౌలర్లలో గుర్నూర్ బ్రార్ (4/88) నాలుగు వికెట్లు తీయగా.. అర్షదీప్ సింగ్, అన్షుల్ కాంబోజ్ రెండేసి వికెట్లు పడగొట్టారు. అబిద్ ముస్తాక్‌కు ఒక వికెట్ దక్కింది. తొలి ఇన్నింగ్స్‌లో అజేయ శతకం.. రెండో ఇన్నింగ్స్‌లో అజేయ హాఫ్ సెంచరీతో రాణించిన కెప్టెన్ తిలక్ వర్మకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ దక్కింది. ఆదివారం నుంచి ప్రారంభమయ్యే దులీప్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌లో ఈస్ట్ జోన్‌తో సౌత్ జోన్ అమీతుమీ తేల్చుకోనుంది. చెన్నై వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది.

# నేడు బిసిసిఐ కీలక సమావేశం..తేలిపోనున్న రోహిత్ భవితవ్యం

భారత క్రికెట్ నియంత్రణ మండలి(బిసిసిఐ) అత్యున్నత స్థాయి సమావేశానికి సిద్ధమైంది. గురువారం ముంబైలోని బిసిసిఐ హెడ్ క్వార్టర్స్‌లో ఈ మీటింగ్ నిర్వహించనుంది. సమావేశానికి సంబంధించిన ఎజెండాను అధికారికంగా ప్రకటించకపోయినప్పటికీ.. ఐర్లాండ్, ఇంగ్లండ్, శ్రీలంక పర్యటనల్లో భారత జట్టు ప్రదర్శనపై సమీక్ష నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. బిసిసిఐ సెక్రటరీ దేవజిత్ సైకియా అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, సిఒఇ హెడ్ వివిఎస్ లక్ష్మ ణ్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌తో పాటు వన్డే, టెస్ట్ కెప్టెన్ శుభ్మన్ గిల్ హాజరుకానున్నారు. టీమిండియా టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ వర్చువల్గా పాల్గొననున్నాడు. ఐసిసి టి–20 ప్రపంచ కప్ విజయానంతరం.. ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనల్లో భారత్ జట్టు దారుణంగా విఫలమైంది. వరుసగా 6 టీ20 మ్యాచ్‌లోనూ విజయం సాధించలేకపోయింది. ఈ ఫలితాలపై బిసిసిఐ అప్పట్లోనే ఆందోళన వ్యక్తం చేసింది. ఈ వైఫల్యాలపై ఖచ్చితంగా సమీక్ష చేస్తామని సెక్రటరీ దేవజిత్ సైకియా అప్పట్లోనే మీడియాకు తెలిపారు.



**తేలిపోనున్న రోహిత్ భవితవ్యం..** టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ భవితవ్యంపై బిసిసిఐ, సెలెక్షన్ కమిటీల మధ్య అభిప్రాయ భేదాలు ఉన్నట్లు ప్రచారం జరిగింది. వన్డే ప్రపంచకప్ 2027 వరకు రోహిత్ శర్మ జట్టులో కొనసాగడం కష్టమని వార్తలు వచ్చాయి. రోహిత్ రిటైర్మెంట్ అంటూ కూడా పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. ఈ వార్తలను బిసిసిఐ ఖండించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలోనే రోహిత్ శర్మ భవితవ్యంపై కూడా ఈ సమావేశంలో చర్చించనున్నట్లు తెలుస్తోంది. జట్టులో కొనసాగించాలా? వద్దా? అనేదానిపై బిసిసిఐ, మేనేజ్మెంట్ ఏకాభిప్రాయానికి రానుంది. అప్‌కమింగ్ న్యూజిలాండ్ పర్యటనలో అనుసరించాల్సి వ్యూహాలపై కూడా చర్చ జరగనుంది. అంతేకాకుండా జట్టు వేధిస్తున్న ఆటగాళ్ల గాయాల బెడద గురించి సుదీర్ఘంగా చర్చించనున్నారు. ముఖ్యంగా సీఓఈ హెడ్ వీవీఎస్ లక్ష్మ ణ్‌ను వివరణ కోరనున్నారు. చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలం పొడగింపుతో పాటు, భారత జట్టు నిర్వహణలో వీవీఎస్ లక్ష్మ ణ్‌కు మరిన్ని కీలక బాధ్యతలు అప్పగించే అంశంపై కూడా చర్చలు జరగవచ్చనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. సెప్టెంబర్ 18న బిసిసిఐ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజీఎం) కంటే ముందే ఈ ఉన్నత స్థాయి భేటీ జరుగుతుండటంతో.. ఇక్కడ తీసుకునే నిర్ణయాలు భారత క్రికెట్ భవిష్యత్తును నిర్దేశిస్తాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# ప్రాచీన నగరం 'పెర్గె'




తూర్పు అంటాల్యా సమీపంలోని ఆక్సు జిల్లాలో ఉన్న పెర్గె అనేది ప్రాచీన పాంఫిలియా ప్రాంతంలోని అత్యంత ముఖ్యమైన పురాతన నగరాలలో ఒక్కటి. క్రీస్తుపూర్వ 12వ శతాబ్దంలో దీనిని స్థాపించినట్టు అంచనా. ఈ నగరం, రోమన్ సామ్రాజ్య కాలంలో అత్యంత వైభవాన్ని సాధించింది. దీని ప్రశాంత శిలాజాలు, విస్తారమైన వీధులు, నీరుతో ప్రవహించే నదీ మార్గాలు, ఘనమైన సాంస్కృతిక వారసత్వం నేడు కూడా కాలానికి సాక్ష్యంగా నిలిచాయి. రోమన్ యుగపు వైభవంరోమన్ కాలంలో పెర్గె కళ, వాణిజ్యం, క్రీడలు, ధర్మపరమైన కార్యక్రమాలకు కేంద్రంగా ఎదిగింది. ఇక్కడి థియేటర్, అగోరా (వాణిజ్య మార్కెట్ చౌరస్తా), స్టేడియం, మహాఫౌంటెన్స్ (నైంఫియం) వంటి నిర్మాణాలు ఆ కాలంలో నగర ప్రజల సామాజిక జీవనశైలిని ప్రతిబింబిస్తాయి. నగర సువిశాలమైన వీధులు కనీసం రెండు వేల సంవత్సరాల తరువాత కూడా ఆకారం మార్చుకోకుండా మిగిలివున్నాయి. ఆర్టెమిస్ ఆలయం పవిత్రకు ప్రతీక. ఈ దేవాలయం ఈ నగరానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చింది. వేట, ప్రకృతి, స్త్రీశక్తికి సాక్ష్యంగా ఉన్న దేవతకు అంకితమైన ఈ ఆలయం పాంఫిలియా ప్రజల ఆధ్యాత్మిక జీవితంలో ప్రధానమైంది. ఇది హెలీనిస్టిక్ శిల్పకళా సౌందర్యాన్ని స్పష్టంగా చూపిస్తుంది. నేడు పెర్గెలో జరుగుతున్న పురావస్తు తవ్వకాలు నగర చరిత్రకు కొత్త వెలుగులు చూపిస్తున్నాయి. విరిగిన తలపాగాలు, రాతి శిల్పాలు, నీరు ప్రవహించే పురాతన కాలువలు, పామ్ఫిలియన్ లిపిలో చెక్కిన శాసనాలు ప్రాచీన నాగరికతల ఆధ్యాత్మిక, వాణిజ్య జీవన విధానాలను వివరిస్తున్నాయి. ప్రకాశించే వారసత్వంపెర్గె కేవలం శిలాజాల సమాహారంగానూ, మానవ నాగరికత ప్రతిభ, సృజనాత్మకత, సమయాన్ని దాటి నిలిచిన సాంస్కృతిక జ్ఞాపకంగానూ నిలుస్తాయి. ఇక్కడి ప్రతి శిలా శృతిలో కాలం మాటాడుతుంది. ప్రతి స్తంభంలో చరిత్ర దాగి ఉంది. భూమి తల్లి గర్భంలో నిలిచిన ఈ శిలా నగరం మనిషి సృష్టించిన శిల్పకళా చరిత్రను వినిపించే ప్రాణవంతమైన వాక్యం. పాంఫిలియా ప్రపంచానికి చిరస్థాయిగా మిగిలిన గొప్ప వారసత్వం.



# ప్రాచీన ఈజిప్ట్ నాగరికత

ప్రాచీన ఈజిప్ట్ నాగరికతకు చెందిన కనోపిక్ జార్స్. ఇవి న్యూ కింగ్‌డమ్ కాలానికి (క్రీ.పూ.1550–1070) చెందినవిగా పేర్కొంటారు. ఫరావోల సమాధుల్లో వీటిని పూజార్థంగా భద్రపరిచే వారు. ఎందుకంటే ఇవి మృతదేహంలోని ముఖ్య అవయవాల రక్షకులు అని నమ్మకం. ఈ పాత్రలను సాధారణంగా అలబాస్టర్ లేదా సున్నపురాయితో తయారు చేశారు. వాటి మూతలు దేవతల తలల ఆకారంలో లేదా మృతుని రూపంలో చెక్కి ఉన్నాయి. ప్రతిపాత్రలో వేరువేరు అవయవాలను భద్రపరచే వారు. కాలేయం, ఊపిరి తిత్తులు, ఉదరం, పేగులు అనే నాలుగు కీలక అవయవాలను మానవుని ఆత్మపరలోక యాత్రలో ముఖ్యమైనవని ప్రాచీన ఈజిప్టియన్లు విశ్వసించారు. అందుకే, కనోపిక్ జార్స్ రూపకల్పనలో దేవతల రక్షణ భావన అంతర్లీనంగా ఉంటుంది. ప్రతిపాత్రపై ఉన్న దేవత తల, ఆ అవయవాన్ని కాపాడే దేవుని ప్రతీక. ఇవి మరణానంతర జీవితంపై ఈజిప్టియన్ విశ్వాసం, శాశ్వత జీవితం సాధనపై మానవ తపన, శరీర, ఆత్మ పునరేకీకరణపై ధార్మిక నమ్మకంను ప్రతిబింబిస్తాయి. ఈనిర్జీవ పాత్రలు, నిశ్శబ్దంగా మరణశాశ్వతతను కాపాడే సాక్షులుగా నిలిచాయి. వాటి లోపల నిక్షిప్తమైనది కేవలం అవయవాలు మాత్రమే కాదు... మానవుడి అమరత్వ స్వప్నం, మరణంతో చేసే ఒప్పందం, కాలాం తరాల తాత్త్విక నిశ్శబ్దం కూడా. ప్రతి కనోపిక్ జార్, ఈజిప్ట్ నాగరికతలోని మరణం అనేది అంతం కాదు, మార్పుమాత్రమే అన్నభావనకు శాశ్వత ప్రతీకగా నిలుస్తోంది.



# ఎవరు, ఎందుకు నిర్మించారో?

ఇది మధ్యప్రాచ్య ప్రాంతంలో ఉన్న ఓ కట్టడం. దీనిని ఎవరు, ఎప్పుడు, ఎందుకు నిర్మించారన్నది తెలియడం లేదు. ఇది ఒక కొండ ఆకారంలో ఉన్న శిఖరం. శతాబ్దాల క్రితమే దీని నిర్మాణం జరిగి ఉంటుందని అంచనా. దీనిని చూస్తే, వివిధ సామ్రాజ్యాల చరిత్రను నిశ్శబ్దంగా తనలో ఇముడ్చుకున్నట్టు కనిపిస్తుంది. ఈ శిఖరం సూర్యుని వేడికతో ఎండిపోయిన మట్టి ఇటుకలతో నిర్మితమై ఉంది. గాలితో, కాలంతో చెక్కబడిన ముఖంలా గోచరిస్తుంది. ఇలాంటి నిర్మాణాలు ప్రాచీన కట్టడ నైపుణ్యాలను వివరిస్తాయి. అవి ఎంత స్థిరంగా నిలిచాయో సూచిస్తాయి. కొండాకార శిఖర ఆకారం, సమాంతరమైన గోడల క్యూబిక్ ఆకారంతో కడియంగా భిన్నంగా ఉంది. ఈ శిఖరం నిశ్శబ్దంగా మానవ ఆశయానికి, సృజనాత్మకతకు ప్రతీక గా నిలుస్తుంది. ఇది మనలో చరిత్రలో మునిగిపోయిన కథలను గుర్తు చేసి, ఈ వారసత్వ గోడల్లో దాగిన అనేక అంతర్గత కథలను తెలుసుకునే ఆసక్తిని తెలియజేస్తుంది. ఈ శిఖరం మనల్ని ఎంతోకాల ప్రాచీనత, మానవ సంస్కృతి, ఆత్మవిశ్వాసం, ఆశయాల హేతుబద్ధతపై ఆలోచనలకు ఆహ్వానిస్తుంది. ఇది మన చరిత్ర పొరల్ని ఊహించే ఒక నిశ్శబ్ద వేదిక.



# పోరాట ఫలితమే కార్మికుల అగ్రిమెంట్ల సాధన

**పెరిక్స్‌పై ఇన్‌కమ్ టాక్స్ రద్దుకు అంగీకరించిన యాజమాన్యం**
**సొంతింటి కల సహకారానికి మార్గం సుగమం**
**ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్**




**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ఎఐటియుసి పోరాట ఫలితమే కార్మికుల అగ్రిమెంట్ సాధన అని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ తెలిపారు. సింగరేణి కార్మికులకు పెరిక్స్‌పై ఇన్‌కమ్ టాక్స్ రద్దుకు యాజమాన్యం అంగీకరించిందని ఆయన వెల్లడించారు. బుధవారం కెటికె ఒసి 3 (యూజి) గనిలో గేట్ మీటింగ్ నిర్వహించారు. కెటికె ఓసి యూజి గనిలో పిట్ సెక్రటరీ ఎల్.శంకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజ్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ఎల్‌సి సమావేశంలో పెండింగ్‌లో ఉన్న కార్మికుల సమస్యలను 21 డిమాండ్లను యాజమాన్యం అంగీకరించిందని తెలిపారు. ఎంతో కాలం నుంచి ఎదురుచూస్తున్న కార్మికుల సొంతింటి కల త్వరలోనే నెరవేరబోతుందని యాజమాన్యం సొంతింటి పథకం అమలుకు ఒప్పందం జరిగిందన్నారు. కార్మికులు సొంత ఇల్లు నిర్మించుకోవడానికి సంబంధించిన అంశంపై అధ్యయనం చేసి, నివేదిక సమర్పించేలా అధ్యయన కమిటీని ఏర్పాటు చేయడానికి యాజమాన్యం అంగీకరించారన్నారు. అలాగే 2016 17 జెఎంఇటిలకు ఓవర్ మాన్ ప్రమోషన్లు కల్పించేందుకు అంగీకరించారన్నారు. ముఖ్యంగా కార్మికులు ఎదుర్కొంటున్న మారు పేర్ల సమస్యను పరిష్కరించేందుకు అంగీకరించారని తెలిపారు. కార్మికుల సహజ మరణం సంభవించిన సందర్భాల్లో కార్మికుల కుటుంబాలకు బ్యాంకు, కంపెనీ ద్వారా మొత్తంగా రూ.20 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించే విధంగా ఒప్పందం చేసుకున్నారని వివరించారు. 149 మంది డిపెండెంట్లకు ఆఫీస్ ఆర్డర్ పెండింగ్‌లో ఉన్న149 మంది డిపెండెంట్లకు డిపెండెంట్ ఉద్యోగాలు ఇవ్వడం కోసం చర్చించడం జరిగిందన్నారు. కార్మికుల రక్షణకు సంబంధించిన పరికరాలు, ఇతర పనిముట్లు త్వరితగతిన అందించడానికి ఒప్పందం చేసుకున్నారన్నారు. మైనింగ్ స్టాఫ్, టెక్నికల్ స్టాఫ్, సూపర్వైజర్, మెడికల్ బోర్డు ఇట్లా అనేక సమస్యలపై యాజమాన్యం అంగీకరించినట్లు తెలిపారు. కార్మికుల పక్షాన నిత్యం నిరంతరం పోరాటాలు చేసేది ఎఐటియుసి గుర్తింపు సంఘం మాత్రమేనని రాజ్‌కుమార్ అన్నారు. సమావేశంలో ఎఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ సుధాకర్ రెడ్డి, నాయకులు నూకల చంద్రమౌళి, జగత్‌రావు, కృష్ణారెడ్డి, లింగయ్య, సోమిరెడ్డి, వెంకటస్వామి, హరీష్, శ్రీనివాస్, మహేందర్‌రావు, లింగయ్య, నగేష్, శ్రీనివాస్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# శిరీష హంతకుడిని కఠినంగా శిక్షించాలి




**ఎఐవైఎఫ్, ఎఐఎస్ఎఫ్ డిమాండ్**

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** గిరిజన యువతి ఊకే శిరీషపై అత్యాచారం, హత్యకు పాల్పడిన నిందితుడికి కఠిన శిక్ష విధించాలని ఎఐవైఎఫ్, ఎఐఎస్ఎఫ్ డిమాండ్ చేశాయి. ఈ మేరకు జిల్లాకేంద్రంలని పోస్టాఫీస్ నుంచి బస్టాండ్‌లోని అమరవీరుల స్థూపం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె ఫహీమ్ దాదా, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అజిత్ మాట్లాడుతూ శిరీష కుటుంబాన్ని విడిచి ఉపాధి కోసం హైదరాబాద్ వెళ్లి విగతజీవిగా తిరిగి రావడం బాధాకరమన్నారు. మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు మరింత కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళలపై అత్యాచారాలను అరికట్టేందుకు చట్టాలను పటిష్టం గా అమలు చేయాలని, నిందితులకు కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు అనముల సాయి, సహాయ కార్యదర్శి ఎస్‌కే.ఖయ్యూమ్, రవి కిరణ్, నాదీమ్, కొచ్చెర్ల రాకేష్, జావీద్, కొయ్యడ రవి, శివ, బాబా, ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యాక్షుడు కొరిమి సంజయ్, చిన్ను, అజయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల పరిరక్షణకు పోరాటాలు

**ఎఐటియుసి నేతల పిలుపు**
**ఎఐటియుసి రాష్ట్ర మహాసభల పోస్టర్లు ఆవిష్కరణ**





**జైనూర్ :** కార్మిక హక్కుల పరిరక్షణకు పోరాటాలు చేయాలని, అందుకు కరీంనగర్‌లో సెప్టెంబర్ 6,7, 8 తేదీల్లో జరిగే ఎఐటియుసి రాష్ట్ర నాలుగో మహాసభలను కార్మికులు విజయవంతం చేయాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ పిలుపునిచ్చారు. బుధవారం జైనూర్ ఆసుపత్రిలో కార్మికులతో కలిసి ఆయన మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించి, నాలుగు లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు దత్తు, కె. దేవ్ రావు, శంకర్, లలిత, మారుతి, ప్రశాంత్, పరమేశ్వర్, దొందే రావు తదితరులు పాల్గొన్నారు.

**మోటకొండూర్ :** సెప్టెంబర్ 6,7,8 తేదీల్లో కరీంనగర్‌లో ఎఐటియుసి రాష్ట్ర 4వ మహాసభ విజయవంతం చేయాలని మండల కేంద్రంలో యాదాద్రి జిల్లా ఎఐటియుసి అధ్యక్షుడు బొలగాని సత్యనారాయణ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బీరకాయల మల్లేష్‌తో కలిసి పోస్టర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం, ఎఐటియుసి మండల అధ్యక్షులు బొట్ల శీను, ప్రధాన కార్యదర్శి బోల శ్రీనివాసు, నాయకులు ఆలేటి బాలరాజు, జీవికలపల్లి గణేష్, కొల్లూరు మల్లేష్, బీరకాయల మధు, జీవికలపల్లి పాండు, ఎత్తరి యాదగిరి,కట్ల శీను, గిరబోయిన సుదర్శన్ పాల్గొన్నారు

**గన్నేరువరం :** కరీంనగర్‌లో జరగబోయే ఎఐటియుసి రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఎఐటియుసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, టేకుమల్ల సమ్మయ్య పిలుపునిచ్చారు. బుధవారం గన్నేరువరం మండల కేంద్రంలో మహాసభల కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చొక్కాల శ్రీశైలం, నాయకులు పిప్పల కనకయ్య, కూన మల్లయ్య, బుర్ర శ్రీను, ముడికే శ్రీను, దాసరి శ్రీనివాస్, కొర్వి మల్లయ్య, మంగరపు రవి, ఒల్లాల రవి, దుర్మట్ల మల్లేశం, ఒల్లల కనుకయ్య, మునికంటి రాములు, శ్రీధర్ నర్సింగాపూర్ రవి పాల్గొన్నారు.

**నాగర్‌కర్నూల్ :** కార్మిక హక్కుల పరిరక్షణ కోసం కార్మికులను ఏకం చేసి పోరాటాలకు సిద్ధం కావాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ పిలుపునిచ్చారు. అచ్చంపేట పట్టణం లో ఎఐటియుసి రాష్ట్ర 4వ మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి మాదుగుల నరసింహ, నాయకులు నర్ర తిరుపతమ్మ, ఎండి.బషీర్, సత్యం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**కీసర :** సెప్టెంబర్ 6, 7, 8 తేదీలలో కరీంనగర్‌లో నిర్వహించనున్న ఎఐటియుసి రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయాలని ఎఐటియుసి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కె.రవిచంద్రన్ పిలుపునిచ్చారు. బుధవారం అల్వాల్‌లోని ఎఐటియుసి కార్యాలయంలో మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎఐటియుసి అల్వాల్ మండల అధ్యక్షుడు బి.నరేందర్, నాయకులు సిహెచ్.తులసి, అమరావతి బాబు, సయ్యద్ కౌసర్, ఏ.నరసింహ, డి.రాజు తదితరులు పాల్గొన్నారు.







# ప్రజల భాగస్వామ్యంతో ఎఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలకు విరాళాల సేకరణ



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్టలో సెప్టెంబర్ 8, 9, 10 తేదీల్లో నిర్వహించనున్న ఎఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలను విజయవంతం చేసేందుకు యువత, ప్రజల భాగస్వామ్యంతో విరాళాల సేకరణ కార్యక్రమాన్ని బుధవారం యాదగిరిగుట్ట పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ మాట్లాడుతూ విద్య, ఉపాధి, సమానత్వం, ప్రజాస్వామ్యం, శాంతి, శాస్త్రీయ సోషలిజం కోసం నిరంతరం పోరాడుతున్న ఎఐవైఎఫ్ మహాసభలు కేవలం ఒక సంస్థ కార్యక్రమం కాకుండా యువత భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే రాజకీయ, సామాజిక వేదికగా నిలవాలన్నారు. ప్రజల నుంచి స్వచ్ఛందంగా సేకరించిన ప్రతి రూపాయి ఉద్యమ నిర్మాణానికి, మహాసభల నిర్వహణకు వినియోగించబడుతుందని తెలిపారు. ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్ మాట్లాడుతూ విద్యా, వైద్యం, ఉపాధి హక్కుల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న సంఘం ఎఐవైఎఫ్ అని తెలిపారు. ఈ నెల 8 నుండి 10 తేదీలలో జరిగే రాష్ట్ర మహాసభలలో రాష్ట్రంలో ఉన్న యువజన సమస్యలపై చర్చించి తీర్మానాలు చేసి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. సెప్టెంబర్ 8న జరిగే యువజన ప్రదర్శన, బహిరంగ సభకు యువత పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో బిసి హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు కళ్లెం కృష్ణ, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి బండి జంగమ్మ, సిపిఐ మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్, పట్టణ కార్యదర్శి, కౌన్సిలర్ బబ్బూరి శ్రీధర్, నాయకులు పేరబోయిన పెంటయ్య, పేరబోయిన బంగారు, గోపగాని రాజు, మాటూరి మల్లయ్య, ఎఐవైఎఫ్ మండల కార్యదర్శి కంబాల వెంకటేష్, అనంతుల నరసింహ, తోటకూరి రాజశేఖర్, సంగీ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం
Telugu National Daily
హైదరాబాద్
గురువారం
03-09-2026
www.prajapaksham.in
జనరల్
STATE & REGIONAL NEWS

## రాహుల్ గాంధీపై కెటిఆర్ వ్యాఖ్యలు ‘తిన్నింటి వాసాలు లెక్కించడమే

### టిపిసిసి కార్యనిర్వాహక అధ్యక్షుడు తుర్పు జయప్రకాశ్‌రెడ్డి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీపై బిఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ వ్యాఖ్యలు ‘తిన్నింటి వాసాలు లెక్కించడమే’నని టిపిసిసి కార్యనిర్వాహక అధ్యక్షుడు తుర్పు జయప్రకాశ్ రెడ్డి (జగ్గారెడ్డి) విమర్శించారు. సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయ డం వల్లే కె. చంద్రశేఖరరావు ముఖ్యమంత్రి, కెటిఆర్ మం త్రి అయ్యారని గుర్తు ఉంచుకోవాలన్నారు.రాహుల్‌గాంధీ పట్ల పద్ధతిగా మాట్లాడాలని హితవు పలికారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో నిర్ణయం కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ తీవ్రంగా నష్టపోయిందని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమంలో అనేక కుటుంబాలు త్యాగాలు చేశాయని, ఉద్యమా న్ని తర్వాత కెసిఆర్ తన ఖాతాలో వేసుకున్నారని జగ్గారెడ్డి విమర్శించారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పి కెసిఆర్ తానే ముఖ్యమంత్రి అ య్యారని, ఇంతకంటే మోసం మరొకటి ఉండదని అన్నారు. అధికారం కో ల్పోయిన తర్వాత బిఆర్‌ఎస్ నేతలు చెరువులో నుంచి బయటపడిన చేపల్లా కొట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై చర్చకు బిఆర్‌ఎస్ సిద్ధమా అని జగ్గారెడ్డి సవాల్ విసిరారు. ఉచి త బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లపై చర్చ కు రావాలని కోరారు. 10 ఏళ్ల బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్ని గ్రామాల్లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించిందో చెప్పాలని ప్రశ్నించారు. తాము నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను చూపిస్తామని, బిఆర్‌ఎస్ కూడా తమ హయాంలో నిర్మించిన ఇళ్లను చూపించేందుకు సిద్ధమా అని సవాల్ చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ముందుంటుందని, మిగిలిన హామీలను కూడా దశలవారీగా అమలు చేస్తామని స్పష్టం చేశారు.

## ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మంచి సంక్షేమ పథకాలను అందిస్తోందని అన్నారు. బుధవారంగాంధీభవన్‌లో జరిగిన ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలోపాల్గొన్న షబ్బీర్ అలీ ప్రజలను దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ పథకం ఎంతో ప్రయోజనకరంగా ఉందని, ప్రైవేట్ పాఠశాలల నుంచి విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరుతున్నారని తెలిపారు. ప్రజలతో ముఖాముఖిలో ప్రజల నుంచి మొత్తం 78 దరఖాస్తులు అందాయని తెలిపారు. ప్రధానంగా కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజలు దరఖాస్తు చేసుకున్నారని, పరిష్కరించగలిగిన సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల తొలి విడత నిధులు పొందిన వారికి ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలు సంతోషంగా ఉన్నారని షబ్బీర్ అలీ పేర్కొన్నారు.

## గురుకుల పాఠశాలలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని విద్యార్థిని ఆత్మహత్య

### అనుమానాలు వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థినీ ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన తీవ్ర విషాదం నింపింది. బుధవారం ఫరూఖ్‌నగర్ మండలం కమ్మదనం గ్రామ సమీపంలో గురుకుల పాఠశాలలో ఈ సంఘటన చోటు చేసుకుంది. షాద్‌నగర్ ఎస్‌ఐ సైదులు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కమ్మదనం ప్రభుత్వ గురుకుల పాఠశాలలో బుధవారం ఇంటర్మీడియట్ చదువుతున్న మూడావత్ అశ్విని (17) అనే విద్యార్థినీ క్లాస్ రూమ్‌లోని సిలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని గమనించిన పాఠశాల సిబ్బంది హుటాహుటిన షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించగా అక్కడి నుండి ఓ ప్రైవేట్ కారులో పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందిందని నిర్ధారించారు. దాంతో విద్యార్థినీ మృతదేహాన్ని కారులోనే హైద్రాబాద్‌లోని ఉస్మానియా వైద్యశాలకు తరలించినట్లు షాద్‌నగర్ ఎస్‌ఐ సైదులు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతి చెందిన విద్యార్థినీ తల్లిదండ్రులు సమాచారం ఇవ్వకపోవడం, వారు రాకముందే మృతదేహం తరలింపుపై అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## 10న ‘చలో హైదరాబాద్’

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఉద్యోగులు, ఉపాధ్యాయులు,పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10న చేపట్టనున్న ‘చలో హైదరాబాద్’ను విజయవంతం చేయాలని టిజిఇజెఎసి పిలుపునిచ్చింది. ఉద్యోగులు,ఉపాధ్యాయులు, పెన్షనర్ల హామీలను వెంటనే అమలు చేయాలని, హక్కుగా రావాల్సిన వాటిని ఇవ్వాలని డిమాండ్ చేసింది. ‘చలో హైదరాబాద్’ పోస్టర్‌ను హైదరాబాద్‌లోని టిఎన్‌జిఒ భవన్‌లో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెఎసి చైర్మన్ మారం జగదీశ్వర్,సెక్రెటరీజనరల్ ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాల్లో ‘చలో హైదరాబాద్’ సన్నాహక సమావేశాలను ఏర్పాటు చేశామని, ఈ కార్యక్రమానికి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు కుటుంబాలతో కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వంతో పలు మార్లు చర్చించామనీ, మళ్లీ చర్చించే అవసరం లేదని వారు తెలిపారు. ఆర్థిక సంబంధమైన, ఆర్థికేతర సంబంధమైన డిమాండ్లు, సమస్యలపై క్యాబినెట్ సబ్ కమిటీ, ఆఫీసర్ల కమిటీకి సంపూర్ణ అవగాహన ఉందని, ఇప్పటికే సీఎం ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని చెప్పారు. క్షేత్రస్థాయిలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లలో తీవ్ర ఆందోళన నెలకొందన్నారు. తాము ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని వివరించారు. 2023 జులై ఒకటి నుంచి మెరుగైన ఫిట్ మెంట్‌తో రెండో పీఆర్సీని అమలు చేయాలని,పెండింగ్ లో ఉన్న ఆరు డిఎలను విడుదల చేయాలని, ఉద్యోగులు, పెన్షనర్ల పెండింగ్ బిల్లులను కనీసం నెలకు రూ.2 వేల కోట్ల చెప్పున చెల్లించాలని కోరారు. సీపీఎస్ ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని,నూతన ఈహెచ్‌ఎస్ పథకాన్ని పూర్తి స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. జెఎసి కో చైర్మన్ సదానంద్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి నెల 1న జీతాలు ఇవ్వడం తప్ప, మిగిలిన హామీల అమలు చేయడం లేదన్నారు. కో చైర్మన్ చావ రవి మాట్లాడుతూ ప్రభుత్వానికి రెండున్నరేళ్లు సమయమిచ్చామని, ఇక మిగిలింది పోరాటమేనన్నారు. ఈ సమావేశంలో టిఎన్‌జిఒ ప్రధాన కార్యదర్శి ముజీబ్, అసోసియేట్ ప్రెసిడెంట్ కస్తూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఖర్గేను అవమానించడంపై ఎస్‌సి, ఎస్‌టి ఎంపిల ఆగ్రహం

- ‘శుద్ధీకరణ’ చర్యను తీవ్రంగా ఖండించిన ఎంపిలు
- సెప్టెంబర్ 8న రాష్ట్రపతిని కలవాలని నిర్ణయం
- సెప్టెంబర్ 7న ఇందిరా భవన్‌లో కార్యాచరణపై భేటీ
- బాధ్యులను గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్



**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాజ్యసభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకు ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో చోటుచేసుకున్న ఘటనపై కాంగ్రెస్ పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యులు, సీనియర్ నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఖర్గే పర్యటన అనంతరం ‘శుద్ధీకరణ’ చర్యపై ఎస్‌సి, ఎస్‌టి పార్లమెంట్ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటన కేవలం ఖర్గేను వ్యక్తిగతంగా అవమానించడమే కాదని, మొత్తం ఎస్‌సి, ఎస్‌టి సమాజం గౌరవం, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యగా వారు అభివర్ణించారు. సమానత్వం, వ్యక్తిగత గౌరవం, అంటరానితనం నిర్మూలన వంటి రాజ్యాంగ సూత్రాలకు ఇటువంటి చర్యలు విరుద్ధమని పేర్కొన్నారు. ఈ అంశంపై ఎస్‌సి, ఎస్‌టి పార్లమెంట్ సభ్యులు బుధవారం న్యూఢిల్లీలో సమావేశమై సుదీర్ఘంగా చర్చించారు. ఘటనకు బాధ్యులైన వారిని గుర్తించి, చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ వ్యవహారాన్ని ఇకపై సమష్టిగా ముందుకు తీసుకెళ్లాలని సమావేశంలో నిర్ణయించారు. ఘటనపై న్యాయం జరిగేలా, బాధ్యులపై తగిన చర్యలు తీసుకునేలా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జోక్యం చేసుకోవాలని ఎస్‌సి, ఎస్‌టి ఎంపిలు కోరనున్నారు. ఈ మేరకు సెప్టెంబర్ 8న రాష్ట్రపతిని కలిసేందుకు అపాయింట్‌మెంట్ కోరాలని నిర్ణయించారు. రాష్ట్రపతికి అనుకూలమైన ఇతర తేదీ, సమయం కుదిరినా ప్రతినిధి బృందం ఆమెను కలిసి ఈ అంశాన్ని స్వయంగా వివరించాలని నిర్ణయించింది. ఇప్పటికే ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, ఎస్‌సి, ఎస్‌టి వర్గాల గౌరవంపై దాని ప్రభావం, రాజ్యాంగపరమైన రక్షణలు, బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్‌తో కూడిన వినతిపత్రాన్ని రాష్ట్రపతికి సమర్పించినట్లు సమావేశంలో వెల్లడించారు. సమావేశానికి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఏఐసిసి జార్ఖండ్ ఇన్చార్జ్ కె.రాజు, నాగర్‌కర్నూల్ ఎంపి డాక్టర్ మల్లు రవి, మహబూబాబాద్ ఎంపి బలరాం నాయక్, ససారం ఎంపి మనోజ్ కుమార్, తురా ఎంపి సలెంగ్ ఎ.సంగ్మా, కోరాపుట్ ఎంపి సప్తగిరి శంకర్ ఉలక తదితరులు హాజరయ్యారు. ఫతేగఢ్ సాహిబ్ ఎంపి అమర్ సింగ్, టోంక్‌సవాయ్ మాధోపూర్ ఎంపి హరీశ్ చంద్ర మీనా, వరంగల్ ఎంపి కడియం కావ్య, బారాబంకీ ఎంపి తనూజ్ పునియా తదితరులు ఆన్‌లైన్‌లో పాల్గొన్నారు.

### 7న ఇందిరా భవన్‌లో కీలక భేటీ

రాష్ట్రపతిని కలిసే ముందు తదుపరి కార్యాచరణకు సంబంధించి రోడ్‌మ్యాప్ రూపొందించేందుకు సెప్టెంబర్ 7న ఉదయం 11 గంటలకు కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలోని ఇందిరా భవన్‌లో ఎస్‌సి, ఎస్‌టి ఎంపిలందరూ సమావేశం కావాలని నిర్ణయించారు. అనంతరం సెప్టెంబర్ 8న రాష్ట్రపతిని కలిసి అంశాన్ని ఆమె దృష్టికి తీసుకెళ్లనున్నారు. కుల వివక్ష, అంటరానితనం, సామాజిక వెలివేత వంటి భావజాలాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని ఎంపిలు స్పష్టం చేశారు. రాజ్యాంగం కల్పించిన సమానత్వం, గౌరవం, హక్కులను పరిరక్షించేందుకు ప్రజాస్వామ్య, రాజ్యాంగబద్ధ మార్గాల్లో పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ అంశాన్ని అత్యున్నత రాజ్యాంగ స్థాయికి తీసుకెళ్లి న్యాయం సాధించే వరకు సమష్టిగా కృషి చేయాలని నిర్ణయించారు. నాగర్‌కర్నూల్ (ఎస్‌సి) లోక్‌సభ నియోజకవర్గం ఎంపి డాక్టర్ మల్లు రవి కూడా ఈ వ్యవహారంపై రాష్ట్రపతికి లేఖ సమర్పించారు. ఘటనపై తగిన జోక్యం చేసుకుని, బాధ్యులపై చర్యలు తీసుకునేలా చూడాలని ఆయన రాష్ట్రపతిని కోరారు.

## కుట్టు మిషన్ల ప్రొక్యూర్మెంట్ 7 లోపు పూర్తి చేయాలి

- ఇప్పటివరకు 1,80,170 దరఖాస్తులు..
- సెప్టెంబర్ 15 చివరి తేదీ
- గురుకులాల సొంత భవనాల స్థలాల ఐడెంటిఫై కోసం ప్రత్యేక కమిటీ
- బిసి సంక్షేమ శాఖ సమీక్షలో మంత్రి పొన్నం ప్రభాకర్



**ప్రజాపక్షం/హైదరాబాద్:** మహిళలకు ఆర్థిక స్వావలంబన, ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో అమలు చేస్తున్న కుట్టు మిషన్ల పథకం దరఖాస్తులు, టెండర్లు, ప్రొక్యూర్మెంట్ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు 1,80,170 దరఖాస్తులు అందాయని, దరఖాస్తుల స్వీకరణ సెప్టెంబర్ 15 వరకు కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ప్రొక్యూర్మెంట్ ప్రక్రియను సెప్టెంబర్ 7లోపు పూర్తి చేయాలని మంత్రి సూచించారు. మినిస్టర్ క్వార్టర్స్‌లో బిసి సంక్షేమ శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో పలు అంశాలపై మంత్రి చర్చించారు.

**గురుకులాలకు సొంత భవనాలపై ప్రత్యేక దృష్టి..**

రాష్ట్రంలోని 327 మహాత్మా జ్యోతిబా ఫూలే గురుకుల పాఠశాలల్లో కేవలం 22 పాఠశాలలకే సొంత భవనాలు ఉన్న నేపథ్యంలో మిగిలిన పాఠశాలలకు అవసరమైన స్థలాలు, భవనాలపై ఈ నెల 15లోపు సమగ్ర నివేదిక ఇవ్వాలని మంత్రి ఆదేశించారు. ఇందుకోసం బిసి సంక్షేమ శాఖకు చెందిన నలుగురు ఉన్నతాధికారులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**కళ్యాణలక్ష్మి దరఖాస్తులు పరిష్కరించాలి..**

హైకోర్టు స్టే ఎత్తివేయడంతో కళ్యాణలక్ష్మి పథకానికి సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. ఇటీవల ఎన్నికైన బిసి కుల సంఘాల కార్పొరేషన్ల చైర్మన్లకు కార్యాలయాలు, మౌలిక సదుపాయాలు కల్పించే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో సుమారు 50 వేల మంది గీత కార్మికులు ఉండగా, 40 వేల మంది శిక్షణ పూర్తి చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. శిక్షణ పొందిన వారందరికీ కాటమయ్య రక్షణ కవచాలు అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. నీరా కేఫ్ రీటెండర్‌ను సెప్టెంబర్ 7లోపు, నందనం ప్రాజెక్టు రీ టెండర్ ప్రక్రియను సెప్టెంబర్ 15లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలో మోడ్రన్ దోబీఘాట్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమీక్షా సమావేశంలో బిసి సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బాలమాయాదేవి, ఎంజెపి సెక్రెటరీ సైదులు, బిసి సంక్షేమ శాఖ అధికారులు మల్లయ్య బట్టు, అలోక్ కుమార్, బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## యుపిలో.. ‘మజ్లిస్’కు గట్టి దెబ్బ !

### కాంగ్రెస్‌లో చేరిన.. ఎఐఎంఐఎం అధికార ప్రతినిధి వకార్

**న్యూఢిల్లీ :** ఆల్ ఇండియా మజ్లిస్ ఇత్తెహాద్–ఉల్–ముస్లిమీన్ (ఎఐఎంఐఎం) పార్టీకి గట్టి దెబ్బ తగిలింది.ఆ పార్టీ అధికార ప్రతినిధిగా మంచి గుర్తింపు పొందిన సయ్యద్ అసిమ్ వకార్ బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఈ పరిణామం ఎదురయ్యింది. వకార్ కాంగ్రెస్‌లో చేరిక సందర్భంగా మజ్లిస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. బిజెపిని గద్దె దించుతామని ఎఐఎంఐఎం కేవలం మాటలకే పరిమితం అవుతోందని, కానీ, క్షేత్ర స్థాయిలో మాత్రం అధికార పార్టీని గద్దె దించాలనుకునే వారితోనే పోరాడుతున్నదని ఆరోపించారు. వకార్ ఇక్కడి 24 అక్బర్ రోడ్‌లోని ఎఐసిసి కార్యాలయంలో ఉత్తర్ ప్రదేశ్ ఎఐసిసి ఇన్‌చార్జి రాజేంద్ర పాల్ గౌతమ, యుపి కాంగ్రెస్ చీఫ్ అజయ్ రాయ్, ఎఐసిసి మైనార్టీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ ఇమ్రాన్ ప్రతాప్‌గర్హి సమక్షంలో వకార్ కాంగ్రెస్‌లో చేరారు. ‘ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ నాయకత్వంలో విద్య, ఉపాధి, విద్యార్థులు, మహిళలు, అణగారిన వర్గాలకు సంబంధించిన సమస్యలపై దేశవ్యాప్తంగా ఒక ఉద్యమం జరుగుతోంది’ అని సయ్యద్ అసిమ్ వకార్‌ను పార్టీలోకి చేర్చుకున్న అనంతరం విలేకరుల సమావేశంలో గౌతమ్ అన్నారు. రాహుల్ గాంధీ ప్రతీ వర్గం గొంతును గట్టిగా వినిపిస్తూ, ప్రతీ విషయంలోనూ ప్రభుత్వాన్ని నిరంతరం హెచ్చరిస్తున్నారని, దీని స్ఫూర్తితో వివిధ పార్టీలకు చెందిన సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరి, ఎఐసిసి చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, రాహుల్‌గాంధీ చేతులను బలోపేతం చేస్తున్నారని, వకార్ తన ప్రసంగంలో..దేశాన్ని ప్రేమించే వారందరికీ ఒకే ఒక లక్ష్యం ఉందని, అదేమిటంటే, బిజెపి నేతృత్వంలోని ఈ దేశ వ్యతిరేక ప్రభుత్వాన్ని కూలదోసి, ప్రజల ప్రయోజనాల కోసం పనిచేసే లౌకిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమేనని పేర్కొన్నారు. ‘కానీ, ఇన్ని ఏళ్లుగా ఎఐఎంఐఎం లో ఉండి బిజెపిని తొలగించాలని చెప్పడం ద్వారా మనం సేవ చేస్తున్నామని నాకు అనిపించింది. కానీ క్షేత్ర స్థాయిలో మనం బిజెపితో పోరాడటం లేదు. కాంగ్రెస్‌తో, సమాజ్‌వాదీ పార్టీ (ఎస్‌పి)తో, బిజెపిని తొలగించాలని కోరుకునే ప్రతీ ఒక్కరితోనూ పోరాడుతున్నాం’ అని వకార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎఐఎంఐఎం జాతీయ అధికార ప్రతినిధిగా సయ్యద్ అసీమ్ వకార్ ఉత్తరప్రదేశ్‌లో ఒక ప్రముఖ వాణిగా పేరొందారు, ఎఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీకి సన్నిహితుడిగా ఉండేవారు.అతను కాంగ్రెస్‌కి ఫిరాయించడాన్ని ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికలపరంగా పాగా వేయాలనుకున్న ఒవైసీ ప్రయత్నాలపై ప్రభావం చూపగల పరిణామంగా అనేకమంది రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఈ ఏడాది ఉత్తరప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికల్లో అధికార బిజెపికి, సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్ నుంచి ఉమ్మడి సవాల్ ఎదురయ్యే అవకాశం ఉంది.

### కేంద్ర ప్రభుత్వ రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు

## వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమం



### ఎఐకెఎంఎస్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, ప్రజా వ్యతిరేక కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమాన్ని బలోపేతం చేయాలని అఖిల భారత కిసాన్ మజ్దూర్ సభ (ఎఐకెఎంఎస్) అధ్యక్షుడు వేములపల్లి వెంకట్రామయ్య, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆశీష్ మిట్టల్ పిలుపునిచ్చారు. ఈనెల 28 నుంచి 30 వరకు ఖమ్మంలో ఎఐకెఎంఎస్ 4వ అఖిల భారత మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 28న ర్యాలీ, బహిరంగ సభ, 29, 30 తేదీల్లో మహాసభలు జరుగుతాయని వెల్లడించారు. ఈ మహాసభలను సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, ఒడిశా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గోపాల గౌడ సదస్సు ఓపెన్ సెషన్‌ను ప్రారంభించనున్నారని తెలిపారు. కొత్త విద్యుత్, విత్తన బిల్లులు, విబిజిరామ్‌జి చట్టాలను వ్యతిరేకించాలని రైతులకు పిలుపునిచ్చారు. అన్ని పంటలకు సి2+50 శాతం ,ఎంఎస్‌పి, సమగ్ర రుణమాఫీ, ఉచిత సాగునీటి విద్యుత్ కల్పించాలని డిమాండ్ చేశారు.

స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు, బలవంతపు భూసేకరణను అడ్డుకోవాలని కోరారు. అటవీ హక్కుల చట్టం–2006, పెసా చట్టాలను సమర్థంగా అమలు చేయాలని, పేదలు, దళితులకు వ్యవసాయ భూమి, ఇంటి స్థలాలు పంపిణీ చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈసమావేశంలోఎఐకెఎంఎస్ తెలంగాణ నాయకులు ఎం.బిక్షపతి, మండల వెంకన్న, వి.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ శాఖలో 562 మంది ఎఐఎస్, సిఐ, ఎస్‌ఐల బదిలీలు

### పదోన్నతులతో పాటు పోస్టింగ్‌లు.. ఉత్తర్వులు జారీ

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖలో భారీగా బదిలీలు, పదోన్నతులు జరిగాయి. మొత్తం 562 మంది ఎఇఎస్, సిఐలు, ఎస్‌ఐలకు పదోన్నతులతో పాటు బదిలీ పోస్టింగ్‌లు ఇస్తూ ఎక్సైజ్ శాఖ కమిషనర్ సి.హరికిరణ్ ఉత్తర్వులు జారీ చేశారు. మొత్తం 17 మంది ఎఇఎస్‌లు, 250 మంది సిఐలు, 295 మంది ఎస్‌ఐలను బదిలీ చేశారు. వీరిలో 14 మంది ఎఇఎస్‌లకు పదోన్నతులు కల్పించగా, మరో ముగ్గురికి బదిలీలు జరిగాయి. అలాగే 250 మంది సిఐల్లో 57 మందికి పదోన్నతులు కల్పించి, 193 మందిని బదిలీ చేశారు. 295 మంది ఎస్‌ఐల్లో 17 మందికి పదోన్నతులు కల్పించగా, 278 మందిని బదిలీ చేశారు. పదోన్నతులు పొందిన వారికి కొత్త పోస్టింగ్‌లు కేటాయిస్తూ, బదిలీ అయిన అధికారులకు కొత్త స్థానాల్లో విధులు అప్పగిస్తూ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.



## కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డులో గజం రూ.2.70లక్షలు

**ప్రజాపక్షం/ కూకట్‌పల్లి :** కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలోని ఓపెన్ ప్లాట్లకు మరోసారి భారీ ధర పలికింది. అన్ని వసతులతో అభివృద్ధి చెంది, ఎలాంటి వివాదాలు లేని కెపిహెచ్‌బి ప్రాంతంలోని భూములకు మంచి డిమాండ్ ఉండటంతో బుధవారం నిర్వహించిన బహిరంగ వేలంలో రికార్డు ధరలు నమోదయ్యాయి. కెపిహెచ్‌బి 7వ ఫేస్‌లోని 16ఎంఐజీ ప్లాట్లకు నిర్వహించిన వేలంలో చదరపు గజం గరిష్టంగా రూ.2.70లక్షలకు విక్రయమైంది. ఈ ప్లాట్ల బహిరంగ వేలానికి సంబంధించి హౌసింగ్ బోర్డు ఆగస్టు 10న నోటిఫికేషన్ విడుదల చేసింది. చదరపు గజానికి కనీస ధరను రూ.1.60లక్షలుగా నిర్ణయించగా, వేలంలో ఒక ప్లాట్ చదరపు గజం రూ.2.70లక్షలకు, మరో ప్లాట్ రూ.2.36లక్షలకు విక్రయమైంది. మరో రెండు ప్లాట్లు చదరపు గజం రూ.2.06లక్షల చొప్పున అమ్ముడయ్యాయి. పూర్తి పారదర్శకంగా నిర్వహించిన వేలంలో తమకు నచ్చిన ప్లాట్లకు దక్కించుకునేందుకు మొత్తం 19మంది కొనుగోలుదారులు పోటీపడ్డారు. బుధవారం జరిగిన వేలంలో చదరపు గజం సగటున ధర సుమారు రూ.1.79లక్షలు పలికింది. ఈ బహిరంగ వేలం ద్వారా హైసింగ్ బోర్డుకు సుమారు రూ.47.14 కోట్ల ఆదాయం సమకూరిందని హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ వి.పి.గౌతం తెలిపారు.

## ‘సర్’లో క్లెయిములు, అభ్యంతరాల సమర్పణ గడువు మరో 3 వారాలు పొడిగింపు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియలో క్లెయిములను, అభ్యంతరాల సమర్పణ గడువును మరో 3 వారాలు పొడిగించాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని బిజెపి కోరింది. ఈ మేరకు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎస్‌ఐఆర్ కన్వీనర్ వేముల అశోక్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డిని కలిసి బుధవారం వినతిపత్రం సమర్పించారు. దాదాపు 92.88 లక్షల మంది ఓటర్లకు నోటీసులు ఇవ్వాల్సి ఉండగా, కేవలం 31.74 లక్షల మందికే నోటీసులు చేరాయని, ఇందులో 1.94 లక్షల మంది విచారణ పూర్తయిందని బిజెపి తెలిపింది. 45 లక్షల మందికి పైగా ఓటర్లను శాశ్వతంగా వలస వెళ్లినట్లు చూపి పేర్లను తొలగించారని, కానీ వారిలో చాలామంది అక్కడే నివసిస్తున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు.అర్హులైన పౌరులకు అన్యాయం జరగకుండా ఉండేందుకు క్లెయిములను, అభ్యంతరాల సమర్పణ గడువును సెప్టెంబర్ 16 నుంచి అక్టోబర్ 7 వరకు పొడిగించాలని, అలాగే నోటీసుల పరిష్కార గడువును అక్టోబర్ 15 నుంచి నవంబర్ 6 వరకు పొడిగించాలని ఆయన కోరారు.

## నీట్ –పిజి పున:పరీక్ష పిటిషన్‌పై ‘సుప్రీం’ విచారణ

**న్యూఢిల్లీ :** పరీక్ష రాయలేకపోయిన 2,445మంది విద్యార్థులకు నీట్–పిజి పున: పరీక్ష నిర్వహించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను బుధవారం సుప్రీంకోర్టు విచారించింది. ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్యా బాగ్చి, జస్టిస్ వి.మోహనలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ముందు ఒక అడ్వకేట్ తన వాదనలు వినిపిస్తూ పున: పరీక్ష అనేది సుప్రీంకోర్టు గతంలో జారీచేసిన ఉత్తర్వును ఉల్లంఘిస్తున్నదని తెలిపారు. ఆయన ఈ విషయంపై తక్షణ విచారణ జరపాలని కోరారు. నీట్‌కు సంబంధించిన అన్ని కేసులు జస్టిస్ నరసింహ నేతృత్వంలోని ధర్మాసనం ముందు ఉన్నాయని అత్యున్నత న్యాయస్థానం తెలిపింది. ‘నీట్‌కు సంబంధించిన అన్ని విషయాలు జస్టిస్ నరసింహ నేతృత్వంలోని నియమింత ధర్మాసనం ముందు ఉన్నాయి. వెళ్లి ఆ ధర్మాసనం ముందు ఈ విషయాలు ప్రస్తావించండి. ఈ విషయాలలో అనేక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి’ అని ధర్మాసనం నొక్కిచెప్పింది. సాంకేతిక అంతరాయం కారణంగా ప్రభావితమైన 2,445 మంది అభ్యర్థుల కోసం నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ వారు నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్ (నీట్) పోస్ట్ గ్రాడ్యుయేట్ –2026 పున: పరీక్షను నిర్వహిస్తారు. నీట్ పిజి–2026 పరీక్ష ఆగస్టు 30న దేశవ్యాప్తంగా జరిగింది. మొత్తం 2,65, 980మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకాగా, 2,63,535మంది అభ్యర్థులు పరీక్షను విజయంతంగా పూర్తి చేసారని ఒక అధికారిక ప్రకటన తెలియజేసింది.

## 6న ఉద్యోగుల సంకల్ప సభ

### తెలంగాణ ఉద్యోగుల జెఎసి

**ప్రజాపక్షం /హైదరాబాద్ :** తెలంగాణ ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి, పిఆర్‌సి, డిఎల సాధనే ధ్యేయంగా ఈ నెల 6న మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ‘ఉద్యోగుల సం కల్ప సభ’ను నిర్వహించనున్నట్లు తెలంగాణ ఉద్యోగుల జెఎసి ప్రకటించిం ది. ఉద్యోగుల సంకల్ప సభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను బుధవారం హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని దేశోద్ధారక భవన్‌లో జెఎసి చైర్మన్ లచ్చిరెడ్డి, జెఎసి ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లచ్చిరెడ్డి మా ట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం పిఆర్‌సి ప్రకటించాలని, పెండింగ్ డిఎలను చెల్లించాలని కోరారు. రిటర్‌మెంట్ బెనిఫిట్స్ వెంటనే ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల ఐక్యతను చాటుతూ సంకల్ప సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జెఎసి సెక్రటరీ జనరల్ రాజశేఖర్, కోచైర్మన్ రాములు, ప్రతినిధులు రామ్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, దర్శన్ గౌడ్, కుమారస్వామి, ఉపేందర్ రావు, నిర్మల, రామరాజు వివేక్, హబీబ్ ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## 5న నకిరేకల్‌కు సిఎం రేవంత్ రెడ్డి రాక

### పటిష్ట ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశం



**ప్రజాపక్షం/నల్లగొండ** : ఈ నెల 5న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నల్లగొండ జిల్లా నకిరేకల్‌లో వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు,శంకుస్థాపనలకు హాజరుకానున్న దృష్ట్యా పర్యటనకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ జిల్లా అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు.ముఖ్యమంత్రి ఈ నెల 5న హెలికాప్టర్ ద్వారా నకిరేకల్‌కు చేరుకుంటారని,ముందుగా ఏరియా ఆసుపత్రిని ప్రారంభించిన అనంతరం వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేసి అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఆయా శాఖల ద్వారా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని,కార్యక్రమానికి జిల్లాకు చెందిన మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి, శాసనసభ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని డీఆర్‌ఓను ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, డీఆర్‌ఓ దశరథ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## క్యాంప్ ఆఫీస్‌పై బిజెపి దాడి హేయం

### ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై మంగళవారం బీజేపీ నాయకులు, కార్యకర్తలు దాడికి పాల్పడిన ఘటనను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. బుధవారం భువనగిరిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ క్యాంప్ ఆఫీస్‌పై దాడి చేయడం హేయమైన చర్య.. ఇది రాజకీయం కాదు.. ప్రజాస్వామ్యంపై దాడి అని అన్నారు. ఎన్నికలు వచ్చినపుడు రాజకీయాలు చేయాలని, ప్రత్యర్థులపై నిర్మాణాత్మక విమర్శలు చేయాలి తప్ప దాడులు, హింసకు పాల్పడటం ప్రజాస్వామ్య సంస్కృతి కాదని అన్నారు. మారణాయుధాలతో క్యాంప్ కార్యాలయంపై దాడి చేయడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజా వేదిక అని, భువనగిరిలో ఇలాంటి దాడుల సంస్కృతి గతంలో ఎన్నడూ లేదన్నారు. ఢిల్లీ నుంచి అమిత్ షా డైరెక్షన్లో బండి సంజయ్, బీజేపీ నాయకులు గుండా రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. ఇటీవల నల్గొండలో మంత్రి ఇంటిపై జరిగిన దాడిని కూడా ప్రస్తావిస్తూ, బీజేపీ హింసాత్మక రాజకీయాలకు స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తి, పట్టణ కౌన్సిలర్లు, పిఎసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్స్,పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ హయాంలో రాష్ట్రం అప్పల కుప్ప

### మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్** : గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని భారీగా అప్పులపాలు చేసిందని వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి విమర్శించారు. బుధవారం జిల్లా కేంద్రంలో విద్యానగర్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే మహిళలు, రైతులు, పేదలు, మధ్య తరగతి వర్గాలు, ఉద్యోగులు, విద్యార్థులు, కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. ప్రస్తుత ప్రతిపక్ష నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజాసమస్యలపై అసెంబ్లీలో చర్చించాల్సిన బాధ్యతను విస్మరిస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్ష నాయకుడి హోదాలో ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాల్సిన బాధ్యత ఉందని, అయితే ఆయన ఫామ్‌హౌస్‌కే పరిమితమవుతున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ బైరు శైలేందర్, ఎల్గూరి ఇందిర వీరయ్య గౌడ్, నాయకులు కుందమల్ల శేఖర్, షేక్ అబ్దుల్ కరీం, శనగాని రాంబాబు, పందిరి మల్లేష్ గౌడ్, రమాదేవి, నకిరేకంటి వెంకన్న పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల జాగ్రత్త : డిఎస్‌పి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : విద్యార్థులు సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని సూర్యాపేట డిఎస్‌పి ప్రసన్న కుమార్ తెలిపారు. సూర్యాపేట పట్టణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని నారాయణ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, రోడ్డు భద్రత, విద్యార్థుల ఉత్తమ ప్రవర్తనపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడుతూ గుర్తు తెలియని లింక్‌లను క్లిక్ చేయవద్దని, ఓటిపిలు, వ్యక్తిగత వివరాలను ఎవరికి షేర్ చేయకూడదని సూచించారు. సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. పట్టణ సిఐ వెంకటయ్య మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన ఉత్తమ ప్రవర్తనను అలవర్చుకుని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్‌జిఒస్ నుండి దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగం తగ్గింపు కోసం జాతీయ కార్యాచరణ ప్రణాళిక పథకం కింద సూర్యాపేట జిల్లాలో 2026/27 సంవత్సరంకి జిల్లా డిస్ట్రిక్ట్ డిఅడిక్షన్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం కోసం ఆసక్తి, అర్హత కలిగిన స్వచ్ఛంద ప్రభుత్వేతర సంస్థల (ఎన్‌జిఓస్) నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లుగా జిల్లా సంక్షేమ అధికారి కె. నరసింహా రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన సంస్థలు ఈఅనుదాన్ పోర్టల్‌లో అప్లై చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాల కొరకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో నందు పని వేళల్లో సంప్రదించాలని కోరారు.

# నకిరేకల్ 'పుర'పై ఆశలు

డిసెంబర్‌లో మున్సిపాలిటీ ఎన్నికలు

చైర్మన్ కుర్చీ జనరల్ కేటాయింపు

ఓటర్లను ఆకట్టుకునే పనిలో ఆశావహులు

'పుర' పీఠంపై ఎవరి గురి..? సిఎం పర్యటనతో.. ఎన్నికలపై చర్చ






**ప్రజాపక్షం/నకిరేకల్** : ఎన్నికలు జరుగుతాయో.. లేదో తెలియదు! తేదీ ఖరారు కాలేదు.. నోటిఫికేషన్ ఊసే లేదు! అయినా నకిరేకల్‌లో పుర' రాజకీయ సందడి మొదలైంది. డిసెంబరులో రెండో దశ మున్సిపల్ ఎన్నికలు నిర్వహించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. దీంతో నకిరేకల్‌లోని ఆశావహుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్‌ఐఆర్) ప్రక్రియలో చురుగ్గా పాల్గొంటూ.. ప్రజలకు చేరువయ్యే ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు చైర్మన్ స్థానం జనరల్ కేటగిరీకి కేటాయించడంతో పుర' పీఠంపై పోటీపై ఆసక్తి పెరిగింది. ఈ నెల 5న సిఎం రేవంత్‌రెడ్డి నకిరేకల్ పర్యటన నేపథ్యంలో ఎన్నికలపై ఏదైనా స్పష్టత వస్తుందా? అన్న చర్చ మొదలైంది.

**రెండో దశలో..11 స్థానిక సంస్థల ఎన్నికలు**

రాష్ట్రంలో గత ఫిబ్రవరిలో పట్టణ స్థానిక సంస్థల (యూఎల్‌బీ) సాధారణ ఎన్నికలు జరిగాయి.అయితే ఐదు కార్పొరేషన్లు సైబరాబాద్, మల్కాజ్‌గిరి,హైదరాబాద్, వరంగల్, ఖమ్మంతో పాటు వివిధ కారణాలతో అచ్చంపేట,మందమర్రి,మణుగూరు, నకిరేకల్, కొత్తూరు, సిద్ధిపేట ఆరు పురపాలికలకు ఎన్నికలు జరగలేదు. వీటన్నింటికీ ఈ ఏడాది డిసెంబరులో ఎన్నికలు నిర్వహించే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. ఎస్‌ఐఆర్ ప్రక్రియ పూర్తయిన తర్వాత ఎన్నికల ప్రక్రియకు కదలిక వచ్చే అవకాశం ఉందన్న చర్చ సాగుతోంది.

**పట్టణం.. ఓటర్ల లెక్క**

2011 జనగణన ప్రకారం నకిరేకల్ పురపాలక జనాభా 29,126. ఇందులో పురుషులు 14,345, మహిళలు 14,781 మంది. ప్రస్తుతం జనాభా సుమారు 35 వేల వరకు ఉంటుందని అంచనా. మున్సిపాలిటీ విస్తీర్ణం 17.10 చదరపు కిలోమీటర్లు. సుమారు 9,232 నివాసాలు ఉన్నాయి. తాజా ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకారం మొత్తం ఓటర్లు 21,820 మంది. వీరిలో పురుషులు 10,631, మహిళలు 11,189. మొత్తం 20 వార్డులు ఉన్నాయి. 2026/27 వార్షిక బడ్జెట్ రూ.26.20 కోట్లుగా ఉంది.

**ఎస్‌ఐఆర్‌లో.. ఆశావహుల హడావుడి**

ఓటర్ల జాబితా సవరణలో కొందరు ఆశావహులు బీఎల్‌వోలతో కలిసి చురుగ్గా పనిచేస్తున్నారు. ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ, వాటిని పూరించడంలో సహకారం, నోటీసులు అందిన ఓటర్లకు సమాచారం చేరవేయడం వంటి పనుల్లో పాల్గొంటున్నారు. ఇందిరమ్మ చీరలు, చేయూత పింఛన్ల దరఖాస్తులు తదితర కార్యక్రమాల్లోనూ అర్హులకు సహకరిస్తూ ప్రజలతో మమేకమయ్యే ప్రయత్నాలు చేస్తున్నారు.

**చైర్మన్ స్థానం.. జనరల్**

రానున్న ఎన్నికల్లో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని జనరల్ కేటగిరీకి కేటాయించినట్లు ప్రభుత్వం జనవరిలోనే గెజిట్‌లో ప్రకటించింది. 2021లో ఈ స్థానం బీసీ జనరల్‌కు రిజర్వు కాగా..ఈసారి జనరల్ కేటాయింపుతో ఆశావహుల్లో ఆసక్తి పెరిగింది. వార్డుల రిజర్వేషన్లు ఎన్నికల ముందు ఖరారు కానున్నాయి.2020లో ఏర్పడిన నకిరేకల్ మున్సిపాలిటీకి 2021 ఏప్రిల్ 30న తొలిసారి ఎన్నికలు జరిగాయి. తొలి పాలకవర్గం గడువు ఈ ఏడాది మే 6తో ముగియడంతో ప్రత్యేక అధికారి పాలన అమల్లోకి వచ్చింది. ఫిబ్రవరిలో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన మున్సిపల్ ఎన్నికల సమయంలో నకిరేకల్ పాలకవర్గం గడువు కొనసాగుతుండటంతో ఇక్కడ ఎన్నికలు చేపట్టలేదు. దీంతో ప్రస్తుతం జిల్లాలో పాలకవర్గం లేని ఏకైక మున్సిపాలిటీగా నకిరేకల్ ఉంది.

**గత అనుభవాలు.. కొత్త లెక్కలు**

తొలి పాలకవర్గం కాలంలో రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఐదేళ్లలో ఇద్దరు చైర్మన్లు పనిచేశారు. బీఆర్ఎస్ నుంచి చైర్మన్ కొనసాగిన అనంతరం అవిశ్వాస పరిణామాలతో కాంగ్రెస్ నుంచి చైర్మన్ పదవి కొనసాగింది.ఈ నేపథ్యంలో రానున్న ఎన్నికల్లో రాజకీయ సమీకరణాలు ఎలా ఉంటాయన్నది ఆసక్తిగా మారింది. కాంగ్రెస్ శ్రేణులు తమకు అనుకూల ఫలితాలపై ధీమాగా ఉన్నట్లు, బీఆర్ఎస్ శ్రేణులు ప్రభుత్వ పనితీరు, స్థానిక సమస్యలను ప్రస్తావిస్తూ ఎన్నికలను ఎదుర్కొనేందుకు సిద్ధమవుతున్నట్లు చర్చ జరుగుతోంది. వామపక్షాలు,బీజేపీ, ఇతర పార్టీలు ఒంటరిగా బరిలోకి దిగుతాయా? లేక స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఇతర పక్షాలతో కలిసి పనిచేస్తాయా? ప్రతిపక్ష ,అధికార పార్టీల రెబల్స్ ఎటువైపు అన్నది కూడా ఆసక్తికరంగా మారింది.

**సిఎం పర్యటన.. ఎన్నికలకు నాందేనా**

ఈ నెల 5న సీఎం రేవంత్‌రెడ్డి నకిరేకల్‌లో పర్యటించనున్నారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్న నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికలపై ఏదైనా ప్రస్తావన ఉంటుందా? డిసెంబరు ఎన్నికలపై సంకేతం ఇస్తారా? అన్న చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. అయితే ఎన్నికల నిర్వహణపై అధికారిక ప్రకటన వచ్చే వరకు దీనిపై స్పష్టత లేదు.ఎన్నికల తేదీపై అధికారిక ప్రకటన రావాల్సి ఉన్నా.. డిసెంబరు అవకాశాల నేపథ్యంలో నకిరేకల్‌లో రాజకీయ కదలికలు మొదలయ్యాయి. చైర్మన్ స్థానానికి జనరల్ రిజర్వేషన్, ఓటర్ల జాబితా సవరణ, ఆశావహుల కదలికలు, సిఎం పర్యటనతో 'పుర' రాజకీయం ఆసక్తికరంగా మారింది. ఎన్నికల ముహూర్తం ఎప్పుడొచ్చినా.. నకిరేకల్ పుర' పీఠం ఎవరిదన్నదే ఇప్పుడు చర్చ జోరుగా సాగుతుంది.

## పట్టుదలతో కృషి చేస్తే ఉన్నత స్థాయి

### యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**ప్రజాపక్షం/యాదాద్రి** : విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న రంగాన్ని ఎంచుకుని, పట్టుదలతో కృషి చేస్తే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. బుధవారం భువనగిరి మండలం అనంతారం గ్రామంలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ రెసిడెన్షియల్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, భోజనం, పారిశుద్ధ్యం, మౌలిక వసతులను పరిశీలించారు. కలెక్టర్ విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి వారి విద్యాభ్యాసం, భవిష్యత్ లక్ష్యాలు, పరీక్షలకు సిద్ధమవుతున్న విధానం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించి క్రీడలు, ఐటీ, సాంకేతికత, కళలు తదితర వివిధ రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలని సూచించారు. పదో తరగతి పరీక్షల విషయంలో విద్యార్థులు అనవసరమైన ఒత్తిడికి గురి కావద్దని తెలిపారు. పాఠశాల నిర్వహణ, విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, విద్యార్థుల విద్యా ప్రగతిపై జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులు, సిబ్బంది చేస్తున్న కృషిని అభినందించారు. పాఠశాల ఆవరణలోని మరుగుదొడ్లు, తరగతి గదులు, ఇతర మౌలిక వసతులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, సిబ్బందిపై ఉందని తెలిపారు. మరుగుదొడ్లను ప్రతిరోజూ శుభ్రంగా ఉంచాలని, పరిశుభ్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని ప్రిన్సిపాల్‌కు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు ప్రతిరోజూ నాణ్యమైన, పౌష్టికాహారంతో కూడిన భోజనం అందిస్తున్నారా లేదా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కిచెన్లో ఆహార పదార్థాల నిల్వ, పరిశుభ్రతను పరిశీలించారు. స్టోర్ రూమ్లో నిల్వ ఉంచిన ఆహార పదార్థాల నాణ్యత, గడువు తేదీలను తనిఖీ చేశారు. విద్యార్థులకు గడువు ముగిసిన లేదా నాణ్యత లేని ఆహార పదార్థాలు అందకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి మాధవి, పాఠశాల ప్రిన్సిపాల్ స్వప్న జెల్ల, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుతంగా వినాయక ఉత్సవాలు



### అందరూ కలిసి మెలిసి ఉత్సవాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ పిలుపు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అందరూ కలిసిమెలిసి ఈ సంవత్సరపు వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్లగొండ జిల్లాలో గతంలో అన్ని ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించామని, అదే స్ఫూర్తితో ఈ ఏడాది వినాయక చవితి ఉత్సవాలను కూడా శాంతియుతంగా నిర్వహించేలా అందరూ సహకరించాలని కోరారు.గత ఏడాది ఎదురైన సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని,నిమజ్జనం చేసే ప్రదేశాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఎల్ నినో ప్రభావం వల్ల చెరువులు,కుంటలు,కాలువల్లో నీరు లేనందున ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని,ఈ విషయాన్ని విగ్రహాలు ప్రతిష్ఠించే వారికి, ప్రజలకు ముందుగానే తెలియజేయాలన్నారు.నల్లగొండ మేయర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉత్సవాల నిర్వహణకు మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. డిప్యూటీ మేయర్ ఆమీర్ అలీ,జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు ఆఫీజ్ ఖాన్ మాట్లాడుతూ పండగలు అందరివని, అందరూ కలిసి శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు.ఈ సమావేశంలో ఇంఛార్జ్ కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి,డిఆర్‌ఓ దశరథ్,ఆర్‌డిఓలు అశోక్ రెడ్డి,రమణారెడ్డి,శ్రీదేవి,అడిషనల్ ఎస్‌పి రమేష్,డిఎస్‌పిలు,శాంతి కమిటీ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి, వీర్ల చంద్రశేఖర్,గుమ్మల మోహన్ రెడ్డి,మాజీ జెడ్‌పిటీసీ లక్ష్మయ్య, పిచ్చయ్య, మహమ్మద్ సలీం,పశువుల సౌరయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఉపాధి శిక్షణకు దరఖాస్తులు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : పోచంపల్లి మండలం జలాల్పురం గ్రామంలో ఉన్న రామానంద తీర్థ శిక్షణ సంస్థలో ఉచిత ఉపాధి శిక్షణకు అర్హులైన యువతి యువకుల నుండి దరఖాస్తులను ఆహ్వానించేందుకు ప్రవేశ ప్రకటన బుధవారం విడుదల చేసింది. పంచాయతీ రాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖ తెలంగాణా ప్రభుత్వం అధ్వర్యంలో దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన పథకం ద్వారా గ్రామీణ యువతీ యువకులకు ఉచిత భోజన వసతితో కూడిన శిక్షణ ఇవ్వబడుతుందనీ తెలిపారు.శిక్షణ అనంతరం ఉద్యోగం కల్పించనున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. మూడు నెలల కాల వ్యవధితో ఎకౌంట్స్ ఎక్సిక్యూటివ్ (బి.కామ్ పాస్), పదవ తరగతి ఉత్తీర్ణతతో సోలార్ టెక్నిషియన్,ఎలక్ట్రిషియన్ ( హోమ్ అప్లయిన్స్, మోటార్ వైండింగ్, హౌస్ వైరింగ్), ఆటోమొబైల్ టూ వీలర్ సర్వీస్ టెక్నిషియన్,మొబైల్ టెక్నిషియన్ సి.సి టివీ ఇన్ స్టాలేషన్, ఇంటర్ పాస్ తో కంప్యూటర్ హార్డ్ వేర్ డాట ఎంట్రీ ఆపరేటర్ (డిజిటల్ మిత్ర) అభ్యర్థులు అర్హులు వయసు 18 నుండి 28 సంవత్సరాల మధ్య ఉండాలి.విధ్యార్థులు తమ ఒరిజినల్, జిరాక్స్ సర్టిఫికెట్స్, ఆధార్, క్యాస్ట్, ఫోటోలతో సంస్థలో 16న హాజరు కావాలని సంస్థ డైరెక్టర్ డా ఎన్ కిషోర్‌రెడ్డి తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9133908000, 9133 908 111, 9133908222, 9948466111 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

## చివరి పంటలకూ సాగునీరు

### దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్

**ప్రజాపక్షం/దేవరకొండ:** సరైన సమయంలో ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోవడంతో నీటి లభ్యతపై దృష్టిపెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని, అందుబాటులో ఉన్న డిండి ప్రాజెక్టు నీటిని పొదుపుగా, ప్రణాళికాబద్ధంగా వినియోగించి ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు చివరి వరకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ ఆదేశించారు. రైతులు కూడా నీటిని వృధా చేయకుండా పొదుపుగా వినియోగించేలా అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాల్లో రైతులు, ప్రజలకు ఎక్కడా విద్యుత్ అంతరాయం కలగకుండా, అవసరమైన చోట కొత్త విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయిన వెంటనే మరమతులు చేసి సరఫరాను పునరుద్ధరించాలని సూచించారు. రైతులకు విద్యుత్ , సాగునీటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంఎల్‌ఏ తెలిపారు. ఈ సమీక్షలో విద్యుత్, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.



## ఆన్‌లైన్ ట్రేడింగ్,గేమింగ్‌కు బానిసై వరుస దొంగతనాలు

### ఎంబిఏ పూర్తి చేసి సాఫ్ట్‌వేర్ యువకుడి నేర బాట

### రూ.22.10 లక్షల విలువైన బంగారం, వెండి, నగదు,ద్విచక్ర వాహనం స్వాధీనం



**ప్రజాపక్షం/నార్కెట్‌పల్లి:** ఆన్‌లైన్ ట్రేడింగ్,ఆన్‌లైన్ గేమింగ్‌కు బానిసై భారీగా డబ్బు కోల్పోయి అప్పుల పాలైన ఓ యువకుడు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆశతో వరుస దొంగతనాలకు పాల్పడ్డాడు.జిల్లాలో జరిగిన చోరీ కేసులను ఛేదించిన పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి రూ.22.10 లక్షల విలువైన బంగారం, వెండి,నగదు,ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నా వివరాలను నల్లగొండ డిఎస్‌పి కె.శివారెడ్డి పత్రికా సమావేశంలో వెల్లడించారు.మండలంలోని జువ్విగూడెం గ్రామానికి చెందిన అలుగుబెల్లి రాము అలియాస్ జయరాం రెడ్డి (29) ఎంబిఏ పూర్తి చేశాడు. గతంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేసిన అతను ప్రస్తుతం సేల్స్ అండ్ మార్కెటింగ్ రంగంలో పనిచేస్తున్నాడు. కొంతకాలంగా ఆన్‌లైన్ ట్రేడింగ్,గేమింగ్‌కు అలవాటుపడి భారీగా డబ్బులు నష్టపోయాడు.దీంతో అప్పుల పాలై వాటిని తీర్చేందుకు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో దొంగతనాల బాట పట్టినట్లు విచారణలో వెల్లడైందని తెలిపారు. గ్రామాల్లో పెళ్లిళ్లు,నిశ్చితార్థాలు,ఇతర శుభకార్యాలకు కుటుంబ సభ్యులు వెళ్లిన సమయంలో ఇళ్లకు పగటిపూట తాళాలు వేసి ఉండటాన్ని నిందితుడు గమనించేవాడు. ముందుగా పరిసరాలను పరిశీలించి,ఎవరూ లేని సమయం చూసుకుని తాళాలు పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించి బంగారం,వెండి,నగదు తదితర విలువైన వస్తువులను అపహరించేవాడని డీఎస్పీ తెలిపారు. నిందితుడి నుంచి 12 తులాల బంగారం,16 తులాల వెండి, రూ.2.50 లక్షల నగదు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న మొత్తం సొత్తు విలువ సుమారు రూ.22.10 లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. వరుస చోరీలపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు సాంకేతిక ఆధారాలు, ఇతర సమాచారాన్ని సేకరించి నిందితుడిని గుర్తించారు.ఈ కేసు ఛేదనలో సీఐ సిరికొండ సురేష్,నార్కెట్‌పల్లి ఎస్‌ఐ పి. విష్ణుమూర్తి,పోలీసు సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి నిందితుడిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందితుడి నుంచి చోరీ సొత్తును స్వాధీనం చేసుకుని తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు.

## విజయానికి మధ్య మార్గాలు ఉండవు

### ఎస్‌పి కె. నరసింహ



**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్** : విజయానికి మధ్య మార్గాలు ఉండవని నిరంతర కృషి, సాధన చేస్తూ లక్ష్యంతో శ్రమిస్తే జీవితంలో మంచి విజయాలు వస్తాయని జిల్లా ఎస్‌పి కె. నరసింహ తెలిపారు. పోలీసు ప్రజాభరోసా కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి బాలెంల గ్రామ సమీపంలో ఉన్న సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలికల డిగ్రీ కళాశాల నందు సామాజిక అంశాలు, సైబర్ జాగ్రత్త అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్‌పి ముఖ్య అతిథిగా హాజరై సామాజిక భద్రత, సైబర్ మోసాలకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మహిళా భద్రత, లక్ష్య సాధన, ఉన్నత లక్ష్యాలు మొదలు అంశాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. గొప్ప గొప్ప లక్ష్యాలు, పెద్ద ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని యువత విద్యార్థులు ముందుకు సాగి జీవితంలో మంచిగా స్థిరపడాలన్నారు. సమాజానికి సేవ చేసే వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. సోషల్‌మీడియా ప్రభావం వల్ల యువత ఏకాగ్రతను లక్ష్యాలను కోల్పోతున్నారని తెలిపారు ఈ విషయాల పట్ల తల్లి దండ్రులను, ఇతరులను విద్యార్థులు చైతన్యవంతం చేయాలన్నారు. విద్యార్థులు మహిళల రక్షణలో పోలీస్ అక్క కార్యక్రమం ద్వారా పటిష్టంగా పనిచేస్తున్నామని షీ టీమ్స్ భరోసా సెంటర్ సిబ్బంది పని చేస్తున్నారన్నారు. రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, రూరల్ ఎస్‌ఐ అనిల్ రెడ్డి, షీ టీమ్స్ ఎస్‌ఐ నీలిమ, పోలీసు సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హీరో కార్తి తమిళం, తెలుగు భాషల్లో బ్లాక్ బస్టర్ హిట్ అయిన 'సర్దార్' మోస్ట్ అవెటెడ్ సీక్వెల్ 'సర్దార్ 2'తో సెప్టెంబర్ 10న వరల్డ్‌వైడ్‌గా థియేటర్లలోకి వస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకురానుంది.





## నవంబర్ 27న 'మైసా'

రష్మిక మందన్న తాజా పాన్-ఇండియా యాక్షన్ డ్రామా 'మైసా'. ఈ చిత్రంలో గోండ్ గిరిజన మహిళ పాత్ర పోషిస్తున్న రష్మిక , ఆ పాత్రలో ఒదిగిపోవడానికి తీవ్రంగా కృషి చేస్తున్నారు. రవీంద్ర పుల్లె దర్శకత్వంలో అన్ఫార్ములా ఫిల్మ్స్ నిర్మిస్తున్న 'మైసా' ఆకట్టుకునే ఫస్ట్ గ్లింప్స్‌తో ఇప్పటికే ఆసక్తిని రేకెత్తించింది. నవంబర్ 27, 2026న 'మైసా' ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. పోస్టర్‌లో రష్మిక ఒక పెద్ద ఇటె పట్టుకుని నిలబడి ఉండగా, ఆమె ముఖంపై యుద్ధ గాయాలు కనిపిస్తాయి. ఆమె వెనుక భారీ జనసమూహం, మండుతున్న పరిసరాలు ఇంటెన్స్ గా ఉన్నాయి. ఈ పోస్టర్ స్ట్రాంగ్ పీరియడ్-యాక్షన్ లుక్ ఇస్తుంది. ఇటీవల సెట్స్‌లో ఓ హైఆక్టేన్ యాక్షన్ సీక్వెన్స్ చేస్తుండగా గాయపడిన రష్మిక మందన్న.. పాత్ర కోసం తన అంకితభావం, పట్టుదలను చూపించారు. కోలుకున్న తర్వాత త్వరలోనే ఆమె తిరిగి షూటింగ్‌లో పాల్గొని చివరి దశ షూటింగ్‌ను పూర్తి చేయనున్నారు. ప్రస్తుతం ఇంకా 12 రోజుల షూటింగ్ మాత్రమే మిగిలి ఉంది.పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్రంలో ఈశ్వరి రావు, గురు సోమసుందరం, రావు రమేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా శ్రేయాస్ పి. కృష్ణ, మ్యూజిక్ కంపోజర్‌గా జేక్స్ బిజోయ్ పని చేస్తున్నారు. ఇంటర్నేషనల్ స్టంట్ స్పెషలిస్ట్ ఆండీ లాంగ్ యాక్షన్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. 'మైసా' తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది.

# 'మా రాముడు అందరివాడు'లో సీఎంగా సుమన్

అనుముల ప్రొడక్షన్స్, శ్రీరామ్ క్రియేషన్స్ బ్యానర్లపై అనుముల లక్ష్మణ రావు, పల్లకొండ శ్రీరాములు నిర్మిస్తున్న చిత్రం 'మా రాముడు అందరివాడు'. యద్దనపూడి మైకెల్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో శ్రీరామ్, స్వాతి మందాడి జంటగా నటించారు. సుమన్, నమ్మిత గాంధీ, నాగ మహేష్, బాహుబలి ప్రభాకర్ కీలక పాత్రలు పోషించారు. సెప్టెంబర్ 4న థియేట్రికల్ రిలీజ్ అవుతోంది.ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్ జరిగింది.ఈ సందర్భంగా నటుడు సుమన్ మాట్లాడుతూ 'సినీ ఇండస్ట్రీలో గ్లామర్ కంటే టాలెంట్ ముఖ్యమని ఇప్పటికే చాలా మంది నిరూపించారు. ఈ సినిమా హీరో శ్రీరామ్‌లో కూడా మంచి టాలెంట్ ఉంది. డ్యూయల్ రోల్‌లో ఆయన పెర్ఫార్మెన్స్ బాగా చేశారు. ముఖ్యంగా [illegible] మంచి మెసేజ్



ఇచ్చే పాత్రలో కనిపిస్తాను. దర్శకుడు మైకెల్ చాలా క్లారిటీ ఉన్న డైరెక్టర్. నిర్మాత లక్ష్మణ్ ఇందులో విలన్‌గా కూడా నటించారు. ఆయన యాక్టింగ్ చాలా బాగా చేశారు. ఇది చాలా మంచి కథ. ట్విస్టులు ఇంటరెస్టింగ్‌గా ఉంటాయి. కచ్చితంగా అందరికీ నచ్చేలా సినిమా ఉంటుంది అని అన్నారు.నిర్మాత అనుముల లక్ష్మణ రావు మాట్లాడుతూ ఈ చిత్రాన్ని నిర్మిస్తూనే, ఇందులో విలన్ పాత్ర పోషించాను. ఫస్ట్‌టైమ్ వైల్డ్ విలన్‌గా కనిపిస్తా. 20 ఏళ్లు ఎమ్మెల్యేగా చేసే అరాచకంగా ఆ ఊరిని ఎలా కంట్రోల్ పెట్టుకుంటాడనేది నా క్యారెక్టర్. సుమన్ ఇందులో సీఎంగా నటించారు. మా మధ్య వచ్చే సన్నివేశాలు అందర్నీ అలరిస్తాయి. మారేడుమిల్లి ఫారెస్ట్‌లో షూటింగ్ చేశాం. మనీష్ కుమార్ మ్యూజిక్ అందించిన నాలుగు పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. 200పైగా థియేటర్లలో సెప్టెంబర్ 4న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నామని అన్నారు.దర్శకుడు యద్దనపూడి మైకెల్, నిర్మాత వెంకట్ దుగ్గిరెడ్డి, దర్శకుడు శ్రీనివాస తేజ , హీరో శ్రీరామ్ , హీరోయిన్ స్వాతి మందాడి తదితరులు పాల్గొన్నారు.

## 'సర్దార్ 2' ట్రైలర్ రిలీజ్



హీరో కార్తి తమిళం, తెలుగు భాషల్లో బ్లాక్ బస్టర్ హిట్ అయిన 'సర్దార్' మోస్ట్ అవెటెడ్ సీక్వెల్ 'సర్దార్ 2'తో సెప్టెంబర్ 10న వరల్డ్‌వైడ్‌గా థియేటర్లలోకి వస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకురానుంది. పీఎస్ మిత్రన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ప్రిన్స్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్. లక్ష్మణ్ కుమార్ నిర్మించారు. సర్దార్‌తో ఏర్పడిన స్పై యూనివర్స్‌ను మరింత పెద్ద కాన్వాస్‌పైకి తీసుకెళ్లిన ఈ సీక్వెల్‌లో డేంజర్, కాన్ఫ్లిక్ట్, యాక్షన్ నెక్స్ట్ లెవల్‌కి వెళ్లిందని ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. గతంలో జరిగిన సంఘటనలను, ప్రస్తుతం ఎదురవుతున్న ప్రమాదాన్ని కలిపి కథను ప్రజెంట్ చేయడం అద్భుతంగా ఉంది. కార్తీ మరోసారి రెండు విభిన్న పాత్రలతో అదరగొట్టారు. తండ్రి, కొడుకులను లుక్స్, మేనరిజమ్స్, బాడీ లాంగ్వేజ్‌తో చాలా డిఫరెంట్‌గా చూపించారు. ముఖ్యంగా యంగ్ సర్దార్‌గా కార్తీ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆకట్టుకుంటోంది. విజయ్ పాత్రలో మరో డిఫరెంట్ ఎనర్జీ కనిపిస్తోంది. ఎస్.జె. సూర్య విలన్‌గా ఇంటెన్స్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఆకట్టుకున్నారు. ఆయన అనూహ్యమైన బిహేవియర్ కథలో టెన్షన్‌ను మరింత పెంచుతోంది. మాళవిక మోహనన్, ఆశికా రంగనాథ్, రజిషా విజయన్, అచ్యుత్ కుమార్, యోగి బాబు ప్రధాన పాత్రలలో నటిస్తున్నారు. జార్జ్ సి. విలియమ్స్ సినిమాటోగ్రఫీ సినిమాకు స్లిక్, ఎక్స్‌పాన్సివ్ విజువల్ స్టైల్‌ను తీసుకొచ్చింది. ఇంటర్నేషనల్ లొకేషన్స్‌తో పాటు హైఆక్టేన్ యాక్షన్ సీక్వెన్స్‌లను భారీ స్కేల్లో చూపించారు. సామ్ సీఎస్ ఎలక్ట్రిఫైయింగ్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ టెన్షన్‌ను మరింత పెంచింది. కీలక సన్నివేశాలకు బిజిఎం మంచి ఇంటెన్సిటీని ఇచ్చింది. ఈ చిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నారు.



## 10న 'మారెమ్మ'

రవితేజ సోదరుడి తనయుడు, నటుడు రఘు కుమారుడు మాధవ్ విలేజ్ యాక్షన్‌డ్రామా 'మారెమ్మ'తో హీరోగా పరిచయం అవుతున్నారు. మంచాల నాగరాజ్ దర్శకుడిగా పరిచయం అవుతుండగా, మోక్ష ఆర్ట్స్ సంస్థ ఈ సినిమాను భారీ స్థాయిలో నిర్మిస్తోంది. మయూర్ రెడ్డి బండారు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సెప్టెంబర్ 10 ఈ చిత్రం ప్రేక్షకులు ముందుకు వస్తోంది. తాజాగా ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ వేడుకకు దర్శకుడు శివ నిర్వాణ హాజరయ్యారు. ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని ట్రైలర్‌ని డిజిటల్‌గా లాంచ్ చేశారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో దర్శకుడు శివ నిర్వాణ మాట్లాడుతూ షూటింగ్ సమయంలో అల్యూమినియం ఫ్యాక్టరీలో మాధవ్ని కలిశాను. నాకు అప్పుడు 'మారెమ్మ' సినిమా చేస్తున్నానని చెప్పాడు. 'మారెమ్మ' టీజర్ని చూపించాడు. చాలా ఇంటెన్సిటీ ఉంది. నిజానికి ఒక డెబ్యూ హీరో తొలి సినిమా చేస్తున్నప్పుడు పాటలు, ఫైట్లు అన్నీ ప్రూవ్ చేసుకోవాలని ఉంటుంది. ఒక ప్రేమకథతో రావాలి అనుకుంటారు అన్నారు. హీరో మాధవ్ మాట్లాడుతూ బేసిగ్గా అన్నదమ్ముల మధ్య ఒక ఎమోషన్ ఉంటుంది. కానీ ఇందులో ఒక దున్నపోతుకు మరొక మనిషికి ఉండే అనుబంధం ఎలా ఉంటుందో సెప్టెంబర్ 10న మీకు కనిపించబోతుంది. ఈ కథని నా దగ్గరికి తీసుకొచ్చిన మా నిర్మాతలకు థాంక్యూ. రవి తేజ ఈ సినిమా చూశారు. ఆయనకి క్లైమాక్స్ చాలా అద్భుతంగా నచ్చింది. చాలా ఎమోషనల్ అయ్యారని చెప్పారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ దీప , డైరెక్టర్ మాంచాల నాగరాజు , నిర్మాత మయూర్ , వికాస్ వశిష్ట తదితరులు పాల్గొన్నారు.

## రోమాంచకం హీరో సుమంత్ ప్రభాస్



సందీప్ రెడ్డి వంగా సమర్పణలో భద్రకాళీ పిక్చర్స్ బ్యానర్ నిర్మిస్తున్న సినిమా 'రోమాంచకం'. సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్ కుమార్ జంటగా నటిస్తున్న ఈ చిత్రాన్ని ప్రణయ్ రెడ్డి వంగా నిర్మిస్తున్నారు. నూతన దర్శకుడు వేణుగోపాల్ రెడ్డి రూపొందిస్తున్నారు. ఈ సినిమా ఈ నెల 3న రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో హీరో సుమంత్ ప్రభాస్ మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. తెలంగాణ నేపథ్యంతో మేమ్ ఫేమస్ అనే సినిమా చేశాను. ఇక్కడి ఆడియెన్స్ బాగా చూశారు. ఆంధ్ర నేపథ్యంతో గోదారిగట్టుపైన సినిమా చేశాను. ఆ సినిమాను ఏపీ వాళ్లు ఆదరించారు. ఈ రెండు చిత్రాలతో నటుడిగా వెర్సటాలిటీ చూపించే అవకాశం దక్కింది.

## అన్నిరకాల చిత్రాల్లో నటించాలని ఉంది

రోమాంచకం సినిమా హైదరాబాద్ నేపథ్యంగా సాగుతుంది.ఇంజినీరింగ్ కంప్లీట్ చేసి ఒక స్టార్టప్ కంపెనీ పెట్టాలని ప్రయత్నించే యువకుడిగా ఈ చిత్రంలో కనిపిస్తాడు. ఆ క్యారెక్టర్ క్యూట్ గా, ఇన్నోసెంట్ గా ఉంటుంది. రియల్ లైఫ్ లో నేను ఎస్ ఐ కావాలని మా నాన్నకు ఉండేది. డిగ్రీ చదువుతున్నప్పుడే మేమ్ ఫేమస్ మూవీలో అవకాశం వచ్చింది.వర్క్ షాప్స్ అంతా కంప్లీట్ అయ్యాక మొదటి నుంచి చివరి దాకా నా పర్ ఫార్మ్ చూసుకుంటే ఎంతో మార్పు కనిపించింది. కొన్నిసార్లు ఒకే సీన్ రెండు మూడు నెలలు ప్రాక్టీస్ చేసిన సందర్భాలున్నాయి. విజయ్ దేవరకొండ అన్న మా మూవీ ప్రీ రిలీజ్ కు రావడం చాలా హ్యాపీగా అనిపించింది. ఇప్పుడు లవ్ స్టోరీస్ వస్తున్నాయి. హీరోగా పేరొచ్చాక యాక్షన్, కమర్షియల్ ఆఫర్స్ వస్తాయేమో చూడాలి. నెకట్స్ ఏషియన్ బ్యానర్ లో రాజు వెడ్స్ రాంబాయి డైరెక్టర్ సాయిలు కంపాటితో ఒక మూవీ చేయబోతున్నా. ఈ నెలలోనే ఆ మూవీ స్టార్ట్ కానుంది.

# మహానేత వైఎస్ఆర్‌కు ఘన నివాళులు

17వ వర్ధంతి సందర్భంగా
తెలంగాణ వ్యాప్తంగా సంస్మరణ సభలు
ప్రజా సంక్షేమమే వైఎస్ఆర్ రాజకీయ వారసత్వమంటూ నేతల నివాళి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసిన దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి (వైఎస్ఆర్)ను ఆయన 17వ వర్ధంతి సందర్భంగా తెలంగాణలో ఘనంగా స్మరించుకున్నారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌తో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కాంగ్రెస్, వైఎస్సార్ అభిమానులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు వైఎస్ఆర్ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వర్ధంతి సందర్భంగా ఏటా అభిమానులు, రాజకీయ నేతలు ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ నివాళులు అర్పిస్తున్నారు. రాజధాని హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు వైఎస్ఆర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఆయనకు నివాళులర్పించారు. వైఎస్ఆర్ పాలనలో అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను ఈ సందర్భంగా నేతలు గుర్తు చేసుకున్నారు. ఆయనకు ప్రజల సమస్యలపై ఉన్న అవగాహన, పేదల పట్ల చూపిన మానవతా దృక్పథాన్ని కొనియాడారు. వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళలు, బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇచ్చారు. ముఖ్యంగా ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి రంగాల్లో చేపట్టిన కార్యక్రమాలు ఆయనకు ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టాయి. ప్రజలతో నేరుగా మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకునే విధానం వైఎస్సార్ రాజకీయ శైలిలో ప్రత్యేకతగా నిలిచింది. వైఎస్ఆర్ మరణించి 17 ఏళ్లు గడిచినా ఆయనను ప్రజలు ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నారని పలువురు నేతలు పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం, రైతు సంక్షేమం, పేదల అభ్యున్నతి కోసం ఆయన తీసుకున్న నిర్ణయాలు ఆయనను ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిపాయని అన్నారు. తెలంగాణలోనూ వైఎస్ఆర్ అభిమానులు, ఆయనతో అనుబంధం ఉన్న నాయకులు వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించి ఆయన సేవలను స్మరించుకున్నారు. వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా తెలంగాణలో జరిగిన కార్యక్రమాలు రాజకీయంగానూ ప్రాధాన్యం సంతరించుకున్నాయి. హైదరాబాద్‌లో వైఎస్ఆర్‌తో అనుబంధం ఉన్న పలువురు నాయకులు ఆయనతో తమ అనుభవాలను గుర్తుచేసుకున్నారు. మరోవైపు వైఎస్సార్ కుటుంబ సభ్యులు కూడా ఆయన సమాధి వద్ద నివాళులు అర్పించారు. వైఎస్సార్ కుమారుడు, మాజీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇడుపులపాయలోని వైఎస్ఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించారు.



**వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం: మంత్రి పొన్నం ప్రభాకర్**

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా పంజాగుట్టలోని వైఎస్సార్ విగ్రహానికి రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రులు వైఎస్ఆర్‌తో తమకున్న అనుబంధాన్ని, ఆయన ప్రజా సేవలను స్మరించుకున్నారు. పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, బలహీన వర్గాల సంక్షేమానికి వైఎస్సార్ ప్రభుత్వం చేపట్టిన అనేక కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకువచ్చాయని పేర్కొన్నారు. డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, సాగునీరు, సంక్షేమ రంగాలకు పెద్దపీట వేశారని గుర్తు చేశారు. ముఖ్యంగా పేదలకు ఉచిత వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత విద్యుత్, పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావడం వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ఆయన పాలనకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయని అన్నారు.

# ప్రపంచ శాంతి సాధనకు కృషి

అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం నేతల పిలుపు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతూ ప్రపంచ శాంతి సాధనకు కృషి చేయాలని అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం (ఐప్సో) జాతీయ అధ్యక్ష వర్గ సభ్యుడు డాక్టర్ డి సుధాకర్,రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కెవిఎల్, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వెంకట్‌లు పిలుపునిచ్చారు. వియత్నాం నేషనల్ డే సందర్భంగా హైదరాబాదులోని ఐప్సో రాష్ట్ర కార్యాలయంలో, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి నాగేశ్వరరావు అధ్యక్షతన శాంతి సంఘీభావ సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సుధాకర్,కె వి ఎల్, వెంకట్, జి .నాగేశ్వరరావు మాట్లాడుతూ హోచిమిన్ నాయకత్వంలో వియత్నాం ప్రజలు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సాగించిన పోరాటం, త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి సైన్యాన్ని తరిమికొట్టిన ఘనత వియత్నాం ప్రజలదేనని పేర్కొన్నారు.ఇటీవల క్యూబాలో పర్యటించిన వెంకట్ మాట్లాడుతూ వియత్నాం, క్యూబా ప్రజలు తమ సార్వభౌమత్వాన్ని కాపాడుకునేందుకు సామ్రాజ్యవాదానికి లొంగకుండా పోరాడుతున్నారని తెలిపారు. అమెరికా ఆంక్షలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్యూబా ప్రజలకు ప్రపంచవ్యాప్తంగా సంఘీభావం ప్రకటించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు వై వెంకట్రాంరెడ్డి, ఏ.అనూష ,గురు బచ్చన్ సింగ్, రామనారాయణ, నరహరి, జె.కె.శ్రీనివాస్, పోలా గాని రవి కిషోర్, జావేద్, రామచంద్రారెడ్డి, ఎ ఎత్తం శివ, వెంకట్ గౌడ పి వెంకటేశ్వర్లు, శివయ్య, శిరీష, బాలయ్య, హర్షద్ తదితరులు పాల్గొన్నారు.

## నన్ను బాధ్యులను చేయొద్దు

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడతారని అందులో సుస్మిత కూడా ఒకరని కొండా సురేఖ అన్నారు. తన బిడ్డ కనుక తనను బాధ్యురాలిని చేయడం సరికాదని ఆమె వివరించారు. ఆమె వ్యాఖ్యలను ఖండించడం, సమర్థించడం చేయనన్నారు. తన వివరణను మీనాక్షి నటరాజన్‌కు చెప్పానట్లు వెల్లడించారు. అధిష్ఠానానికి ఆమె చెప్తానన్నారని సురేఖ వివరించారు. పార్టీలో కొంతమందితో తనపై ఆరోపణలు చేయించారన్నారు. ఎవరు అలా చేయించారో తనకు తెలుసని కొండా సురేఖ పేర్కొన్నారు. పేర్లు చెబితే వివాదం అవుతుందన్నారు. తనపై ఆరోపణలు చేసిన వారికీ షోకాజ్ నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకోవాల్సిన అవసరముందని సురేఖ అభిప్రాయపడ్డారు. పార్టీ ఆ దిశగానూ ఆలోచించాలని ఆమె కోరారు. తనకు షోకాజ్ నోటీసు ఇవ్వడమే అసలు తప్పు అని అన్నారు. రాష్ట్ర కేబినెట్‌లోని పలువురు మంత్రులపై అనేక ఆరోపణలు ఉన్నాయని.. రేవంత్ పాలనపై మంత్రులు, సీనియర్ నేతల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని వ్యాఖ్యానించారు. ఏఐసిసి సభ్యురాలిగా ఉన్నానని అందుకే ఇక్కడికి వచ్చి తన బాధ చెప్పుకొన్నానన్నారు. రాహుల్, ప్రియాంక, కెసి వేణుగోపాల్‌కు రాతపూర్వకంగా వివరణ ఇచ్చానని, పార్టీ తీసుకునే నిర్ణయం ఆధారంగా తన ఆలోచన ఉంటుందని కొండా సురేఖ అన్నారు.

## 'సర్' లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

గెలుపును అందించే లక్ష్యంతోనే సాగుతోందని మాజీ కేంద్ర మంత్రి ఆరోపించారు. జార్ఖండ్‌లోని గొడ్డా జిల్లాలో బీజేపీ ఏజెంట్లు ప్రధానంగా మైనారిటీ వర్గానికి చెందిన ఓటర్ల పేర్లను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారని 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' ప్రచురించిన నివేదిక ఆధారంగా సిబల్ ఈ వ్యాఖ్యలు చేశారు. జెఎంఎం – కాంగ్రెస్ కూటమి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులైన బూత్ స్థాయి అధికారులు (బిఎల్‌ఒలు) ఈ విషయంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. 'మినహాయింపు రాజకీయాలు. బిజెపి ఏజెంట్లు: ముస్లింలను లక్ష్యంగా చేసుకుని, భారీగా పేర్ల తొలగింపునకు ప్రయత్నిస్తున్నారు. సుప్రీంకోర్టు దీనిని అడ్డుకోవాలి' అని సిబల్ ఎక్స్‌లో పేర్కొన్నారు. సర్ ఓటర్ల జాబితాను తారుమారు చేసే ప్రక్రియ అని, ఎన్నికల్లో బిజెపి గెలిచేలా సహాయపడే చర్య అని స్వతంత్ర రాజ్యసభ ఎంపి వ్యాఖ్యానించారు. విలేకరుల సమావేశంలోనూ ఆయన మాట్లాడుతూ జార్ఖండ్‌లో బిజెపి కార్యకర్తలు 'ఫారం–7' ద్వారా భారీ సంఖ్యలో దరఖాస్తులు దాఖలు చేస్తున్నారని తెలిపారు. 'మీరు భారీ సంఖ్యలో ఫారమ్‌లను దాఖలు చేయవచ్చు అంటే 45, 100 లేదా 400 ఫారమ్‌లను కూడా తీసుకోవచ్చు. ఆ ఫారమ్‌లను సమర్పించి, ఫలానా పేరును తొలగించాలని కోరవచ్చు. దీనికి ఎటువంటి కారణం చెప్పాల్సిన అవసరం లేదు, ఒకవేళ అది అవాస్తవమని తేలినా పర్వాలేదు' అని సిబల్ అన్నారు. ఒక జాతీయ వార్తాపత్రికలో వచ్చిన ఈ కథనంపై విచారణ జరిపినప్పుడు, లక్ష్యంగా చేసుకున్న పేర్లు ముస్లిం వర్గానికి చెందినవేనని తేలిందని ఆయన చెప్పారు. ఆ వ్యక్తులను ఇంటర్వ్యూ చేసినప్పుడు, తాము, తమ కుటుంబాలు అక్కడ ఏళ్ల తరబడి నివసిస్తున్నామని వారు చెప్పారు. కాబట్టి పనులు ఇలాగే జరిగితే, ఇక ఎన్నికలు జరపడంలో అర్థం ఏముందని ప్రశ్నించారు. బిజెపి కార్యకర్తలు ఫారం–7 ద్వారా తొలగించాలని కోరిన ముస్లింలు వాస్తవానికి అక్కడ ఏళ్ల తరబడి నివసిస్తున్నారని, వారిలో చాలామంది స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచే అక్కడ ఉంటున్నారని తేలిందని ఆయన పేర్కొన్నారు. కాబట్టి ఇది చాలా తీవ్రమైన సమస్య అని, ఒకవేళ న్యాయస్థానాలు దీనిపై దృష్టి సారించకపోయినా, సర్ ప్రక్రియను భారత ఎన్నికల సంఘం పూర్తిగా నిష్పక్షపాతంగా నిర్వహిస్తోందని భావించినా మనం తీవ్రమైన ప్రమాదంలో పడతామని, మన ప్రజాస్వామ్యమే ప్రమాదంలో పడుతుందని తాను భావిస్తున్నానన్నారు. ఉదాహరణకు ఢిల్లీలో సుమారు 45 నుండి 47 లక్షల పేర్లను తొలగించారని, వాటిలో ఎన్ని తిరిగి పునరుద్ధరించబడతాయో తనకు తెలియదన్నారు. కానీ ఇది ఢిల్లీలోని మొత్తం ఓటర్ల సంఖ్య (1.5 కోట్లు)లో దాదాపు 23–24 శాతం అని ఆయన పేర్కొన్నారు. సర్ ప్రక్రియ మొదలైనప్పటి నుండి ఇప్పటివరకు మొత్తం మీద దాదాపు ఐదు నుండి ఆరు కోట్ల పేర్లు తొలగించబడ్డాయన్నారు. ఇవన్నీ బిజెపి కార్యకర్తల ద్వారా ఉద్దేశపూర్వకంగా పెద్ద సంఖ్యలో దాఖలు చేయబడుతున్న దరఖాస్తులేనని విచారణలో తేలిందని, సోషల్ మీడియాలోని ఆధారాలు, జాతీయ వార్తాపత్రికల కథనాల ద్వారా ఇది రుజువైందన్నారు.

## అవునో కాదో తేల్చండి

(మొదటి పేజీ తరువాయి)

పోలీసులు స్వాధీనం చేసుకుని స్త్రీ, శిశు సంక్షేమశాఖకు అప్పగించడాన్ని సవాలు చేస్తూ దాఖలు చేసిన అప్పీలుపై చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం. మొహియుద్దీన్‌ల డివిజన్ బెంచ్ విచారణ చేపట్టింది. బాలల సంరక్షణ, దత్తత కేంద్రాలు, బాల నేరస్తుల కోసం ప్రత్యేక గృహాలపై అధికారులను ప్రశ్నించింది. హోంశాఖ ముఖ్య కార్యదర్శి శిఖా గోయల్, మహిళా, శిశు సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి శ్రుతి ఓజా, సాంఘిక సంక్షేమశాఖ కార్యదర్శి విజయేంద్ర బోయి ఆన్‌లైన్‌లో విచారణకు హాజరయ్యారు. దత్తతలో కారా మార్గదర్శకాలు పాటిస్తున్నామని అధికారులు తెలిపారు. జువైనల్ జస్టిస్ పనిచేయాలని సూచించిన ధర్మాసనం, క్షేత్రస్థాయి పరిస్థితులపై నివేదిక ఇచ్చేందుకు సీనియర్ న్యాయవాది బి. మయసూరి రెడ్డిని అమికస్ క్యూరీగా నియమించి, విచారణను ఈ నెల 28కి వాయిదా వేసింది.

## సాంస్కృతిక విద్రోహం

(మొదటి పేజీ తరువాయి)

సుంకిశాల ఎస్ఎల్‌బిసి టన్నెల్ వంటి అనేక ప్రమాదాలు జరిగిన ఒక్కరిపైన కూడా చర్యలు తీసుకోలేదన్నారు. రెండు లక్షల ఉద్యోగాల భర్తీ హామీ ఏమైందని కెటిఆర్ ప్రశ్నించారు. సిఎం రేవంత్ రెడ్డి సోదరులు ఎంత బాహాటంగా దోపిడీ చేస్తున్నారో మంత్రి కొండ సురేఖ కూతురే బహిరంగంగా చెప్పిందన్నారు. ఢిల్లీకి మూటలు, పదవుల కోసం కీచులాటుల తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదన్నారు . పేదల భూములను నిషేధం జాబితాలో పెట్టి, కమీషన్లు తీసుకుంటున్నారని ఆరోపించారు. తన్నీరు హరీశ్ రావు మాట్లాడుతూ పదేళ్లు కెసిఆర్ ఎంతో కష్టపడి దేశానికే తలమానికంగా తీర్చిదిద్దిన తెలంగాణ రాష్ట్రాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా కుప్పకూలుస్తోందని ఆరోపించారు. ప్రజల పక్షాన, 'ప్రజా వ్యతిరేక' విధానాలపైన ప్రధాన ప్రతిపక్షంగా పోరాటం చేస్తామన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో బాండు పేపర్లు రాసిచ్చి, వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి, వెయ్యి రోజులు గడుస్తున్నప్పటికీ ఆ హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు.

## వాళ్లను ఖాళీ చేయించొద్దు

## మూసీ భూసేకరణపై హైకోర్టు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధి ప్రాజెక్టు కోసం దర్గాఖలీసాఖాన్ గ్రామంలో చేపట్టిన భూసేకరణలో పిటిషనర్లను ఖాళీ చేయించరాదని హైకోర్టు బుధవారం మధ్యంతర ఆదేశాలను జారీ చేసింది. భూసేకరణ ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలతో రెండు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ కేసును జస్టిస్ కె. శరత్ విచారించగా, పిటిషనర్ల తరఫున సీనియర్ అడ్వకేట్ కె. వివేక్ రెడ్డి, అడ్వకేట్ ప్రతీక్‌రెడ్డి వాదనలు వినిపించారు. ప్రభుత్వం తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ రజనీకాంత్‌రెడ్డి వాదించారు. తమకు చెందిన 9.08 ఎకరాల భూమి హిమాయత్‌సాగర్ బండ్‌కు అర కిలోమీటరు దూరంలో, బయో కన్జర్వేషన్ జోన్‌లో ఉందని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు తెలిపారు. భూసేకరణ చట్ట నిబంధనలు పాటించకుండా, సామాజిక ప్రభావ అధ్యయనం లేకుండా ప్రక్రియ చేపడుతున్నారని, తమ అభ్యంతరాలను సక్రమంగా పరిగణనలోకి తీసుకోలేదని పేర్కొన్నారు. ప్రాజెక్టు డీపీఆర్‌ను ప్రచురించలేదని, అది అందుబాటులో లేకపోవడంతో భూసేకరణపై సమర్థవంతంగా అభ్యంతరాలు తెలిపే అవకాశం లేకుండా పోయిందని న్యాయవాదులు తెలిపారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at H.No 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda Main Road, Nagole, Hyderabad 500 068 RNI APTEL /1998/04664 **Editor : Makkena Subbarao,** Editorial : 040-29884450/51, E-mail : editorprajapaksham@gmail.com